అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 5-2-2024

సంపుటి : 10 సంచిక : 35

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు వెల: 6.50

గిరిజనుల హక్కుల కోసం నిలబడతాం

- జీఎస్టీ, నోట్ల రద్దుతో దేశంలో నిరుద్యోగం
- బీజేపీపై రాహుల్ ఆగ్రహం

వివరాలు 13లో





ఎన్ని కుట్రలో...

- బీజేపీలో చేరితే ఇబ్బందులు ఉండవన్నారు
- నేను చేరనని చెప్పా...తలవంచే ప్రశ్నే లేదు : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

వివరాలు 3లో..



ప్రజా ఉద్యమాలు విస్తృతమవ్వాలి

- లెనిన్ స్ఫూర్తితో ముందుకు
- మార్క్స్ ఆలోచనైతే.. లెనిన్ ఆచరణ : లెనిన్ శత వర్ధంతి సభలో ఏచూరి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విస్తృతమైన ప్రజా ఉద్యమాలు రావాల్సిన అవసరముందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నొక్కి చెప్పారు. మితవాదశక్తులతో ఏర్పడుతున్న ...13లో

సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్‌కు

8 నుంచి అసెంబ్లీ

మంత్రివర్గం ఆమోదం

కులగణనకూ ఓకే...

వాహన రిజిస్ట్రేషన్లు 'టీజీ'గా మార్పు

- తెలంగాణతల్లి విగ్రహం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు
- రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ'
- సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష
- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ కీలక నిర్ణయాలు



సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాల అమలును మంత్రివర్గం ఆమోదించింది. ఈనెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. పై రెండు హామీల అమలును అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు. దానితో పాటు పలు కీలక నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. 8 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తొలిరోజు గవర్నర్ ప్రసంగం, ఆ తర్వాత ధన్యవాద తీర్మానం ఉంటాయి. మరుసటి రోజు ఆర్థిక మంత్రి శాసనసభలో ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధరబాబు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందనీ, దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ఖరారు చేస్తామని తెలిపారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రస్తుత మంత్రివర్గ సమావేశంలో బీజం పడిందనీ, వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న విస్తరణ అధికారుల (ఏఓ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. గత పాలనలోని రాచరిక పోకడలను తుడిచేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయాలని నిర్ణయించామన్నారు. వాహన రిజిస్ట్రేషన్ల కోసం గతంలో కేంద్రం ప్రకటించిన గెజిట్ ప్రకారం ఇకపై 'టీజీ' పేరుతో రిజిస్ట్రేషన్లు జరుగుతాయని చెప్పారు. కేంద్ర గెజిట్‌ను ఉల్లంఘిస్తూ గత ప్రభుత్వం 'టీఎస్' పేరుతో రిజిస్ట్రేషన్లు చేసిందన్నారు. రాష్ట్ర అధికారిక గీతంగా ప్రముఖ కవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రకటించారు. కొడంగల్ ప్రాంత అభివద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్ర నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం వంద ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. 65 ఐటీఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్‌డేట్ చేసేందుకు ఆమోదం లభించింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష ఇచ్చి విడుదల చేయాలనే నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదించింది.

నీటివాటాలు తేలుద్దాం రా..

- కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- అసెంబ్లీలో చర్చకు రెడీ
- ఆయన హయాంలోనే ప్రాజెక్టుల అప్పగింత
- ఉమ్మడి రాష్ట్రం కంటే గత పదేండ్లలోనే ఎక్కువ నష్టం
- నీటివాటాలు తేలేవరకు కేఆర్ఎంబీకి అప్పగించం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

వివరాలు 3లో

బీజేపీ మరోసారి గెలిస్తే దేశానికే విపత్తు

లౌకికశక్తులు త్వరగా సీట్ల సర్దుబాటు చేసుకోవాలి : సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రానున్న లోక్‌సభ ఎన్నికలు దేశానికి అత్యంత కీలకమనీ, ప్రజాస్వామ్య, లౌకికశక్తులు సాధ్యమైనంత త్వరగా సీట్ల సర్దుబాటు చేసుకోవాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా అన్నారు. తమపార్టీ తమిళనాడులో డీఎమ్‌కేతో ఇప్పటికే సంప్రదింపులు మొదలు పెట్టిందని తెలిపారు. తమపార్టీ దేశవ్యాప్తంగా సముచిత స్థానాల్లో పోటీచేస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మరోసారి గెలిస్తే దేశానికి పెద్ద విపత్తు సంభవించినట్టేననీ, ఆ ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ మగ్దూంభవన్‌లో మూడ్రోజులు జరిగిన సీపీఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారం ముగిశాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీర్మానాలు తదితర అంశాలను ఆపార్టీ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పండా, డాక్టర్ కే నారాయణ, సయ్యద్ అజీజ్, లోక్‌సభా పక్షనేత బినాయ్ విశ్వం, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు అనీ, ప్రధాని మోడీ, బీజేపీలు మాత్రం ప్రతిపక్షమే ఉండకూడదని భావిస్తున్నారని విమర్శించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు తమపార్టీ సన్నద్ధమవుతున్నదనీ, మణిపూర్ నుంచి మహారాష్ట్ర, తమిళనాడు నుంచి బీహార్ వరకు సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆయా రాష్ట్రాల నాయకత్వానికి సూచించామన్నారు. ఇండియా ...13లో

16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

ప్రజలంతా జయప్రదం చేయాలి : సీఐటీయూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత

- ఫెడరలిజం స్థానంలో నియంతృత్వం
- గవర్నర్ల వ్యవస్థతో రాష్ట్రాల హక్కుల హరణ
- కేంద్రం తీరుపై 8న జంతర్‌మంతర్ వద్ద కేరళ సీఎం పినరయి విజయన్ నిరసన : వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ, కార్పొరేట్ అనుకూల, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక వాడల్లో తలపెట్టిన సెక్టోరియల్ సమ్మెను, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ, అఖిల వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశంలో రోజురోజుకీ నిత్యావసరాల ధరలు, నిరుద్యోగ సమస్యలు తీవ్రం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులపై మోడీ సర్కారు దాడి చేస్తున్నదనీ, దీంతో కార్మికులు ఉద్యోగ భద్రతను ...13లో

కాంగ్రెస్‌వి 420 హామీలు

60 రోజులైనా 6 గ్యారంటీలకు దిక్కులేదు

- 100 రోజుల్లో అమలు చేయకపోతే బొంద పెడతాం
- ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న మైనంపల్లి
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నా
- అయినా నోరుమెదపని సీఎం రేవంత్‌రెడ్డి
- 'మల్కాజిగిరి'లో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే : ఉప్పల్, మల్కాజిగిరి విజయోత్సవ సభల్లో కేటీఆర్



నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

అసెంబ్లీ ఎన్నికల సమయలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి దాదాపు 60 రోజులైనా ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దిక్కులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు.

100 రోజుల్లో ఈ హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను బొంద పెడతామని హెచ్చరించారు. ఆదివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన ఉప్పల్, మల్కాజిగిరి విజయోత్సవ సభల్లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఉప్పల్‌లో జోష్ చూస్తుంటే, అధికారంలో బీఆర్ఎస్ ఉందా.. కాంగ్రెస్ ఉందా.. అర్థం కావడం లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 'మల్కాజిగిరి'లో బీఆర్ఎస్‌దే గెలుపని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మడతబెట్టి కొట్టుడే అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను చూసి జిల్లాల్లోని ప్రజలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు, కేవలం మాటల ప్రభుత్వమే అని తేలిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడే భాషను జనం చూసి అసహ్యించుకుంటున్నారని చెప్పారు. సీఎం హోదాలో ఉండి చిన్నా, పెద్దా తేడా లేకుండా ...13లో



జైలునుంచి విడుదలైన జగిత్యాల భూపోరాట నాయకులకు సీపీఐ(ఎం) స్వాగతం

పేదలకు భూములు పంచేంతవరకు పోరాటం ఆగదు..

- జైలునుంచి జగిత్యాల భూపోరాట నాయకులు విడుదల : సీపీఐ(ఎం) ఘన స్వాగతం

వివరాలు 13లో

రైస్ పాలసీపై కేంద్రం పునరాలోచించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం అనుసరిస్తున్న రైస్ పాలసీపై పునరాలోచించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన 2024 గ్లోబల్ రైస్ సమ్మిట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగుమతులపై నిషేధం కారణంగా దేశ రైతాంగం ఇబ్బంది పడుతున్నదని తెలిపారు. రేషన్ ద్వారా ఇస్తున్న బియ్యాన్ని ఎవరూ వాడుకునే పరిస్థితి లేదనేది అందరికి తెలిసిందేననీ, అలాంటప్పుడు అదే బియ్యాన్ని మార్కెట్‌లో రూ.29కి ఇవ్వాలన్న కేంద్రం నిర్ణయంతో ఉపయోగముండదని చెప్పారు. వాటికి బదులు అదే ధరకు ప్రజలు డిమాండ్ చేస్తున్న ...13లో

ఖమ్మం కాంగ్రెస్ టిక్కెట్‌కు పోటాపోటీ

రాష్ట్రంలోనే హాట్ సీటుగా మారిన లోక్‌సభ స్థానం

- అన్ని అసెంబ్లీ సీట్లూ 'హస్త'గతమవటమే కారణం
- 15 మందికి పైగా దరఖాస్తు చేసినట్టు సమాచారం
- పోటీపడుతున్న ఇద్దరు మంత్రుల కుటుంబీకులు
- ప్రముఖ కాంగ్రెస్ నేతలు సైతం ఇక్కడి నుంచే ఆసక్తి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ లోక్‌సభ టిక్కెట్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 17 నియోజకవర్గాలకు 306 దరఖాస్తులు వచ్చినట్టు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అన్నింటికంటే ఖమ్మం స్థానానికే అత్యధిక దరఖాస్తులు అందినట్టు తెలుస్తోంది. ఇక్కడి నుంచి మొత్తం 15 మందికి పైగా దరఖాస్తు చేసినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు మంత్రుల్లో తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన ఇద్దరు అమాత్యుల కుటుంబ సభ్యులతో పాటు ప్రముఖ కాంగ్రెస్ నేతలూ ఉన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం (సీపీఐ) ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కాంగ్రెస్, దాని మద్దతుదారులు విజయం సాధించడమే ఈ తీవ్ర పోటీకి కారణం. అంతేకాదు దీని పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులంతా భారీ మెజార్టీ సాధించారు. గరిష్టంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నుంచి 56,650, కనిష్టంగా మట్టా రాగమయి 19,440 ఓట్లతో విజయం సాధించారు. మొత్తం మీద ఈ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్, దాని మద్దతుదారులు సాధించిన మెజార్టీలు 2.50 లక్షల వరకు ఉండటంతో ఆశావహులు ఈ స్థానం నుంచి పోటీ చేసి సునాయాసంగా గెలుపొందాలనే యోచనలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం కూడా కలిసి వస్తుందని ఆశిస్తున్నారు.

ఇద్దరు మంత్రుల కుటుంబీకుల్లో టిక్కెట్ పోటీ..?

ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి భారీగా ఆశావహులున్నా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు ...13లో

తెలంగాణలో 9 మంది ఐఏఎస్‌ల బదిలీ..

- టీఎస్‌పీఎస్సీ కార్యదర్శిగా నవీన్ నికోలస్

హైదరాబాద్: తెలంగాణలో 9 మంది ఐఏఎస్ అధికారులు, ఒక ఐఎఫ్ఎస్ అధికారి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉన్నారు.

బదిలీ అయిన అధికారులు

- బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా బి.బాలమాయదేవి
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా అనిత రామచంద్రన్
- టీఎస్‌పీఎస్సీ కార్యదర్శిగా ఇ.నవీన్ నికొలస్
- సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా ఎం.హన్మంతరావు
- ఉద్యానవన డైరెక్టర్‌గా కె.అశోక్ రెడ్డి
- ఫిషరీస్ కమిషనర్‌గా బి.గోపికి అదనపు బాధ్యతలు
- మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఎ.నిర్మల కాంతి వెస్లీ
- మహిళ ఆర్థిక సంస్థ ఎండీగా కూడా కొనసాగనున్న ఎ.నిర్మల కాంతి వెస్లీ
- ఎస్సీ, ఎస్టీ గురుకులాల కార్యదర్శిగా కె.సీతాలక్ష్మి
- హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా జి.ఫణీంద్ర రెడ్డి
- పౌరసరఫరాల శాఖ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్

మేము సైతం... కేంద్రంపై పోరుకు సిద్ధమవుతున్న డీఎంకే

చెన్నై : తమిళనాడు రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో మొండిచేయి చూపడాన్ని నిరసిస్తూ పార్లమెంట్‌లోనూ, ఢిల్లీలోనూ ఆందోళన నిర్వహించేందుకు డీఎంకే సిద్ధమవుతోంది. నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్‌లో నిరసన తెలపాలని నిర్ణయించింది. 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో తమిళనాడు పట్ల వివక్ష చూపడాన్ని నిరసిస్తూ చేపట్టనున్న ఈ ఆందోళనలలో డీఎంకేతో పాటు తమిళనాడులోని ఆ పార్టీ మిత్రపక్షాలు కూడా పాల్గొంటాయి. పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించనున్నట్టు పార్టీ నేత టిఆర్ బాలు ఒక ప్రకటనలో తెలిపారు.

చిలీలో ఆగని కార్చిచ్చు

46మంది మృతి..!

చిలీ : దక్షిణ అమెరికాలో చెలరేగిన కార్చిచ్చుకు ఇప్పటికి 46మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది గాయపడ్డారు. చిలీ అధ్యక్షుడు బోరిక్ గాబ్రియెల్ మాట్లాడుతూ ... ఈ కార్చిచ్చులో ఇప్పటివరకు 46 మంది మరణించారని, గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. దాదాపు 1,100 ఇళ్లు మంటల్లో కాలిబూడిదైనట్టు వివరించారు. సహాయక చర్యలు చేపడుతున్న వారికి సహకరించాలని బోరిక్ విజ్ఞప్తి చేశారు. మంటలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయని.. వాటిని అదుపు చేసేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదని తెలిపారు. ప్రస్తుతం చిలీ వ్యాప్తంగా 92 ప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగగా.. 43 వేల హెక్టార్లలో అడవులు ప్రభావితమైనట్టు మంత్రి కరోలినా చెప్పారు. తీరప్రాంత పర్యాటక నగరం వినాడెల్ మార్‌లో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, కార్చిచ్చు ప్రాంతాలకు చేరుకోవడం రెస్క్యూ సిబ్బందికి కష్టంగా మారిందని అధికారులు చెప్పారు.

నీటివాటాలు తేలుద్దాం రా..

కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

- అసెంబ్లీలో చర్చకు రెడీ
- ఆయన హయాంలోనే ప్రాజెక్టుల అప్పగింత
- ఉమ్మడి రాష్ట్రం కంటే గత పదేండ్లలోనే ఎక్కువ నష్టం
- నీటివాటాలు తేలేవరకు కేఆర్‌ఎంబీకి అప్పగించం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే విషయంలో హరీశ్‌రావు, కేటీఆర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులన్నీ వాళ్లు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పునర్విభజన చట్టం నుంచే తెలంగాణకు అన్యాయం చేస్తూ వచ్చారన్నారు. ఆదివారం సచివాలయంలో సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటవీపర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మీడియాతో మాట్లాడారు.

కేంద్రం తనను అడిగే విభజన చట్టంలోని ప్రతి అంశం రాసిందని కేసీఆరే చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్‌పై వేయాలని చూస్తున్నారు. విభజన చట్టం ప్రకారమే కృష్ణా, గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించడం జరిగింది. కృష్ణానదిలో 811 టీఎంసీల నీటిని ఇరు రాష్ట్రాలు పంచుకోవాలనే విషయమై కేంద్రం కమిటీ వేసింది. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు ఇవ్వాలని ప్రతిపాదించారు. దానికి అప్పటికే సీఎం కేసీఆర్, అధికారులు అంగీకరించారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి ఇస్తున్నట్టు 2022లో సంతకాలు చేశారు. కేఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ నిర్వహణకు 2023 బడ్జెట్‌లోనే రూ. 400 కోట్లు కేటాయించారు. రాష్ట్ర విభజన చట్టం ఆమోదం పొందినప్పుడు ప్రాజె క్టులపై కేసీఆర్ పార్లమెంటులో ప్రశ్నించలేదు. ఇప్పుడు కృష్ణాలో 50 శాతం నీటి వాటా కావాలని మాట్లాడు తున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు ముఖ్య మంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రులుగా ఉన్నప్పుడే కేంద్రా నికి అప్పగించారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నదని అబద్దాలు చెబుతున్నారు " అని సీఎం పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అధిక నిర్లక్ష్యం

"రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏనిమిది టీఎంసీలు తరలించడానికి ఏపీసీఎం జగన్ ప్రణాళిక వేశారు. అందుకు కేసీఆర్ అనుమతిచ్చారు. ఈ మేరకు 5 మే , 2022న జీవో ఇచ్చారు. గతంలో చంద్రబాబు హయాంలో ముచ్చుమర్రి కట్టారు. 800 అడుగుల వద్ద నీటి తరలింపునకు ప్రయత్నించారు. దానికీ కేసీఆర్ సహకరించారు. గతంలో కృష్ణా నది ప్రాజెక్టులపై ఆధిపత్యం తెలంగాణ చేతిలో ఉండేది. కానీ, చంద్రబాబు, జగన్ ఒత్తిళ్లకు కేసీఆర్ లొంగిపోయారు. పదవులకోసం పెదవులు మూసుకున్నారు. కమీషన్లకు లొంగారు. వంగారు.

జలదోపిడీకి పాల్పడ్డారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేసి ఉంటే 10 లక్షల ఎకరాలకు నీరు అందేది. ఉమ్మడి ఏపీలో ఉన్నప్పటి కంటే ఎక్కువ నిర్లక్ష్యం కేసీఆర్ హయాంలోనే జరిగింది. ఏపీ ప్రాజెక్టులను అడ్డుకోకుండా కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉండి ఏం చేశారు" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ప్రాజెక్టులపై శ్వేతపత్రం

కేఆర్‌ఎంబీ సమావేశం మినిట్స్ తప్పు రాశారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. దీనిపై జనవరి 27న మన సాగు నీటిశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా సవరించాలని కోరుతూ లేఖ రాశారనీ, తెలంగాణ నీటి హక్కుల కోసం మేం కొట్లాడుతున్నామనీ, కేసీఆర్ జనంలోకి వచ్చేందుకు మొహం చెల్లక మాయమాటలు చెబుతున్నారని సీఎం విమర్శించారు. నాగార్జునసాగర్ డ్యామ్‌ను జగన్ ఆక్రమిస్తే కేసీఆర్ స్పందించలేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు.

కేసీఆర్ సపోర్టుతోనే జగన్ ఆ పని చేశారు

కృష్ణా పుట్టిన ప్రాంతం నుంచి ఆ నది పారే వరకు ఉన్న ప్రాజెక్టులన్నీ ఆ బోర్డు పరిధిలోకి తేవాలని కేంద్ర మంత్రికి చెప్పామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణలో ఉన్న నాగార్జునసాగర్‌ను ఏపీ సీఎం జగన్ పోలీసులు తుపాకులతో చుట్టుముడితే కేసీఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ధనదాహం వల్లే కృష్ణా నది జలాలు తరలిపోయాయి. రోజుకు 14 టీఎంసీల నీళ్లను తెలంగాణకు రాకుండా దోచుకెళ్లారు. దారి దోపిడీ, జల దోపిడీ జరగడానికి కారణం కేసీఆరే. ఆయన సపోర్టుతోనే పోతిరెడ్డి పాడు పేరుతో ఒక పొక్క, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రెండవ పొక్క, ముచ్చుమర్రి పేరుతో మూడవ పొక్క పెట్టారని ఆరోపించారు.

పోతిరెడ్డిపాడును ఎందుకు అడ్డుకోలేదు...?

పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముందుకు సాగకుండా ఏపీ సీఎం జగన్ స్టే తెచ్చారని సీఎం రేవంత్ విమర్శించారు. "2004లో టీఆర్ఎస్ నుంచి నాయిని నర్సింహారెడ్డి కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నారు. పోతిరెడ్డిపాడును విస్తరించినప్పుడు కేంద్రంలో కేసీఆర్, ఆలే నరేంద్ర మంత్రులుగా వ్యవహరించారు. జనవరి 14, 2020 నాడు కేసీఆర్ ఇంటికి జగన్ వచ్చి కృష్ణా జలాలపై ఆరు గంటలు రివ్యూ చేయలేదా? రాయలసీమకు నీటిని తరలించుకోవడానికి కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కేసీఆర్ కేవలం కమీషన్లకు లొంగిపోయి జగన్‌తో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు. కృష్ణానదిపై ఉన్న 15 ప్రాజెక్టులను.. కేఆర్‌ఎంబీకి అప్పగిస్తామని 2022 మే 27 నాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదా ?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 84, 85, 86, 87, 88, 89 మేరకు కేంద్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి గత ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంది. కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల వ్యవహారం అంతా గత ప్రభుత్వం కేంద్రానికి అప్పజెప్పింది. ఫిబ్రవరి 2 , 2014 నాడు ఆమోదం జరిగిన సమయంలో కేసీఆర్ ఎంపీగా ఉన్నారు. ఈ చట్టానికి బీఆర్ఎస్ ఓటేసి మద్దతు తెలిపింది. దీనికి బాధ్యత కేసీఆర్, కేశవరావులదే' అని సీఎం వ్యాఖ్యానించారు. తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిన దుర్మార్గుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్, హరీష్ రావు, ఇంజినీర్ మురళీధర్‌రావు ఈ నిర్ణయంపై సంతకాలు పెట్టారని రేవంత్‌రెడ్డి అన్నారు.

కేఆర్‌ఎంబీకి అప్పగించం:ఉత్తమ్

ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించేది లేదని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ప్రాజెక్టుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేదు..ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ తెలంగాణను సర్వనాశనం చేశారు..దీనిపై ఆయనకు మాట్లాడే హక్కే లేదు..జగన్, కేసీఆర్ ఏకాంత చర్చల్లో ఏం కుట్ర చేశారో ? ఎత్తిపోతల ద్వారా జగన్ రోజుకు ఎనిమిది టీఎంసీల నీటిని తీసుకెళ్తుంటే, కేసీఆర్ కేవలం రెండు టీఎంసీల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టులను నిర్మించాడు" అని విమర్శించారు.

రండి తేల్చుకుందాం..!

అసెంబ్లీ సమావేశాలపై క్యాబినేట్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 'అవసరమైతే ప్రాజెక్టులపై శాసనసభ ఉమ్మడి సమావేశాలు నిర్వహిద్దాం. ప్రభుత్వం తరపున తాను, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతాం. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్ రావు ఎంత సేపయినా అసెంబ్లీలో మాట్లాడొచ్చు. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సమావేశాలకు తప్పకుండా రావాలి. డ్రామారావు(కేటీఆర్), హరీశ్‌రావు, కవితారావు అందరూ రావాలి. అవసరమైతే బట్టలు పట్టుకుని రండి. ఎవరు తెలంగాణను ముంచారో తేల్చుదాం. కాలునొప్పి, కంటి నొప్పి అని కేసీఆర్ డ్రామాలు చేయొద్దు. కేసీఆర్‌కు అధికారం పోయాక ఎక్కడ నొప్పి పుడుతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసు. కేసీఆర్ తెలంగాణకు మరణ శాసనం రాశాడు. దాన్ని తిరగరాసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనలను కేంద్రప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదు. ఇప్పటి నుంచి ప్రతి సమావేశానికి వెళ్లి తమ వాదనలు వినిపిస్తాం. తెలంగాణ లంకె బిందెలాగా ఉండేది. కానీ కల్వకుంట్ల కుటుంబం దోచుకొని మట్టి బిందెను పెట్టారు. అందుకే కేసీఆర్ కుటుంబాన్ని గజదొంగలంటారని' అని సీఎం వ్యాఖ్యానించారు.



తెలుగు జాతికి దక్కిన గౌరవం

పద్మ అవార్డులు

రాష్ట్రపతి అయ్యే అర్హత ఉన్న వ్యక్తి వెంకయ్యనాయుడు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పద్మ అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-మియాపూర్


తెలుగుజాతికి దక్కిన గౌరవం ఈ పద్మశ్రీ అవార్డులు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో అత్యధికంగా మాట్లాడుకునే భాషల్లో తెలుగు రెండవ స్థానంలో ఉందని, అలాంటి మన తెలుగు వారికి పద్మా అవార్డులు దక్కడం గొప్ప విషయమని అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ నటుడు చిరంజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు ఆనందాచారి, దాసరి కొండప్ప, ఉమా మహేశ్వరి, గడ్డం సాంబయ్య, కేతావత్ సోమ్ లాల్, కూరెళ్ల విఠలాచార్యులనూ సత్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కవులు, కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. అలా జరగనప్పుడు మన భాష, సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఒక మంచి సంప్రదాయానికి పునాది వేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి వారికి వచ్చిన కళలలో రాణిస్తున్న కళాకారులకు చప్పట్లు, దువ్వట్లే మిగులుతున్నాయని, వారి కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీతకు రూ.25 లక్షల నగదు బహుమతి, ప్రతి నెలా రూ.25 వేల పెన్షన్‌ను అందిస్తామని ప్రకటించారు. భారత దేశంలో అత్యధిక దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఏకైక నాయకుడు వెంకయ్య నాయుడని అన్నారు. అలాంటి వారు దేశ ఉప రాష్ట్రపతిగా పని చేయడం మన తెలుగు వారికి గర్వ కారణమని అన్నారు. భవిష్యత్తులో వారు రాష్ట్రపతి పదవిని కూడా చేపట్టాలని ఆకాంక్షించారు. ఒకటి, రెండు సినిమాలు విజయవంత మవగానే గర్వపడే నటులు ఉన్న ఈ రోజుల్లో 46 ఏండ్లుగా నిర్విరామంగా 150కి పైగా సినిమాలు చేసి కూడా నిగర్విగా ఉండటం ఒక్క చిరంజీవికే చెల్లిందని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు, చిరంజీవిల చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు నగదు బహుమతి రూ.25 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సినిమాటోగ్రఫి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాకారులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలో..

బీజేపీలో చేరితే ఇబ్బందులు ఉండవన్నారు

- నేను చేరనని చెప్పా...
- తలవంచే ప్రశ్నే లేదు : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బీజేపీలో చేరితే ఇబ్బంది పెట్టబోమని తనకు చెప్పారని, అయితే అందుకు తాను అంగీకరించలేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఎట్టి పరిస్థితులలోనూ బీజేపీతో చేతులు కలిపే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభపెట్టిందంటూ కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ ఆయనకు, రాష్ట్ర మంత్రి అతిషికి నోటీసులు జారీ చేసింది. ఆరోపణలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని కోరింది. దీనిపై వివాదం కొనసాగుతుండగానే కేజ్రీవాల్ ఆదివారం ఢిల్లీలోని రోహిణిలో ఓ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.

'వారు ఏం చేయాలనుకుంటే అది చేసుకోవచ్చు. ఏ కుట్ర అయినా చేసుకోవచ్చు. జరిగేదేమీ ఉండదు. నేను వారికి తలవంచే ప్రశ్నే లేదు. నా వైఖరి దృఢంగా ఉంది. బీజేపీలోకి వస్తే ఇబ్బంది పెట్టబోమని వారు చెప్పారు. అయితే ఆ పార్టీలో చేరే ప్రశ్నే లేదు. వారు మమ్మల్ని క్షమించడానికి మేము ఏం తప్పు చేశాం?' అని ప్రశ్నించారు. పాఠశాలలు, ఆస్పత్రులు, క్లినిక్కులు, రోడ్లను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నామనీ, అందులో తప్పేముందని అన్నారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు బీజేపీ ప్రయత్నించిందంటూ కేజ్రీవాల్ చేసిన ఆరోపణకు సంబంధించి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలంటూ క్రైమ్ బ్రాంచ్ అధికారులు శనివారం కేజ్రీవాల్‌కు నోటీసు ఇచ్చారు.

మంత్రి అతిషికి ఆదివారం నోటీసు అందజేశారు. బీజేపీలో చేరితే ఒక్కొక్కరికీ పాతిక కోట్ల రూపాయలు ఇస్తామని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ కూడా ఇస్తామని ఆశ చూపుతూ ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు బీజేపీ ప్రయత్నించిందని గత నెల 27న కేజ్రీవాల్, అతిషి ఆరోపించారు. అయితే ఈ ఆరోపణల్ని బీజేపీ తోసిపుచ్చింది. అవి తప్పుడు ఆరోపణలని, నిరాధారమైనవని తెలిపింది.

ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని ముఖ్యమంత్రిని సవాలు చేసింది. బీజేపీ ఆశ చూపిన ఆప్ ఎమ్మెల్యేలు ఎవరో తెలుసుకునేందుకు పోలీసులు ఆ పార్టీ సీనియర్ నేతలను సంప్రదించారు.

'క్రైమ్ బ్రాంచ్ విచారణ జరిపింది. ఆప్‌ను వదిలి బీజేపీలో చేరితే పాతిక కోట్ల రూపాయలు ఇస్తామని ఎమ్మెల్యేలకు ఆశ చూపినట్లు మీరు చేసిన ఆరోపణపై ఫిర్యాదు అందింది. మీరు జనవరి 27న సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఈ ఆరోపణని పోస్ట్ చేశారు. మీ ట్వీట్‌ను చదివితే నేరానికి సంబంధించిన సమాచారం మీ వద్ద ఉన్నదని అర్థమవుతోంది. అందువల్ల మీ సమాధానాలు కోరుతూ ఓ ప్రశ్నావళిని జత చేస్తున్నాం. దానికి సోమవారం లోగా సమాధానాలు పంపండి' అని ఆ నోటీసులో క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయతను నిలుపుకోవాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకతను పాటించి విశ్వసనీయతను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆదివారం టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు కె.జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి ఒక ప్రకటన విడుదల చేశారు. పలుకుబడి కలిగిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ పేరుతో జిల్లాలు దాటించి బదిలీలు చేయటం సమంజసం కాదని తెలిపారు. అనారోగ్యం, భార్యాభర్తలు తదితర సహేతుక కారణాలతో బదిలీలు చేయాలనుకుంటే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని అవసరమైన, అర్హులైన ఉపాధ్యాయులందరికీ అవకాశం ఇవ్వటం సమంజసమని వారు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడ్డాక కూడా నిబంధనలకు నీళ్ళొదిలి అస్మదీయులకు కావాల్సిన స్థానాలను కట్టబెట్టి పాలకులు బద్నామయ్యారని చెప్పారు. ఉపాధ్యాయులు బదిలీల కోసం అడ్డదారులు తొక్కే పరిస్థితి కల్పించారని గుర్తుచేశారు. నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రాకూడదన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. డిప్యూటేషన్ పేరుతో ఇచ్చిన దొడ్డిదారి బదిలీలను రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేలా సాధారణ బదిలీలు, అంతర్ జిల్లా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



నిజాం షుగర్ ప్యాక్టరీ పునరుద్ధరణపై నివేదిక ఇవ్వండి

క్యాబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్ ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మూతపడ్డ నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కోసం వీలైనంత త్వరగా సమగ్ర నివేదికను అందించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి క్యాబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో ఈ కమిటీ సమావేశం జరిగింది. చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కమిటీ చైర్మన్‌గా ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఏ.చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలు, ఆర్థిక ఇబ్బందులపై చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని చెరకు రైతుల అవసరాలు, ఇప్పుడున్న సాధక, బాధకాలను సమగ్రంగా చర్చించారు. మూతపడ్డ వాటిని తెరిపించేందుకు ఏం చేయాలో, ఏయే మార్గాలను అనుసరించాలో అన్వేషించి తగు సలహాలు, సూచనలను అందించాలని సీఎం రేవంత్ సబ్ కమిటీకి సూచించారు. నిర్ణీత గడువు పెట్టుకొని కమిటీ నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమవుదామని సీఎం తెలిపారు.

మత్స్యకారులను విస్మరించిన మోడీ సర్కార్

16న గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతు

- ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జాతీయ అధ్యక్షులు దేబుశేషు బర్మన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్య కారులను మోడీ ప్రభుత్వం విస్మరిస్తున్నదని అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్) జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేబుశేషు బర్మన్, పులినిల్లా స్టాన్లీ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ మత్స్యకారులకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పూర్తిగా విస్మరించిందనీ, వారితో పాటు పేద ప్రజలకు కూడా పట్టించుకోలేదని విమర్శించారు.

కార్పొరేట్లకు ఉపయోగ పడే బడ్జెట్ ప్రవేశపెట్టి, కార్మిక, కర్షక, వృత్తిదారులను మభ్యపెడుతున్నదని చెప్పారు. మత్స్యకారుల జీవన స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయన్నారు. మోడీ పాలనలో పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జలవనరుల్లో ఉన్న మత్స్య సంపద ప్రకృతి వైపరీత్యాలు కాలుష్యం వల్ల చనిపోతే ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. యాభై ఏండ్లు నిండిన మత్స్యకారులకు పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 16న కార్మికులు, కర్షకులు పేదలు చేస్తున్న గ్రామీణ భారత్ బంద్‌కు మత్స్యకారుల సంఘం మద్దతిస్తుందని ప్రకటించారు. సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు టి మనోహరన్, జి.మమత ఉమ సర్కార్, గోరెంకల నర్సింహ్మా, సరోళ్ల అంటోని, కె శ్రీనివాస్, కొప్పు పద్మ, ఎం.జగదీష్, అరుణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ లక్ష్యానికి ఆమడ దూరం

సీఎంఆర్ మిల్లింగ్‌లో నిర్లక్ష్యం

- నేటికీ అందని 2,826 మెట్రిక్ టన్నుల బియ్యం
- మిల్లులపై చర్యలు శూన్యం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

2022-23 ఆర్థిక సంవత్సరం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఖరీఫ్ లక్ష్యాన్ని నేటికీ మిల్లర్లు చేరుకోలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవరి 31 నాటికే సరఫరా చేయాల్సి ఉండగా, హన్మకొండ జిల్లాలో 7 రైస్‌మిల్లులు నేటికీ 2,826 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేయలేదు. చట్టం ప్రకారం సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు పెట్టాల్సి ఉండగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద లెవీ పెట్టడానికి మరింత గడువును పెంచుకునే ప్రయత్నం చేస్తుందనే సాకుతో నేటికీ రైస్‌మిల్లులపై సివిల్ సప్లయ్ అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. దామెర మండలం ల్యాదెళ్ల గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ ఇండస్ట్రీస్‌ను 'నవతెలంగాణ' పరిశీలించగా, బియ్యం రాశులు, బస్తాలు పెద్ద ఎత్తున దర్శనమిచ్చాయి. ఉద్దేశపూర్వకంగానే మిల్లర్లు ప్రభుత్వానికి లెవీ పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న దానికి ఇది నిదర్శం. ఇదిలావుంటే లెవీ బియ్యం సరఫరా చేయడానికి గడువు నేటికీ పొడిగించలేదని హన్మకొండ పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మహేందర్ చెబుతుండగా, శ్రీ అన్నపూర్ణ ఇండస్ట్రీస్ యజమాని కె. శ్రీధర్ లెవీ సేకరణ గడువును ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగించినట్టు రెండ్రోజుల క్రితమే ఉత్తర్వులు వచ్చాయని చెప్పడం గమనార్హం.

హన్మకొండ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 61 రైస్‌మిల్లులకు రబీ సీజన్‌లో 34 రైస్‌మిల్లులకు మాత్రమే లెవీ బియ్యం సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఖరీఫ్‌లో 90,930 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 88,570 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు లేవీగా సరఫరా చేశారు. మిగిలిన 2,826 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉంది. జిల్లాలోని ఏడు రైస్‌మిల్లులు తుది గడువులోపు సీఎంఆర్ లెవీని సరఫరా చేయలేదు. ఖరీఫ్ సీజన్ లెవీ బియ్యాన్ని జనవరి 31వ తేదీలోపు సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటికీ పూర్తి లెవీని సరఫరా చేయకపోవడం గమనార్హం. దామెర మండలం ల్యాదెళ్ల గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ ఇండస్ట్రీస్‌లో 493 మెట్రిక్ టన్నుల లెవీ బియ్యం సరఫరా చేయడానికి నేటికీ మిల్లింగ్ జరుగుతుంది. నడికూడ మండల కేంద్రంలోని సాయి సూర్య ఇండస్ట్రీస్ 580 మెట్రిక్ టన్నులు, ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లిలోని మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్లు 522 మెట్రిక్ టన్నులు, ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని సాయిరాం ఇండస్ట్రీస్ 406, దామెర మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలోని లక్ష్మీ గణపతి రైస్ ఇండస్ట్రీస్ 319, ఆత్మకూరు మండలకేంద్రంలోని వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లు 174, ఐనవోలు మండలం నందనంలోని సాయిక్రిష్ణ ఇండస్ట్రీస్ 87 మెట్రిక్ టన్నుల లెవీని ప్రభుత్వానికి పెట్టాల్సి ఉంది.

గడువు పెంచకపోతే కఠిన చర్యలు

జనవరి 31వ తేదీలోపే ఖరీఫ్ సీజన్ లెవీ సరఫరా చేయాల్సి ఉంది. కానీ ఇప్పటికీ 7 మిల్లులు లెవీ పెట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం లెవీ గడువు పెంచని పక్షంలో ఆ రైస్‌మిల్లులపై చర్యలు తప్పవు.

మహేందర్, డీఎం సివిల్ సప్లయ్, హన్మకొండ

కామన్ రకంతో నష్టపోయాం

కామన్ రకం ధాన్యం మిల్లింగ్ చేయడంతో నష్టపోయాం. మూడు లారీలు లెవీపెడితే వాటిని తిరస్కరించడంతో తీవ్రంగా నష్టపోయాం. ఇప్పుడు లెవీ పెట్టడానికే మిల్లింగ్ చేస్తున్నాం. గడువు ఫిబ్రవరి 28 వరకు పెంచారు కాబట్టి సకాలంలో లెవీ బియ్యం సరఫరా చేస్తాం.

- కె. శ్రీధర్, శ్రీ అన్నపూర్ణ ఇండస్ట్రీస్, ల్యాదెళ్ల

లెవీ ఇవ్వని రైస్ మిల్లులపై చర్యలేవీ..?

లెవీ బియ్యం ఇవ్వడానికి తుది గడువు జనవరి 31 అయినా లెవీ ఇవ్వని 7 రైస్ మిల్లులపై నేటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. 2,826 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లెవీ పెట్టకపోయినా పౌరసరఫరాల శాఖాధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. నిర్దిష్ట గడువులోపు లెవీ సరఫరా చేయని మిల్లులపై రెవెన్యూ రికవరీ యాక్టు పెట్టడమే కాకుండా సీఎంఆర్ బియ్యం ధరపై 125 శాతం ధరతోపాటు, 12 శాతం వడ్డీని చెల్లించాలన్న నిబంధన ఉంది. నిబంధనల్లో స్పష్టత లేదన్న సాకుతో అధికారులు సైతం కాలయాపన చేస్తున్నారు.

కాలం అనే అద్దంలోకి



తేదీలు మారినంత తేలికగా
తలరాతలు మారవు
అవి ఎక్కడేసిన గొంగడిలా అక్కడే
పడి తగలబడుతుంటాయి
తిష్ట వేసుకున్న సమస్యలన్ని ముళ్ల
కంచెల్లా చుట్టుముడుతుంటాయి
చెవుల్లో జోరీగల్లా జొరబడి రొదపెడుతుంటాయి
గోడ మీదున్న గడియారన్ని చూపిస్తూ
ముల్లులా గుచ్చుకుంటాయి
కాలాన్ని చక్రంలా తిప్పి ఎక్కడినుండో మరెక్కడికో విసిరేస్తుంటాయి
ఆశల వలయంలోకి నెట్టేస్తూ బయటకు రాకుండా భయపెడుతుంటాయి
కళ్ల ముందున్న నిజాన్ని భ్రమింపజేస్తూ
నిజమన్నట్టు నమ్మిస్తాయి
చివరికి మనిషి కాలిబూడిదయ్యేవరకు వదలకుండా వెంటపడి వేదిస్తుంటాయి
అందుకే తలరాతలు మార్చని తేదీలను చూస్తూ కూర్చుంటే బతుకు
బాగుపడదు
కాలమనే అద్దంలోకి చూసి వాస్తవంగా బతికితేనే తలరాతలు తిరిగి
రాయబడతాయి!!

– ఎస్.జవేరియా, 9849931255

రూపుమాసిపోతున్న 'వేట' జాతులు

రాయలసీమలో శికారిలుగా చెప్పబడే వారిని మహారాష్ట్ర, తెలంగాణలో పార్థీలు లేక పిట్టలోల్లుగా వ్యవహరిస్తారు. హైదరాబాద్ పాత నగరంలో వీరు ఉన్న పార్థీవాడ బహు పేరెన్నిక గల ప్రాంతం. ఒకప్పుడు తెలంగాణలో పిట్టలు కొట్టడం, కుందేళ్లు-ఉడతలు- అడవిపందులను వేటాడటం ఆగిపోయింది. ఇప్పటికీ అల్లరి పిల్లలు పిట్టలను కొట్టడం, చెరువుల్లో చేపలు పట్టి అమ్ముకోవడం కనిపిస్తుంది. అయినా ప్రధానంగా వీరు ఏనాడో చిల్లర వ్యాపారంలోకి ప్రవేశించారు. హోల్‌సేల్ మార్కెట్‌లో పండ్లను కొని రద్దీప్రాంతాల్లో, మార్కెట్లలో నాలుగు చక్రాల బండ్ల మీద ఆడాళ్లు అమ్ముతుంటారు. మగాళ్లు సైకిల్ వెనుక గంప కట్టుకొని అందులో పండ్లను పెట్టుకొని వీధులెమ్మట తిరిగి అమ్ముతుంటారు. కొన్ని ప్రాంతాల్లో పెద్ద గదులు లేదా ఇళ్లను కిరాయికి తీసుకొని మామిడికాయలు, సీతాఫలాలు, అరటికాయలను మగ్గబెట్టి పండ్లయిన తర్వాత తీసి రిటైల్‌గా అమ్ముతారు. ఇవి కాకుండా చాలామంది సీజనల్ వ్యాపారాలు చేస్తారు. పండుగలప్పుడు పూలు కుప్పలు పోసి అమ్ముతారు. వినాయక చవితికి కావలసిన పత్రిని సేకరించి అమ్మడం కూడా వీరిపనే.

మగాడితో సమానంగా ఆడవాళ్లు కూడా కష్టపడి పని చేస్తారు. వారితో సమానంగా ఎంజాయ్ చేస్తారు. పొద్దంతా కష్టపడి పనిచేసి రాత్రి కాగానే తినడం, తాగడం, సినిమాలకు పోవడం- ఇలా ఖర్చు పెట్టేస్తారు. సినిమాల మీద మోజులో, సినిమా నటీమణుల్ని అనుకరించడం ఆడపిల్లల్లో కనిపిస్తుంది. స్కూళ్ల దగ్గర పండ్లు అమ్ముతారే తప్ప వీరి పిల్లలను స్కూళ్లకు పంపించరు. వాళ్లను చిన్నప్పటినుండే వ్యాపారంలోకి తీసుకువస్తారు. ఇప్పుడిప్పుడే వీళ్ళు కూడా ఇతర పనులలోకి కుదురుకుంటున్నారు. హావభావాలతో కూడిన తిట్లు, శాపనార్థాలతో ఎంతకూ తెగని వీరి కొట్లాటలకు 'పిట్టలోల్ల కొట్లాట' అనే పేరు వచ్చింది. వీరి భాషకు లిపి లేదు. సంజ్ఞలు, సంకేతాలు ఉపయోగిస్తారు. స్థానికంగా ఉన్నవారితో రాయించుకుంటారు, చదివించుకుంటారు.

తెలంగాణతో పోల్చి చూస్తే రాయలసీమలోని శికారీల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కర్నూలులో స్థిరపడిన శికారి గాళ్ళకు ఒకప్పుడు వేట ప్రధాన వృత్తి. అడవులు నశించడంతో సారాయి కాచడం, మట్కా ఆడించడం, సినిమా టాకీసుల కాడ బ్లాక్‌లో టికెట్లు అమ్మడం, ఇవేమీ చేతకాకపోతే దొంగతనాలు లేదా బిచ్చమెత్తుకోవడం చేస్తుంటారు. ఆడవాళ్లే ఏదో ఒక పని చేసి కుటుంబాన్ని పోషించడం ఎక్కువగా కనిపిస్తుంది.


తెలుగులో మొదటిసారిగా పార్థీల జీవన విధానం గురించి సలీం 2019లో 'అరణ్యపర్వం' అనే నవలను రాశారు. ఇది మరాఠ్వాడా నేపథ్యంలో వెలువడినప్పటికీ, ఇది తెలుగులో రావడం వలన దీన్ని మన పరిగణనలోకి తీసుకోవచ్చు. అక్కడి పార్థీ (నీర్ షికారి)ల జీవితాలు ఎంత ఘోరంగా, దయనీయంగా ఉన్నాయో ఈ నవల ద్వారా తెలుసుకోవచ్చు. అలాగే పాణిగారు కర్నూలు ప్రాంతంలో ఉన్న నీర్ శికారిల బతుకులను క్షుణ్ణంగా పరిశీలించి ఇటీవలే 'శికారి' నవల రాయడం ఆహ్వానించదగిందే.

'అరణ్యపర్వం' (2019) సలీం: ఆంగ్లేయుల పాలనలో పార్థీ తెగను నేరస్తుల తెగగా ముద్ర వేసి జంతువుల్ని వేటాడినట్లు వాళ్లని వేటాడటం వల్ల, రెండు లక్షలకు పైగా ఉండిన జనాభా ప్రస్తుతానికి సగానికి పైగా తగ్గిపోయింది. భారత ప్రభుత్వం ఈ తెగను సంచార తెగగా గుర్తిస్తూ చట్టం చేసినా ఈ తెగలో నేర ప్రవృత్తి పూర్తిగా సమసి పోలేదు. పులుల్ని, ఇతర అడవి జంతువుల్ని చంపి వాటి చర్మాన్ని, ఎముకలని అమ్ముకోవడమే ఈ తెగకు జీవనోపాధి.



మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక క్రిమినల్స్ ట్రైబ్ చట్టం రద్దు చేయబడింది. అయినప్పటికీ పార్థి తెగ వాళ్ళందరూ దొంగలన్న మచ్చ మాత్రం మాసిపోలేదు. దానికి దోహదం చేసింది మన పోలీసు వ్యవస్థ. పార్థీ తెగ వాళ్ళు నివాసముండే ప్రదేశానికి చుట్టుపక్కల ఏ దొంగతనం జరిగినా- ఆ తెగలోని మగవాళ్ళని, ముసలీముతకా అనే భేదం లేకుండా పోలీస్ స్టేషన్‌కి లాక్కెళ్లి చితక బాదడం ఆనవాయితీగా మారింది. పార్థీ తెగ వాళ్ళు ఎన్నెన్ని అవమానాల్ని సహిస్తున్నారో, ఎలా ఆర్థిక, లైంగిక దోపిడీలకు గురవుతున్నారో వాటన్నింటిని వివరిస్తూ సలీం 'అరణ్యపర్వం' అనే నవలను రాశారు.

'శికారి' (2023) పాణి: గుజరాత్ సేట్లు, సుగాలోల్లు, పిక్కలోల్లు, శికారిలు అన్నదమ్ముల పిల్లలట. తాతల కాలం కంటే పూర్వమే ఈ కుదురు విచ్చిన్నమై ఎవరికి వారుగా మిగిలాం అంటారు వాళ్లు. మహారాష్ట్ర అడవుల్లో ఉండే శికారీలు శివాజీ సైన్యంతో పాటు కర్ణాటక మీదుగా వచ్చి ఆంధ్రలో స్థిరపడిపోయినారని చెబుతారు. ఈ చరిత్రను కుల పురాణాల ధోరణిలో భాగంగా గుర్తించవచ్చు. అలా వచ్చిన వీరు సిరిగుబ్బ, ఆదోని, కొసిగి, నాగలాపురం, పనపర్తి, కొట్టుకూరు, జోరాపురం మొదలైన ప్రాంతాలకు తరలిపోయారు. జోరాపురం వాళ్లు తిరుక్కుంటూ నేరుగా కర్నూలు పెద్ద కోర్టు కాడికి వచ్చి అక్కడ కొట్లాలేసుకుంటారు. తాక్కుంటా, అరుసుకుంటా, బజార్లో కొట్లాడుకుంట ఉన్నారని - తెల్లోళ్లు పోయినాక వచ్చిన బంగారప్ప అనే కలెక్టర్ ఊరికి బయట కెనాలు గట్టెంబడి జాగా చూపించి ఆడికి తోలినాడు. ఆయన పేరుమీద అది బంగారు పేట అయింది. దాంతో శికారోలు కెనాలు గట్టెంబడి ఒక వరస చిన్న చిన్న కొట్టాలేసుకుని, ఇండ్లు కట్టుకొని అక్కడే సారాయి కాచుకుంటూ, అక్కడే సంసారాలు చేసుకుంటూ ఉండిపోయారు. శికారీలకు ఆపద, అవసరం ఎప్పుడు వస్తాదా అని కనిపెట్టుకొని వారి స్థలాలను అగ్గువకు 40కి 50కి ఊరోళ్లు కొనుక్కొని వాళ్లను అక్కడి నుండి తరిమేస్తారు. ఇప్పుడు బంగారు పేటలో ఉన్న మేడలు, మిద్దెలు, షాపులు అలా వచ్చినవే.



ఊర్లు పెరిగి అడవులు పలచబడినాక శికారీ (వేట) లోనే బతకడం కష్టమైపోయింది.అక్కడిక్కడ అడక్కొచ్చుకొని తినడం, సినిమా టాకీసుల కాడ బ్లాక్ టికెట్లు అమ్ముకోవడం అలా సంపాదించేది తాగడానికి తప్ప పొయ్యి పెట్టి వండేది లేదు, వార్చేది లేదు.

వేటకు పోయినోళ్ల ఇంత మాంసం తీసుకుని, మిగతా వారికి తలా ఇంత పంచి ఇచ్చేటోళ్లు. అలాంటిది ఈ మధ్యనే మాంసం అమ్ముకునే వ్యాపారం మొదలుపెట్టారు. మాంసాన్ని కోసి పొనక మీద కువ్వలు పెట్టి, కువ్వ పది రూపాయల లెక్క అమ్ముకుంటుంటారు. సారాయి తయారు చేయడం, అదికూడా లేనోళ్లు ఇల్లిల్లు తిరిగి అడక్కొచ్చుకోవడం, ఎప్పుడైనా దారెంటబోయే వాడిని కొట్టి దోచుకోవడం అంతే. ఎక్సైజోళ్ళు, పోలీసోళ్ళు కేసులు పెడితే లాయర్లు సందు దొరికిందిలే అని దుడ్లు జవురుకుంటారు. వాళ్లకు ఉన్న కాడికి ఇచ్చి బయటపడటం తప్ప శికారోల్లకి ఇంకేమీ తెలవదు.

బతకడానికి కొంతమంది చిన్నా చితక దొంగతనాలకు దిగేవారు. చుట్టుపక్కల ఏ చేలో ఎవరు పంట కోసుకుపోయినా శికారోల్లే కాజేశినారని పేట మీదికి వచ్చి పడుతుంటారు. చేసిన వాటికి, చేయనివాటిని కూడా నెత్తికెత్తుకోవాల్సి వచ్చేది. దానికి 'శికారోళ్ళ దొంగతనం' అనే పేరు కూడా వచ్చింది. కర్నూలు దాని చుట్టుపక్కల ఊర్లలో ఒకరినొకరు దెబ్బతీయాలని అనుకునేవాళ్లు- ఎదుటి వాళ్ళ పెంపుడు జంతువులను ఎత్తుకు రావడం, కల్లాల్లో పంట కాజేయడం నేర్పిస్తారు. వాటిని అమ్మించి ఇంత చేతిలో పెట్టి, తతిమ్మాది తాము గుంజుకునేవారు. దాంతో అవతలోళ్ళు దొంగతనం చేసినోడిని, చెయ్యనోడిని కూడా కేసుల్లో ఇరికించి తిప్పలు పెట్టేవారు. వీరు దొంగతనాలు మానేసినా కేసులు పోలేదు. దొంగతనాలు చేపించిన పెద్దలే ఎదురు తిరిగి కేసులు పెట్టించేవారు. సారాయి కేసుల్లో కూడా అంతే. ఎన్టీఆర్ పాలన వచ్చిన తర్వాత సారా నిషేధంతో శికారీలకు మంచి రోజులు వస్తాయి. క్రమంగా వాళ్ళ పిల్లలు బ్యాండ్ మేళాలు వాయించడం, ఆటోలు తిప్పడం అలవాటు చేసుకుంటారు. అలా ఇతర వృత్తులలోకి వెళ్లడంతోనే వారి పరిస్థితులు కొంత మెరుగుపడతాయి.

మగాళ్లు ఎక్కడికక్కడ తాగి పడిపోతే కుటుంబాన్ని పోషించడంలో స్త్రీలే ప్రధాన పాత్ర వహిస్తారు. నాటు సారాయి కాచడం- అమ్మడం, హంద్రీలో గడ్డి కోయడం- అమ్మడం, సినిమా టాకీసుల వద్ద బ్లాక్ టికెట్లు అమ్మడం, భవాని గుడిలో పూజ చేయడం మొదలైన పనులన్నీ స్త్రీలే చేస్తారు. భార్యాభర్తలు తిట్టుకోవడం, కొట్టుకోవడం మామూలే.

శికారీలలో కుల కట్టుబాట్లు చాలా తీవ్రంగా ఉంటాయి. అత్యంత కఠిన శిక్షలతో పాటు జరిమానాలు కూడా ఉంటాయి. వేట భయం అనేది ఎరుగని వాళ్ళు కులం కట్టుబాట్లను దాటితే నిలువెల్లా వణికి పోతారు. వాటన్నింటినీ రచయిత నవలలో విపులంగా తెలియజేశారు. భర్త వదిలిపోతే ఒక మాదిగను పెళ్లి చేసుకున్న శికారీ యువతిని వెలివేయడం, అంటరానితనాన్ని పాటించడం విచిత్రంగా ఉంటుంది. అదే తెలంగాణలో దళితులు పిట్టలోల్లను అంటరాని వారిగా చూస్తే, పిట్టలోళ్లు దళితులను కానీ ఇతర కులస్తుల వాళ్లను కానీ అస్సలు పట్టించుకోరు.

శికారీల సామాజిక, సాంస్కృతిక జీవితాన్ని చిత్రీకరిస్తూ పాణి ఈ 'శికారి' నవలను రాశారు. వేట, సారాయి, దొంగతనాల చుట్టూ తిరిగే శికారీల జీవన పోరాటం ఇందులో కనిపిస్తుంది. కాస్తంత భూమి ఉన్న శికారి గాడ్ని మోసం చేయడానికి ఉన్నత కులస్తుడైన రెడ్డి వెనుకాడడు. రాజకీయంగా, ఆర్థికంగా శికారీల కంటే ఉన్నత స్థాయిలో ఉన్న దళితుడైన దేవసహాయం శికారీల అమ్మదేవత గుడి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఆర్థిక అసహాయతతో పాటు, కుల కట్టుబాట్లు కూడా వారిని కృంగదీస్తుంటాయి. శికారి జీవితాల్లో వస్తున్న మార్పులను, వారి జీవన పోరాటాన్ని పాణి ఈ నవలలో అత్యంత సహజంగా చిత్రీకరించారు.

వేట ప్రధాన వృత్తిగా ఉండే అటవిక జాతిని బీసీ ఏ లో చేర్చడం అన్యాయం. వారిని ఎస్టిలలో చేర్చాలని రాయలసీమలోని నీర్ షికారిలు సమైక్యమవుతున్నారు. తెలంగాణలో మాత్రం ఆ స్పృహనే లేకపోవడం ఆశ్చర్యం.



– కె.పి అశోక్ కుమార్
9700000948

సాహితీ వార్తలు

మద్దూరి నగేష్ బాబు సమగ్ర కవిత్వం ఆవిష్కరణ

మద్దూరి నగేష్ బాబు సమగ్ర కవిత్వం ఆవిష్కరణ సభ ఫిబ్రవరి 10వ తేది సాయంత్రం 4 గం లకు గుంటూరు, గుర్రం జాషువ విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది. ఈ సభలో మద్దూరి విజయశ్రీ, శిఖామణి, జి .లక్ష్మీనరసయ్య, ప్రసాదమూర్తి, చల్లపల్లి స్వరూపరాణి, యం.యం.వినోదిని, కత్తి కల్యాణ్, ఖాజా, కోయి కోటేశ్వరరావు, జి.వి.రత్నాకర్, నూకతోటి రవికుమార్, కాకాని సుధాకర్ తదితరులు వక్తలుగా పాల్గొంటారు.

– పల్నాటి శ్రీరాములు

పుస్తక ప్రదర్శనకు సాహిత్య ఆహ్వానం

ఫిబ్రవరి 9 నుండి జరిగే హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో తెలంగాణకు సంబంధించిన సాహిత్యాన్ని పుస్తక ప్రదర్శనలో ప్రదర్శించేందుకు రచయితలు వారి పుస్తకాలను తెలంగాణ పబ్లికేషన్స్ కార్యాలయానికి పంపించగలరు.

– కోయ చంద్రమోహన్,
863997216

వచన కవితా సంపుటాలకు ఆహ్వానం

'వెన్నెల సాహితీ పురస్కారం-2023' కొరకు..2023 సం॥లో ప్రచురించిన వచన కవితా సంపుటాలు నాలుగు (4) ప్రతులను ఈ నెల 29 లోపు 'కొండి మల్లారెడ్డి, ఇం.నెం.19-61/5/సి, విద్యా నగర్, రోడ్.నెం.3, మిలన్ గార్డెన్ రోడ్. కుశాల్ నగర్, సిద్ధిపేట, 502103 చిరునామాకు పంపగలరు. సెల్ : 9652199182.

– పర్కపెల్లి యాదగిరి

పదిహేనేళ్ల ప్రయాణం

ఒక సాహితీ సంస్థ భిన్న అస్తిత్వాలను కలుపుకుంటూ సమకాలీన సమాజ పరిస్థితులు, అనేకానేక సమస్యల్ని సాహిత్య సామాజిక కోణంలో స్పృశిస్తూ పదిహేనవ మైలురాయిని చేరింది. ఆ సంస్థ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక. ఎవరికైనా రాయడం అనేది ఒక అద్భుతమైన భావోద్వేగ విడుదల. అనేక ఒత్తిళ్లు, సందిగ్ధతలు ఎదుర్కొంటూనే మహిళలు తమ భావోద్వేగాలను అక్షరీకరించడం ఇరవయ్యవ శతాబ్దిలో మొదలైంది. తర్వాత సమాజం, కుటుంబం చేసే కండిషనింగ్ నుంచి బయటపడి సమాజాన్ని విప్పార్చి చూస్తూ, సామూహికంగా చర్చించుకుంటూ, సమస్యలకు స్పందిస్తూ తమ భావోద్వేగాలను సాహిత్యంలో పొందుపరచడం ఆరంభమైంది.

2009 జనవరిలో 'మనలో మనం'గా అనకాపల్లిలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ పేరు, ప్రణాళిక రూపొందించుకోవాలని నిర్ణయించి 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పరచారు. ప్రణాళిక ముసాయిదాను, 'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక' పేరును దాదాపు వందకు పైగా రచయిత్రులు హాజరైన విశాఖ సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. బహుశా ఇది భారతదేశంలోనే తొలి నిర్మాణాత్మక రచయిత్రుల సంస్థ అయి ఉండవచ్చు.

స్త్రీలందరూ పురుషాధిపత్య బాధితులే అయినప్పటికీ కుల,మత,జాతి,ప్రాంత అస్తిత్వాన్ని బట్టి అణచివేత అసమాన స్వభావ స్వరూపాల్లో తేడాలుంటాయి. ఈ బహుళ అస్తిత్వ కారణంగా ఉన్న తేడాలు గుర్తించి పరిష్కరించి సమానత్వం దిశగా ప్రయాణించే క్రమంలో అవసరమైన ప్రత్యేక గుర్తింపు కోసం ఈ వేదిక ప్రణాళికలో వివిధ అస్తిత్వాలకు దామాషా ప్రాతినిధ్యం కల్పించాలని నిబంధన పెట్టుకుంది. అదనపు అణచివేతకు గురయ్యే సామాజిక వర్గాలకు ప్రత్యేక గుర్తింపు, ప్రాతినిధ్యం ఇవ్వాలని కూడా వేదిక ప్రణాళికలో నిర్దేశించుకుంది. స్త్రీ పురుష సమానత్వాన్ని సమాజానికి అలవరిచే క్రమంలో రచయిత్రులలో పాటు రచయితల భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తుంది. వేదిక ఏర్పడిన తర్వాత అనేక సదస్సులు నిర్వహించారు.

అప్పటివరకూ తెలియని రచయిత్రులను వెతికి గాలించి పట్టుకుని వారిని సాహిత్య చరిత్రలో చర్చలో పెట్టడానికి కృషితో పాటు స్త్రీల సాహిత్యాన్ని నమోదు చేయడం మొదలైంది. అజ్ఞాతంగా ఉన్న రచయిత్రులెందరో వేదికపైకి వచ్చారు. భిన్న అస్తిత్వాలను కాపాడుకుంటూనే సంఘటితం కావడంలోని బలాన్ని గుర్తించడం జరిగింది. పాల్గొన్న రచయిత్రులలో కొత్త చూపు, శక్తి వచ్చింది. రచయిత్రులంటే ఎవరికి వారు ఒంటరిగా మిగలకుండా రచన కేంద్రంగా తమలో తాము సామాజిక సంబంధాలను ధృఢ పరచుకోవడం, తమను తాము తెలుసుకోవడం, తెలుసుకున్న దాన్ని కలబోసుకోవడం, వ్యక్తిగత ప్రతిభలను సమిష్టి శక్తి మలచుకోవడం, స్త్రీ సామూహిక ప్రయోజనాల కోసం పనిచేయడం అని తెలుపుతూ జరిగిన ఈ సదస్సులు అందరిలోనూ స్ఫూర్తిని నింపింది.


ప్రరవే, జిజ్ఞాస సంయుక్త ఆధ్వర్యంలో 'స్త్రీవాదం - సాహిత్య విమర్శ'పై 35 వారాల అంతర్జాల సమావేశాల పరంపర జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో స్త్రీవాద సిద్ధాంతానికి, దేశీయ ఆచరణకు, సాహిత్య అన్వయానికి సంబంధించిన అనేక అంశాలతో కూడిన ఈ ప్రసంగాల పరంపర ఇది. 'మన సాహిత్యం - మన ముచ్చట' పేరుతో నెలనెలా సాహిత్య సంవాదంలో ప్రరవే రచయిత్రుల సాహిత్యాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషణ, చర్చ చేస్తున్నది. అలాగే అనేక క్షేత్ర పర్యటనలు కూడా ఈ వేదిక ఆధ్వర్యంలో జరిగాయి. బాధితుల దగ్గరకు వెళ్లడం ద్వారా ఆయా ప్రాంతాల్లో స్వయంగా తెలుసుకున్న ప్రజా సమస్యలు వివిధ సాహిత్య రూపాల్లోకి అనువదించడానికి వీలయింది. కవిత్వం, కథలు, సాహిత్య విమర్శ, సిద్ధాంత గ్రంథాలు, క్షేత్ర అధ్యయనాలు వంటి 21 పుస్తకాలు వెలువరించింది. నిన్నటి నుండి నేర్చుకుంటూ నేటిపై దృష్టి పెట్టడం మాత్రమే కాదు, రేపటిని నిర్మించడం వైపు కూడా ప్రరవే అడుగులు వేస్తున్నది. నవతరం-యువతరం ఆలోచనలు, ఊహలు తెలుసుకుంటూ వాటిని అక్షర రూపంలోకి మార్చడానికి, పాఠకులుగా వారికి ఏం కావాలో తెలుసుకుంటూ వారి అడుగులు సమాజం సాహిత్యం దిశగా మళ్లించడానికి కృషి ప్రారంభించింది. పదిహేనేళ్ల తమ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ వేదిక ఈ నెల 10, 11 తేదీల్లో ఖమ్మంలో సభలు నిర్వహించుకోబోతోంది.

– వి.శాంతిప్రబోధ, 9866703223

అభినందన

పల్లె నుండి బయలెల్లిన విద్యాజ్యోతి

భర్తృహరి సుభాషితానికి ఏనుగు లక్ష్మణకవి తెలుగు చేసిన పద్యమిది. కార్యసాధకుడు తన పని పూర్తయ్యే దాకా ఎన్ని కష్టసుఖాలైన దుర్కొంటాడు. అవసరమైతే నేల మీద పడుకుంటాడు లేదంటే పూలపానుపుపై శయనిస్తాడు. మంచి ఆహారం దొరికితే భుజిస్తాడు లేదంటే ఉన్నదానితో తృప్తిపడతాడు. ఉంటే పట్టు వస్త్రాలు ధరిస్తాడు లేకుంటే నార వస్త్రాలను వేసుకొని సర్దుకుపోగలడు. కానీ గురిపెట్టిన లక్ష్యాన్ని మాత్రం వీడనాడడు. ఆ క్రమంలో దేనినైనా భరిస్తూ అంతిమ గమ్యాన్ని చేరుకుంటాడు అనే ఏనుగు లక్ష్మణకవి అన్నట్టు ఇందులోని సుఖాలను తీసివేస్తే అచ్చంగా కూరెళ్ళ విఠలాచార్యకు వర్తిస్తుంది.



పసిప్రాయంలోనే తండ్రి కూరెళ్ళ వెంకట రాజయ్య (చిత్రకారుడు, ఆభరణాల శిల్పి)ని కోల్పోయి తల్లి లక్ష్మమ్మ పర్యవేక్షణలో పెరుగుతూ పల్లె ఒడిలో ఎదుగుతూ వచ్చినవాడు కూరెళ్ల విఠలాచార్య. 1938 జూలై 9 న అమ్మమ్మగారి ఊరైన నీరునెములలో జన్మించి కాలం దిద్దిన జీవనగమనంలో వెల్లంకి పల్లెలో స్థిరవాసి అయినాడు. నీరునెములలో మసూల్ దార్, వెల్లంకిలో షేక్ అహ్మద్ అనే ఉపాధ్యాయులు తొలుత అక్షరాలు దిద్దించగా, కాలక్రమంలో శ్రీహరిరావు ఇంగ్లీష్, కోవెల సంపత్కుమారాచార్య, అప్పలాచార్యులు సంస్కృతం నేర్పారు. అట్లా భాషాసాహిత్యాలపై పట్టు సాధించాడు.

జీవికకోసం మొదట తహసీల్ దార్ ఆఫీస్‌లో కాపీ రైటర్‌గా, కో ఆపరేటివ్ కి సూపర్ వైజర్‌గా, సేల్స్ టాక్స్ ఆఫీస్ ఎల్‌డీసీ గా పలు ఉద్యోగాలు చేశాడు. ఈ రంగాలలో జరిగే అవినీతి తనకి నచ్చలేదు. దాంతో తన మనసును చంపుకొని పని చేయడం ఇష్టంలేని విఠలాచార్య కొంతకాలంలోనే ఉపాధ్యాయవృత్తిలోకి ప్రవేశించాడు. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యాపకుడయ్యాడు. అంతకు మించి శిఖర సమాన సాహితీ సామాజికవేత్తగా అవతారమెత్తాడు.

చైతన్యానికి బాటలను పరిచిన తన ఉద్యమాలు : ఉపాధ్యాయుడిగా చేరకముందే వడాయిగుడెం అనే గ్రామంలో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపాడు. ఆ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేందుకు తాను రాసిన 'సింగి సింగడు' నాటిక కారకమైంది. దానితో పాటు రాయగిరి నాటకోత్సవాల్లో భాగంగా పలు పాత్రలు ధరించి ప్రజను చైతన్యపరిచాడు. 1954లో అస్పృశ్యతా నివారణను కోరుకుంటూ సాహసించి నీరునెములలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశాడు. 1952 లో విద్యార్థిగా నాన్ ముల్కీ ఉద్యమంలోనూ, 1969లో ఉద్యోగిగా, 2001లో కవిగా మలిదశ - తుదిదశా తెలంగాణా ఉద్యమాలలోనూ జనాన్ని పోరాటంవైపు కదిలించాడు. ఉపాధ్యాయుల ఐక్యతకై సంఘ భవనాల నిర్మాణానికి కృషిచేసాడు. పదుల సంఖ్యలో సాహిత్య సామాజిక సాంస్కృతిక సంస్థలను వివిధ వ్యక్తులతో ఏర్పాటు చేయించి గౌరవ సలహాదారుగా కొనసాగుతున్నాడు. వెల్లంకిలో ఆరు ఎకరాల భూమిని తక్కువ ధరకే ఇళ్లు లేని వారికి ఇవ్వడానికి ప్రభుత్వానికి సమర్పించాడు. 'పూరూరా పోతన' పేరిట యువకవులను, వాగ్గేయకారులను ప్రోత్సహిస్తున్నాడు.

ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయం: 1955లో వెల్లంకిలో 'శ్రీ శంభులింగేశ్వరస్వామి' పేరిట ఒక గ్రంథాలయాన్ని తొట్టతొలుత ఏర్పరచాడు. కొంతకాలానికి ఆచార్య కూరెళ్ళ ట్రస్ట్ ను ఏర్పరచి ఐదువేల విలువైన గ్రంథాలతో ఫిబ్రవరి 13, 2014 న 'ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయా'న్ని స్థాపించాడు. అలా మొదలైన ఈ విలేజ్ లైబ్రరీ నేటికీ రెండు లక్షల గ్రంథాలతో అలరారుతుంది.

ఆయనకు చిన్నతనం నుంచి ఒక పెద్ద లైబ్రరీని ఏర్పాటు చేయాలనే కోరిక ఉండేది. చదువుకుని లెక్చరర్‌గా ఉద్యోగం చేసిన విఠలాచార్య పుస్తకాలను కలెక్ట్ చేస్తూ వచ్చి ఈ రిటైర్మెంట్ తర్వాత లైబ్రరీని ఏర్పాటు చేశారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, వయసుతో సంబంధం లేదని ఆయన నిరూపించారు' అనడం సముచితం. ఇది పల్లెదిద్దిన అక్షరానికి పట్టిన పబ్బతి.

సాహిత్యోన్ముఖుడు - పరిశోధనా దక్షుడు ఆచార్య కూరెళ్ళ : కవిగా, రచయితగా, నాటికల కర్తగా, శాస్త్రీయత గలిగిన పరిశోధకులుగా పలు రకాలుగా సాహితీలోకంలో పేరుగాడించాడు విఠలాచార్య. చిన్ననాడే తన తాత చనిపోయినప్పుడు స్మృతికవిత్వం రాశాడు. తొమ్మిదవ తరగతిలోనే 'గోవిలాపం' కావ్యఖండిక రాశాడు. పాఠశాలస్థాయిలోనే 'ఉదయ' పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గాక జంధ్యాల పాపయ్యశాస్త్రి గారి 'ఉదయశ్రీ' కావ్యాన్ని పోటీల్లో గెలుపొందాడు. సాహిత్య సృష్టిలో భాగంగా 'సింగి సింగడు' నాటిక రాయడంతో పాటు గోకారంలో 'బాపూభారతి' అనే లిఖిత పత్రికను, వెల్లంకిలో 'మా తెలుగు తల్లి' అనే కుడ్య పత్రికనూ నడిపాడు. విద్యార్థులడామా, అధికవృష్టి (జనగామ రఘునాథపల్లె రైలు ప్రమాద సంఘటన నేపథ్యంలో) అనే రచనలు సమకాలీనంగా నాడే చేశాడు.

పల్లెను ఆలంబనగా చేసుకొనే తన సాహితీ సాగు పండించాడు కూరెళ్ళ. 'విఠలేశ్వర శతకం'లోని ప్రతీ పద్యం కూడా సామాజికత, తాత్వికత అంశాలను ప్రోది చేసుకొని రాయబడింది. వ్యవస్థలోని కుటిల రాజకీయాలను, అధర్మాలను ఎండగట్టింది. 1968-84 మధ్య కాలంలో కూరెళ్ళ రాసిన వచన కవితలు 'కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్' గా పుస్తకరూపమెక్కినవి. ఇవి లోకంలోని దుర్నీతిని నిరసించిన కవితలు. నాటి సమాజానికి దర్పణాలు. విఠలాచార్య మరో విశిష్ట కవితా ప్రయోగం 'దొందూ దొందే'. జీవిత సారాన్ని తెలిపే కవితలకు ఈ పొత్తం తార్కాణం.

ఉమ్మడి నల్లగొండజిల్లాలో రజాకార్ల దురంతాలు' అనే పుస్తకాలు తన చారిత్రక సజీవ దృష్టికి, ప్రాసంగీకతను కోల్పోని వాక్యానికి ప్రతిబింబాలు. శతాధిక శీర్షికలు - శతాధిక సీసాలు, నానీ నేత్రాలు వంటివి తన కవిత్వ పటుత్వానికి చిహ్నాలు. ఇవన్నీ ఒక ఎత్తైతే సాహిత్యంలో ఎవరూ పట్టించుకోని, ఎత్తుకోని 'తెలుగులో గొలుసుకట్టు నవలల'పై పరిశోధన చేయడం మరో ఎత్తు. ఈ గ్రంథంలో 'గొలుసు నవలా పతనం పఠితలోకానికి వివిధ ప్రసూనాలందించే ఒక ఉద్యానవనం' అనేది గొలుసుకట్టు నవలలపై విఠలాచార్య సౌందర్యవంతమైన తీర్పు. ఇక తన పరిశోధనా శాస్త్రీయత- సప్రామాణికతా దృష్టికి నిలువెత్తు సాక్ష్యం తన 'తెలుగు నవలల్లో స్వాతంత్ర్యోద్యమ చిత్రణం' అనే పీహెచ్ డీ గ్రంథం.

ప్రముఖకవి డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నట్లు 'ఆశు కవిత్వం చెప్పగలగడం, పద్య కవిత్వపు అనర్గళధారా చాలా మందిలో ఉంటుంది. శుద్ధ కవులకు (pure poets) తెలుగు సమాజంలో కొరత ఉండదు. సృజన సాహిత్యంలోనూ, గ్రంథాల అపరంజి మేడ కట్టడంలోనూ తపమాచరిస్తున్న యోగి డా. కూరెళ్ళ. ఆ కాలపు పోతనకు ఈ కాలపు రూపం ఆయన'. పల్లెను శ్వాసగా ధ్యాసగా భావించి భావితరాలకు పుస్తక వనరులు పల్లె నుండి పంచాలని మొదలైన ఈ విద్యా సాహితీ జ్యోతికి ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' పురస్కారం వరించడం అసలైన మనిషికి సత్కారం. సిసలైన పల్లెకు జీవం.



– నర్రా ప్రవీణ్ రెడ్డి,
8179179183

కండక్టర్‌పై దాడి చేసిన మహిళ అరెస్ట్

- 14 రోజులు రిమాండ్
- దాడులు చేస్తే శిక్షలు తప్పవు
- టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ బస్సు కండక్టర్‌ను బూతులు తిడుతూ, కాలితో తన్నిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించింది. గతనెల 25వ తేదీ హయత్‌నగర్ బస్‌డిపో-1కు చెందిన కండక్టర్ మీద అంబర్‌పేటకు చెందిన సయ్యద్ సమీనా దాడికి పాల్పడింది. తోటి ప్రయాణీకులు వారించినా వినకుండా కండక్టర్‌ను అసభ్య పదజాలంతో దూషించి, కాలితో తన్నింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై డిపో మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ సిబ్బంది మనోస్థైర్యాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలు సహించబోమని టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. సిబ్బందితో దురుసుగా ప్రవర్తించేవారిపై కేసులు నమోదు చేసి, హిస్టరీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు.

మరో క్రైస్తవ ఎన్జీఓపై వేటు

- ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రద్దు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ : విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించాయన్న కారణంతో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల రిజిస్ట్రేషన్ల రద్దుల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా తమిళనాడు సోషల్ సర్వీస్ సొసైటీ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. టీఎన్‌ఎస్‌ఎస్‌ఎస్ అనే పేరుతో ఉన్న ఈ సొసైటీ ప్రభుత్వేతర క్రైస్తవ సంస్థ. ఇది తమిళనాడు కాథలిక్ బిషప్పుల కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో నడుస్తోంది. ఈ సంవత్సరంలోనే తమిళనాడులో క్రైస్తవ సంస్థల ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడం ఇది రెండోసారి. గత నెల 20న వరల్డ్ విజన్ ఇండియా లైసెన్స్‌ను రద్దు చేశారు. దానికి కొద్ది రోజుల ముందు న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్ (సీపీఆర్)పై కూడా వేటు పడింది. తమ సంస్థ లైసెన్సును రద్దు చేయడానికి చూపిన కారణం అసమగ్రంగా ఉన్నదని, సహేతుకంగా లేదని ఆ సంస్థ అధ్యక్షురాలు యామినీ అయ్యర్ విమర్శించారు. ఎఫ్‌సీఆర్‌ఏకి పలు సవరణలు చేసినప్పటికీ అనేక ఎన్జీఓలపై ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తూనే ఉన్నాయి. దీంతో ఆయా సంస్థలు అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్నారు.

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి అడ్ హాక్ కమిటీ ఎంపిక

- చైర్మెన్‌గా రామారావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీకి అడ- హాక్ కమిటీ నియామకం జరిగింది.. ఆదివారం నిజాంపేటలోని హౌసింగ్ సొసైటీ స్థలంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీ జనరల్‌బాడీ సమావేశాన్ని హైదరాబాద్ జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ రిజిష్టార్ రమాదేవి ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో సొసైటీకి కమిటీని నియమించారు. అడహాక్ కమిటీకి చైర్మెన్‌గా ఎం రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..సభ్యులుగా వూకంటి శ్రీనివాస్‌రెడ్డి, పామరతి హేమసుందర్, ఎస్ఎన్‌సిఎన్ ఆచార్యులు, ఎంఏ సర్వర్ ఎన్నికయ్యారు..ఎంపిక నియామక పత్రాలను వారికి అందజేశారు. అడ్ హాక్ కమిటీ జనరల్ బాడీ సమావేశం శాంతియుత వాతావరణంలో జరిగినట్టు రమాదేవి ప్రకటించారు.

గూఢచర్య ఆరోపణలతో రాయబార కార్యాలయ ఉద్యోగి అరెస్టు

దర్యాప్తు అధికారులకు సహకరిస్తున్నామన్న కేంద్ర విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ : రష్యాలో భారత రాయబార కార్యాలయ ఉద్యోగిని గూఢాచార్య ఆరోపణలతో అరెస్టు చేసిన కేసులో సంబంధిత దర్యాప్తు అధికారులకు సహకరిస్తున్నామని కేంద్ర విదేశాంగ శాఖ ఆదివారం ప్రకటించింది. 'మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో సెక్యూరిటీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సతేంద్ర సివాల్‌ను ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేసిన విషయం కేంద్ర విదేశాంగ శాఖకు తెలుసు. ఈ విషయంలో దర్యాప్తు అధికారులతో కలిసి విదేశాంగ శాఖ పనిచేస్తోంది' అని అధికారులు తెలిపారు.దీనికి ముందు, ఉత్తరప్రదేశ్‌లో తన సొంతవూరు హాపూర్ వచ్చిన సతేంద్ర సివాల్‌ను అరెస్టు చేసినట్లు ఆ రాష్ట్ర తీవ్రవాద వ్యతిరేక దళం (ఎటిఎస్) ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర విదేశాంగ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన సమాచారాన్ని పాకిస్థాన్ ఐఎస్‌ఐ యొక్క ఏజెంట్లుకు సివాల్ పంపుతున్నాడని ఎటిఎస్ ఆరోపించింది. ముందుగా న్యూఢిల్లీలో పనిచేసిన సివాల్ 2021 నుంచి మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో 'ఇండియా బేస్డ్ సెక్యూరిటీ అసిస్టెంట్ (ఐబిఎస్‌ఎ)గా పని చేస్తున్నారు. పాక్ ఐఎస్‌ఐ ఏజెంట్లకు సమాచారాన్ని సివాల్ పంపుతున్నాడని ఆరోపించిన ఎటిఎస్, అతను ఏవిధంగా సమాచారాన్ని పంపుతున్నాడనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. హనీ ట్రాప్‌లో చిక్కుకుని లేదా, ఆర్థిక ప్రలోభాలకు గురై అతడు సమాచారాన్ని పంపుతున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. మీరట్‌లోని ఫీల్డ్ యూనిట్‌లో ఎటిఎస్ అధికారులు సివాల్‌ను విచారించినా సంతృప్తికరమైన సమాధానాలు రాబట్టలేకపోయారు. రక్షణపరంగా భారత్‌కు మాస్కో చాలా ముఖ్యమైనది. దేశ సైనిక సామాగ్రిలో ఎక్కువ భాగం అక్కడ నుంచే వస్తుంది.

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలుగా జి.నిర్మల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా జి.నిర్మల ఎన్నికయ్యారు. వ్యక్తిగత కారణాలతో రాష్ట్ర అధ్యక్ష పదవికి చిలగాని సంపత్ కుమార్ రాజీనామా చేసిన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్ బషీరాబాగ్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సెక్రెటరీ జనరల్‌గా యుఎఫ్‌ఏ.యాకుబ్ పాషా, కోశాధికారిగా జి.ఆనందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.పురుషోత్తం గడ్డం బాలస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.కనకరాజు, 32 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఒంటరిగానే పోటీ

- బీఎస్పీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ రాంజీ గౌతమ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తున్నదనీ, ఇండియా, ఎన్డీఏ కూటమిలో ఎట్టి పరిస్థితిలో చేరబోమని ఆ పార్టీ జాతీయ సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీ రామ మందిరం పేరుతో ఓట్లు అడిగితే, కాంగ్రెస్ పార్టీ భయాందోళనకు గురై రామ మందిర్ జపం చేస్తున్నదని విమర్శించారు. కూటములతో పొత్తు పెట్టుకోవటం వల్ల తమ పార్టీకి లాభం లేదని చెప్పారు. గతంలో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లు పడలేదన్నారు. తమ పార్టీ మరో కూటమితో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోరాడినప్పుడల్లా లాభం కంటే ఎక్కువ నష్టం జరుగుతుందని వివరించారు. మతతత్వ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అణగారిన వర్గాలను అణిచివేసేందుకు కుట్రలు చేస్తున్నాయని చెప్పారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలతో తలపడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీయేనన్నారు. సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు దాగిళ్ళ దయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కందికంటి విజయ్, బి.ఈశ్వర్, విజయ్ ఆర్య, శీలం అనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం 12న మహాధర్నా : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 12వ తేదీ భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్టు భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ఈ ధర్నాలో అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులు, ప్రొఫెసర్లు పాల్గొనాలని కోరారు. ఈ మేరకు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. డిమాండ్ సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారీగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. వీటన్నింటికీ తాను హాజరవుతానని తెలిపారు.

విద్యార్థినీల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలి

- బాధ్యులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భువనగిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినీల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ టి స్కైలాబ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోడి భవ్య (15), ,గాదె వైష్ణవి(15) విద్యార్థినీలు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విచారకరమని తెలిపారు. వారు ఎందుకు ఉరేసుకోవాల్సి వచ్చిందో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు కారణమైన పరిస్థితులను పరిశీలించాలనీ, వారి కుటుంబాలకు చెరో రూ.20 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సామ్రాజ్యవాదానికి లొంగిన మోడీ సర్కార్



ఇజ్రాయిల్‌కు మద్దతు సరికాదు

- పాలస్తీనాకే మా సంఘీభావం : సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక సామ్రాజ్యవాద అనుకూల విదేశాంగ విధానాన్ని అమలు చేస్తున్నారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాలస్తీనా సంఘీభావ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ భారతదేశం మొదట్నుంచి స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ పాలస్తీనాకు మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. ఆ దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదం, యూరోపియన్ ఫాసిస్టు ఒత్తిడితో కేంద్రంలోని బీజేపీ ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీపీఐ మొదట్నుంచి పాలస్తీనీయులకు వారి మాతృభూమి దక్కాలని కోరుకుంటూ మద్దతిస్తున్నదనీ, భవిష్యత్తులోనూ అదే సంఘీభావాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సూచించిన పరిష్కారానికి, అంతర్జాతీయ న్యాయ స్థానం చెబుతున్న విషయాలను ఇజ్రాయిల్ పాటించి తీరాల్సిందేనన్నారు. తూర్పు జెరుషలేం రాజధానిగా పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉంటుందన్నారు. వంద రోజులకు పైగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దమనకాండలో అనేక మంది పౌరులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు చంపబడుతూ, శరణార్థులుగా, బందీలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాదులు ఇస్తున్న దన్నుతోనే ఇజ్రాయిల్ ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వైఖరి తీసుకున్నా... ప్రజల మద్దతు మాత్రం పాలస్తీనాకే ఉంటుందనీ, యుద్ధంలో గెలిచి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేటశారు.

సీపీఐకు కృతజ్ఞతలు

పాలస్తీనాకు సంఘీభావం తెలిపిన సీపీఐకు భారత్ లో పాలస్తీనా రాయబారి అద్నాన్ మహ్మద్ జబేర్ అబుల్ హయెజా కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 7న మొదలైన యుద్ధం పాలస్తీనాను చిన్నాభిన్నం చేస్తున్నదన్నారు. తీవ్రవాదుల అంతం పేరుతో ఇజ్రాయిల్ పాలస్తీనాలో మానవ హననానికి పాల్పడుతున్నదని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనాకు మద్దతుగా నిరసనలు జరుగుతున్నాయనీ, ఆహార పదార్థాల సహకారం అందుతున్నదని చెప్పారు. పాలస్తీనీయులు సొంత భూమిలోనే ఉండేలా వారి హక్కులు సాధించుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలను అందించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సదస్సులో కార్యదర్శులు పల్లబ్ సేన్ గుప్తా, డాక్టర్ కె.నారాయణ, రామకృష్ణ పాండ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, అనీ రాజా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిచ్చి తీరుతాం

- దెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ
- సచివాలయంలో సీఎంను కలిసిన డీజేహెచ్ఎస్ ప్రతినిధి బృందం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్‌లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిచ్చి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎంను దెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) అధ్యక్షులు బొల్లోజు రవి, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు డి.రామకృష్ణ, స్వామిరెడ్డి, సభ్యులు క్రాంతి తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోనూ చర్చించాలని సూచించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్న దానిపై ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన ఈ పదేండ్ల కాలంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు అంశం ఒక కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇండ్ల స్థలాల అంశాన్ని చేర్చాలని ఎన్నికల సమయంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. డీజేహెచ్ఎస్ విన్నపాన్ని మన్నించి మేనిఫెస్టోలో పొందుపర్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసే విశాల హృదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉందని విశ్వాసం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేవలం తెలంగాణ ప్రాంత జర్నలిస్టులతో ఏర్పాటైన ఏకైక సొసైటీ 'దెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్)' అని సీఎంకు విన్నవించారు. ఈ సొసైటీలో ఐదు వందల మందికి పైబడి సభ్యులున్నారన్నారు. వీరంతా వివిధ పత్రికలు, న్యూస్ ఛానెళ్లలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్, సబ్ ఎడిటర్ నుంచి బ్యూరో చీఫ్‌లు, న్యూస్ ఎడిటర్, అసిస్టెంట్ ఎడిటర్ ఆపై స్థాయిలో హైదరాబాద్ కేంద్రంగా దశాబ్దాలుగా పనిచేస్తున్నారని సీఎంకు ఇచ్చిన వినతిపత్రంలో వివరించారు. డీజేహెచ్ఎస్‌లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న అందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని సీఎంకు విన్నవించారు.



ఆవేశంతో వెళ్లారు..నమ్మకంతో రండి!



హస్తాన్ని వీడిన నేతలకు కాంగ్రెస్ పిలుపు

- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ఫోకస్
- ఆసక్తి చూపుతున్న నేతలు

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొంత మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలిగి సొంత పార్టీని వీడారు. అటువంటి నేతలకు పార్టీ అధిష్టానం బంపర్ ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లోపార్టీ టిక్కెట్ దక్కలేదనో, తన కంటే జూనియర్ నాయకుడికి టిక్కెట్ ఇచ్చారనో, పార్టీకి సంబంధం లేని వారిని పిలిచి బీఫామ్ అందజేశారనో, పార్టీ తమను గుర్తించలేదనో, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని నమ్ముకుంటే మోసం చేశారనో...ఇలా రకరకాల కారణాలతో కొందరు హస్తాన్ని వీడి...కారెక్కిన సంగతి తెలిసిందే.

అయితే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో వారు తమ రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నట్టు చెబుతున్నారు. పార్టీకి దూరమైన నేతలు కాంగ్రెస్ పార్టీలో తమతో కలిసి పని చేసిన మిత్రులతోనూ ఈ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో పదేండ్లపాటు ప్రతిపక్షంలో ఉండి కూడా కష్టనష్టాలకోర్చి పార్టీ జెండా మోశారు. ఈనేపథ్యంలో క్షణికావేశంలో పార్టీని వీడిన ఆ నేతలంతా ఇప్పుడు తీవ్రంగా కలత చెందుతున్న విషయం పార్టీ పెద్దల దృష్టికి వచ్చినట్టు తెలిసింది. అందుకే టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశంలోనే పార్టీని వీడిన సీనియర్ నాయకుల అంశం చర్చకు వచ్చినట్టు తెలిసింది. హస్తాన్ని వీడిన నేతలు ఎలాంటి షరతులు పెట్టకుండా పార్టీపై, ప్రభుత్వంపై నమ్మకంతో తిరిగి సొంత గూటికి చేరాలని కోరాలని, వారిని చేర్చుకోవాలని పార్టీ సూత్రప్రాయంగా అంగీకరించినట్టు సమాచారం. ఆమేరకు 'ఆవేదనతో పార్టీని వీడారు...ఇప్పుడు పార్టీపై నమ్మకంతో తిరిగి రావాలి' అని కాంగ్రెస్ పిలుపునిస్తోంది. అటువంటి నేతల్లో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధన్‌రెడ్డి, పార్టీ నేతలు నగేష్ ముదిరాజ్, మానవతారాయ్, చెరుకు సుధాకర్, నందికంటి శ్రీధర్, జిట్టా బాలకృష్ణారెడ్డి, ఇందిరాశోభన్, ఎర్రశేఖర్, పి. విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, సోహెల్, విజయ్‌కుమార్, కత్తి కార్తీక, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, విజయ్ చౌహాన్‌తోపాటు ఆయా జిల్లాల నుంచి కూడా అనేకులు పార్టీని వీడారు. అయితే రానున్న పార్లమెంటు ఎన్నికలను సీరియస్‌గా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి... తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా అన్ని వర్గాలను భాగస్వాములను చేసేలా వ్యూహరచన చేస్తున్నట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. అందులో భాగంగా పార్టీని వీడిన నేతలు తిరిగొస్తే ఎన్నికల్లో దాని ప్రభావం పడుతుందనేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తున్నది. పార్టీని వీడిన వారు కూడా అత్యధిక మంది కారు దిగి...చేయిందుకునేందుకు ప్రయత్నిస్తు న్నట్టు పార్టీవర్గాలు చెబుతున్నాయి.

పార్టీని వీడిన నేతలే కాకుండా చాలా మంది కొత్త నాయకులు, వ్యాపార వేత్తలు కూడా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. తాజాగా వీవీసీ గ్రూప్ అధినేత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ గడాల శ్రీనివాసరావు కూడా ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం చర్చనీయాంశమవుతున్నది. విద్యావేత్త, ప్రొఫెసర్ విద్యా స్రవంతి కూడా కాంగ్రెస్‌లోచేరిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో కాంగ్రెస్ చాపకింద నీరులా పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఆయా నియోజక వర్గాలకు మంత్రులను ఇన్‌చార్జిలుగా నియమించడం తోపాటు శుక్రవారం ఇంద్రవెల్లిల్లో ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసభ ఇంద్రవెల్లి సభ నిర్వహించడం...ఆ తర్వాత వారానికి ఐదు రోజులు ప్రజల్లో ఉంటానంటూ ప్రకటించడం ఎన్నికల కోసమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

వివేకానంద నగర్ బస్తీవాసులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి దశరథ్



నవతెలంగాణ–ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకనంద నగర్ బస్తీ వాసులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని గాంధీనగర్ డివిజన్‌లో ఇటీవల అక్రమంగా కూల్చేసిన ఇండ్లకు నిరసనగా వివేకానంద నగర్ బస్తీవాసులు చేస్తున్న నిరాహార దీక్షలో ఆయన పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ.. పేదల ఇండ్లను కూల్చివేస్తే ఎవరూ అడ్డుకోరనే అహంకార ధోరణితో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల ఇండ్లను కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంటనే వివేకనంద నగర్ బస్తీవాసులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకూ మద్దతుగా పోరాటాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.

మేడారంకు భారీగా తరలిన సందర్శకులు

- కిటకిటలాడుతున్న గద్దెలు
- జంపన్నవాగు వద్ద ముందస్తు మొక్కులు

నవతెలంగాణ –తాడ్వాయి

ఆదివారం సెలవు దినం కావడంతో మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలొచ్చారు. దాంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి. కుటుంబ సమేతంగా వాహనాలు, బస్సుల్లో మేడారానికి తరలిరావడంతో నిండు జాతరను తలపించింది. జంపన్న వాగువద్ద తలనీలాలు సమర్పించుకొని, వాగులో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, జార్ఖండ్, మధ్యప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలొస్తున్నారు. దాంతో మేడారం గద్దెల ప్రాంగణం కిటకిటలాడింది. రద్దీ వల్ల గద్దెల ప్రాంతం లోపలికి ప్రవేశాన్ని నిలిపివేయడంతో బయటినుంచే మొక్కులు చెల్లించుకుంటున్నారు. తాడ్వాయి నుంచి మేడారం జాతరకు వెళ్లే వాహనాలు రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. అలాగే వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్, హైదరాబాద్ అస్సెట్ సెషన్ జడ్జి మాధవి, తదితర ప్రముఖులు వనదేవతలను దర్శించుకున్నారు.

పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు రానా రమేష్, యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన భోజారావు, ఎండోమెంట్ అధికారులు స్వాగతం పలికి మొక్కులు చెల్లించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూజారులు, మేడారం అభ్యుదయ యువజన సంఘం నాయకులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయికెళ్తాం.. పార్టీని బలోపేతం చేసుకుంటాం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండెల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊరిలోనూ బూత్‌స్థాయికెళ్తామనీ, పార్టీని బలోపేతం చేసుకుంటామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండెల లక్ష్మీనారాయణ చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల ఐదో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు రాష్ట్రంలోని 35 వేల పోలింగ్ బూత్‌లలోని ప్రతి ఇంటికీ తమ పార్టీనాయకులు వెళ్తారని చెప్పారు. 24 గంటల పాటు గ్రామంలోనే ఉండి, కార్యకర్తలతో ముచ్చటిస్తామని చెప్పారు. అన్ని సామాజిక తరగతుల పెద్దలను, గ్రామాన్ని ప్రభావితం చేసే నాయకులను కలిసి మోడీ సర్కారు దేశం కోసం చేస్తున్న కృషిని, పథకాల వల్ల ప్రతి ఒక్కరూ పొందుతున్న లబ్ధి గురించి వివరిస్తామని అన్నారు. దేశంలో 51 శాతం ఓట్లు సాధించడమే లక్ష్యంగా తమ పర్యటనలుంటాయని చెప్పారు. బూత్‌కి వెళ్లే కార్యకర్తలు మొదటి విడతలో 24 గంటలు ఉంటారనీ, ఇదే నెలలో మరోసారి 12 గంటలు, మార్చిలో ఆరుగంటలు ఉంటారని తెలిపారు.



మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజక వర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

7

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ - చైతన్యపురి

పేదల ఆకలి తీర్చేందుకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం అన్నదానం చేస్తున్నా మని ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. ఇందులో భాగంగా ఓ ఆస్పత్రి వద్ద అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గాంధీ మిర్యాల, సినీ నటుడు విజయభాస్కర్, కోర్డినేటర్ ప్రకాష్ యాదవ్, శివ చైతన్య, శివ నేత, బిటీ నాయుడు, నితిన్, విష్ణువర్దన్, నరేంద్ర వర్మ, జయంత్ వర్మ, సరిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిన ఆటో ట్రాలీ డ్రైవర్లు



నవతెలంగాణ- నాగోల్

బీఎంఎస్ సంఘానికి చెందిన 10 మంది ఆటో ట్రాలీ డ్రైవర్లు ఆదివారం ఏఐటీయూసీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్‌లో చేరారు. తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.చందులు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగోల్ భారత్ పెట్రోల్ బంక్ పక్కన గల ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు పెద్ద సంఖ్యలో ఏఐటీయూసీలోకి వస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం కేవలం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేయడం జరుగుతుందని, ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.చందు, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫైమీద, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాగోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, సేవియా నాయక్, ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, పాషా, సహదా బేగం, ఆరెకంటి రాములు, కొమ్ము రాములు, వెంకటేష్ రాయుడు, ప్రమీల, మున్నా, నాగరాజు, స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు బి.నాగేష్, కార్యదర్శి సంపత్ కుమార్, ప్రభాకర్, 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ - చైతన్యపురి

ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్నగర్ లేబర్ అడ్డా వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక యూనియన్ కోశాధికారి జి.చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సరూర్‌నగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సరూర్‌నగర్ సర్కిల్ ప్రాంతంలోని ప్రధానమైన భవన నిర్మాణ కార్మికుల 5 అడ్డాలు ఉన్నాయన్నారు. ఆ అడ్డాల మీద కార్మికులకు ఎలాంటి వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఐదు రూపాయల భోజన సౌకర్యాలు కల్పించాని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. ఈ నెల 16న జరగబోయే దేశవాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సంతకాల సేకరణలో సరూర్‌నగర్ భవన నిర్మాణ కార్మిక లేబర్ అడ్డా గౌరవ అధ్యక్షులు పి.శోభన్ బాబు, అంజయ్య, పోలయ్య, బి.సైదులు, భారతమ్మ వెంకన్న పాల్గొన్నారు.



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



• కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా

నవతెలంగాణ - చైతన్యపురి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వాసవి కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా అన్నారు. వాసవి కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనంలో ఓ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు నడకతో పాటు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు.

చిన్న వయసులోనే చాలామంది అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రి సిఓఓ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది వివిధ పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దామోదర్, ప్రధాన కార్యదర్శి రామ కిషన్, లక్ష్మయ్య, అంజయ్య, చిలుక ఉపేందర్ రెడ్డి, సుభాకర్, కృష్ణమూర్తి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి బస్తి చలో అభియాన్



నవతెలంగాణ-హయత్ నగర్

బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్‌లోని జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 8 వరకు రంగారెడ్డి అర్బన్ జిల్లాలో జాతీయ నాయకుడి నుండి పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్త వరకు బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో విధిగా తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లో పాల్గొన్నాలని సూచించారు. ప్రతి బూత్‌ను బలోపేతం చేస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏండ్లలో చేసిన అభివృద్ధి పనులపై అన్ని వర్గాల ప్రజలను కలిసి వివరించాలన్నారు. కర పత్రంలో పేర్కొన్న విధంగా 18 అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బస్తి చలో కన్వీనర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రుద్రారపు శంకర్0, బొగ్గుల మాధవ రెడ్డి పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి చేస్తా

• కార్పొరేటర్ సుజాత నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ అన్నారు. అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్‌రెడ్డిలు కాలనీవాసులతో కలిసి ఆదివారం కార్పొరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-తుర్కయంజాల్

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ, రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లార్డ్స్ హై స్కూల్ తుర్కయంజాల్ నందు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఇ.గాలయ్య, వెంకటప్ప, నాగేంద్రం, గణేష్, రాములయ్య, జె.వి.వి.నాయకులు సాయిబాబు, సుధాకరరెడ్డి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి, పరీక్షను ప్రారంభించారు. తర్వాత జె.వి.వి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన డా. రాజేశ్వరరావు సైంటిస్టు డిఆర్‌డిఎల్, జగన్మోహన్ రావులు మాట్లాడారు. ఈ పరీక్షకు జిల్లాలోని 30 పాఠశాలల నుండి 100మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. 8,9,10వ తరగతుల నుండి ఒక్కొక్కరుగా ముగ్గురు కలసి ఒక టీంగా ఏర్పడ్డారన్నారు. మన నిత్య జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం శాస్త్ర విజ్ఞానం ద్వారానే లభిస్తుందన్నారు. అందు వలన ప్రతీ విద్యార్థి శాస్త్రీయ అవగాహన పెంచుకొని, శాస్త్రీయ దృక్పథంతో మెలగాలని కోరారు. జడ్పీహెచ్ఎస్ ఇర్విన్ భరత్, జునాద్, అఫాన్, జడ్పీహెచ్ఎస్ కొత్తూరు నుండి అభిషేక్, ఆర్యన్, ఆకాష్, ప్రైవేట్ స్కూల్ నుండి బ్రిలియంట్ గ్లామర్ హై స్కూల్, షాద్నగర్ అరవింద్, శ్రీ చరణ్, జశ్వంత్‌లు గెలుపొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కార్యదర్శులు రాములయ్య, కురుమయ్య, నర్సిములు, ఉపాధ్యాయులు మహేష్, భార్గవి, గణేష్, శ్రీనివాసులు, యాదయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నో ఎంట్రీ సమయాన్ని ఉపసంహరించుకోవాలి



• ట్రాక్టర్స్ యూనియన్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హయత్ నగర్

రోడ్లపై ట్రాక్టర్స్‌కు నగర పోలీసులు విధించిన నో ఎంట్రీ సమయాన్ని ఉపసంహరించుకోవాలని ఎల్బీనగర్ ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు శివరాత్రి మహేష్ నగర పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మన్సూరాబాద్ వద్ద ఉన్న జింకల పార్క్ ఎదురుగా ట్రాక్టర్స్ యూనియన్ ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ఎలాంటి షరతులు లేకుండా రోడ్లపైకి ట్రాక్టర్స్‌ను అనుమతించాలన్నారు. భారీ వాహనాల బరువు 30టన్నులు ఉండగా, ట్రాక్టర్స్ బరువు మాత్రం 4.5టన్నుల బరువు ఉంటుందన్నారు. భారీ వాహనాల నుండి ట్రాక్టర్స్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ట్రాక్టర్స్ జీహెచ్ఎంసీ మాన్సున్, ఎమర్జెన్సీ, బీటీ రోడ్ వర్క్స్, ఐఆర్‌టీ లాంటి మొదలగు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ట్రాక్టర్స్‌ను పగలు సమయాల్లో ట్రాఫిక్ పోలీసులు రోడ్లపైకి అనుమతించాలని తీర్మానించారు. ఆయన వెంట గోల్కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ యువకులు

నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయితో ఉన్న నలుగురు యువకులను ఎస్ఓటీ పోలీసులు ఈనెల 3న అదుపులోకి తీసుకుని ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఆదివారం ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద అనుమానస్పదంగా నలుగురు యువకులు కనిపించారు. నల్గొండ జిల్లా కనగల్‌కు చెందిన గజ్జి సాయి శ్రీకాంత్, పాతకాలనీ మన్సూరాబాద్‌కు చెందిన తుడుం ధనుంజయ్, మీర్‌పేటకు చెందిన అడ్లగట్ల హర్షన్ ఇతని స్వస్థలం జగిత్యాల. మీర్‌పేటలో నివాసం ఉంటున్న లింగేశ్వర మల్లికార్జున్ ఇతని స్వస్థలం కల్వకుర్తి. వారితో పాటుగా అఖిల్, శివలు కలిసి గంజాయి కల్గి ఉన్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వారి వద్ద నుండి 1300గ్రాముల గంజాయి, 2సెల్ ఫోన్, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత వారిని రిమాండ్‌కు తరలించారు. అఖిల్, శివలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ కండక్టర్‌ను దూషించిన కేసులో యువతి అరెస్ట్

నవతెలంగాణ - హయత్‌నగర్

గత నెల 25న ఆర్టీసీ కండక్టర్‌ను ఓ ప్రయాణికురాలు అయిన యువతి దూషించిన విషయం తెలిసిందే. ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆదేశాల మేరకు హాయత్ నగర్1 డిపో మేనేజర్ విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేస నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆదివారం నిందితురాలు అయిన అంబర్‌పేటకు చెందిన సయ్యద్ సమీనాను అరెస్ట్ చేసి రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరిచారు. ఆమెకు 14రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. ఎల్బీనగర్ పోలీసులకు ఆర్టీసీ ఎండీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



• ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ - నాగోల్

ఆర్యవైశ్యులందరూ వ్యాపారాలతో పాటు రాజకీయపరంగా కూడా ఎదగాలని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, అంతర్జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వైశ్య హాస్టల్లో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ కల్చరల్ కమిటీ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా వందనపు శైలేష్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా ఐవీఎఫ్ చైర్మన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్తతో కలిసి ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నూతన కల్చరల్ కమిటీ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా వందనపు శైలేష్ గుప్త, కో చైర్ పర్సన్ లు గోగుల అనురాధ, కృష్ణవేణి స్వాతి, బాల భద్రుని సుష్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుండా శ్రీనివాస్, వీరేశం ఎల్లంకి, కటకం భాస్కర్, శివకుమార్, గోగుల గోవిందు గుప్తా, బాల భద్ర వెంకట్రాజు, పోకల అనిల్ తెలంగాణ రాష్ట్రం నూతన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసినట్టు తెలిపారు. అనంతరం ఐవీఎఫ్ చైర్మన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ తెలంగాణ 33 జిల్లాల్లో పేద వైశ్యులకు చదువుకోవడానికి, ఆర్థికంగా ఎదగడానికి ఐవీఎఫ్ ముందుందని అన్నారు. ముషీరాబాద్ వైశ్య హాస్టల్లో పేద వైశ్య స్టూడెంట్స్ కోసం చదువులో మెరిట్ స్టూడెంట్స్ కోసం ఫ్రీ అకామిడేషన్ ఫ్రీ ఫుడ్‌తో జాయిన్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో 20 దేశాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రిలిమినరీ పాస్ అయి, ఐఏఎస్ చదువుతున్న పేద ఆర్యవైశ్యు లకు ఇప్పటికే 35మంది కి ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ పబ్బ చంద్ర శేఖర్, రాష్ట్ర నాయకులు ముస్త్యాల సత్యనారాయణ, కోడిప్యాక నారాయణ, గౌరీ శెట్టి చంద్రయ్య, కటకం శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ కట్ట రవికుమార్, తెలంగాణ స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ రొంపల్లి సంతోష్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్, తెలంగాణ స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొల్పూరి నరేష్ గుప్త, హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఊట్కూరి శ్రీనివాస్ గుప్తా, గజ్వేల్ యూత్ ప్రెసిడెంట్ ఎన్‌సి సంతోష్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ -తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్ని జిల్లాల అధ్యక్షులు, అన్ని విభాగాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి'



నవతెలంగాణ - సంతోష్ నగర్

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు రాజేష్ నాయక్, నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం చంపాపేట్, కర్మన్ ఘాట్, బడంగ్ పేట్, జిల్లెలగూడ, నాదర్గుల్ పలు ప్రాంతంలో నివసిస్తున్న బంజారా నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్రప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ప్రజ్ఞశాలి గోర్ బంజారా ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు, విముక్తి కోసం కంకణం కట్టుకున్న మహారాజ్ అని కొనియాడారు. మహారాజ్ ఆలయం నిర్మాణం చేపడతామని, బంజారా జాతి ఐక్యత వర్ధిల్లాలని బోనసాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాములాల్ నాయక్, బన్సీలాల్ నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, శివలాల్ నాయక్, మోతిలాల్ నాయక్, నాగేష్ నాయక్, తులసి రామ్ నాయక్, శ్రీకాంత్, భాష నాయక్, రవితేజ నాయక్, పెద్దలు అభిమానులు నాయకులు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్ తదితరులు పాల్గొన్నారు

చర్చా గోష్ఠిలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గ్రీన్ రిచ్, రాఘవేంద్ర కాలనీలలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డిలతో కలసి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి కాలనీలలో పర్యటించి కాలనీవాసులతో ఆదివారం చర్చా గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి దేశంలో రామ రాజ్య స్థాపన కోసం ఎంతో కృషి చేస్తున్నారని, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గ్రాం చలో బస్తీ చలో కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్యా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రవీందర్



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ పరిధిలో ఉన్న ఆదిత్యా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా పుట్టగల్ల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆదిత్యా నగర్ కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్లో కాలనీ వాసులు పుట్టగల్ల రవీందర్ అధ్యక్షతన కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షులుగా పుట్టగల్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రందేని శ్రీనివాస్ చౌదరి, ఉపాధ్యక్షులుగా టి.శుక్లాచారి, పి.అవినాష్, కే.సత్యంచారి, ఉప కార్యదర్శులుగా అనిల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పురుషోత్తం, జంగయ్య గౌడ్, పి.నరేష్ చారి, సాజు నాయక్, కోషాధికారులుగా ఉప్పు నూతల శ్రీనివాస్ చారి, సపావత్ రాజేంద్ర ప్రసాద్, సలహాదారులుగా టి.నర్సింలు, ఎస్. జబ్బర్‌లాల్, ఎస్.శ్రీనివాస్ గౌడ్, ఏ.రాజి రెడ్డి, కమిటీ సభ్యులుగా ఎం.మల్లేష్, కే.రామాచారి, ఎన్.రాజేష్, బి.మహేష్, ఈ. క్రిష్ణ, ఎం.నరేందర్, అర్.శేఖర్ చారిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన కాలనీవాసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
హైదరాబాద్
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

నిరాశ్రయులకు అనాధలకు ఔషధాలు, దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగర రోడ్ల పైన జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు అనాధలకు స్పై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔషధాలు దుస్తులు ఆహార సామాగ్రి పంపిణీ చేశారు. ప్రమాదాలకు గురై గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, పాల్గొన్నారు.

త్వరలో బ్యాడ్మింటన్ కోర్టు అందుబాటులోకి..

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

త్వరలోనే బ్యాడ్మింటన్ కోర్టు అందుబాటులోకి తీసుకువచ్చి క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని సీఇ కాలనీలో నిర్మిస్తున్న ఓపెన్ బ్యాడ్మింటన్ కోర్టు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. త్వరలోనే కోర్టు అందుబాటులోకి తీసుకురానున్నట్టు స్థానిక ఆటగాళ్లకు తెలియచేశారు. ఈ సందర్భంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కి సన్మానం చేశా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్, కరణ్ రావు, సతీశ్ రావు, సునీల్ రెడ్డి, జీఎస్ రావు, జ్యోతి కిరణ్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను వెంటనే బిసి-ఏలోకి చేర్చాలి

● రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చాలని అలాగే ముదిరాజ్‌లకు ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని చేపట్టామని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ అన్నారు. హనుమాన్ టెక్డిలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శివ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ కులం మాత్రం విద్య, ఉద్యోగాలలో వెనుకబడిందన్నారు. ముదిరాజులకు రిజర్వేషన్ అమలులో జరిగిన అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో తెలంగాణలో ఉన్న ముదిరాజ్ కులం అంత కాంగ్రెస్ వైపు నిలబడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అంతే కాకుండా నూతనంగా ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వంలో ముదిరాజు లకు నామినేటెడ్ పదవులను, చైర్మెన్ పదవులను ఇవ్వాలని, అలాగే తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతినీ, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్ ముదిరాజ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మం ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ సురేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు సాయి కిరణ్ ముదిరాజ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం సైదులు ముదిరాజ్, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ పూల వెంకటేష్ ముదిరాజ్ సంగపు గిరి ముదిరాజ్ ప్రేమలత ముదిరాజ్, సాయి కిరణ్ ముదిరాజ్, భాను ముదిరాజ్, గౌతమ్ ముదిరాజ్, ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర మహిళా నాయకురాలు రమాదేవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసీకి ఒక లోక్‌సభ టికెట్ కేటాయించండి

● ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ విజ్ఞప్తి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఐఎన్‌టీయుసీకీ ఒక టికెట్ కేటాయించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకు ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్న గుంజ శ్రీనివాస్ మల్కాజ్‌గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకి దరఖాస్తు చేశారు. నాంపల్లి గాంధీ భవన్‌లో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్‌ను కలసి గుంజ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో ఐఎన్‌టీయుసీ నాయకుల సేవలను కాంగ్రెస్ అధిష్టానం ఎప్పుడూ విస్మరిస్తోందని, అందుకే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయుసీకు ఒక టికెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని మొత్తం అన్ని లోక్‌సభ నియోజకవర్గాలలో ఐఎన్‌టీయుసీ బలంగా ఉందని, కాంగ్రెస్‌కు ఓట్లను సమీకరించగల శక్తి ఐఎన్‌టీయుసీ ఉందని తెలిపారు. మల్కాజ్‌గిరి లోకసభ నియోజకవర్గంలో దాదాపు రెండు లక్షల వడ్డెర సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఉన్నారని, కార్మికవర్గం నుండి కూడా అధిక ఓటర్లు ఉన్నారని, స్వతగా కార్మిక నేతను, వడ్డెర సామాజికవర్గానికి చెందిన తనకు మల్కాజ్‌గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే తప్పకుండ విజయం దక్కుతుందని గుంజ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రేణుక, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, నాయకులూ బాలరాజ్ గౌడ్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

'విశ్వ విద్యాలయాల్లో వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్ పోస్టుల భర్తీలో మాదిగలకు అవకాశం కల్పించాలి'

● బంధు సొసైటీ అధ్యక్షులు పి.వీరస్వామి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోని పది విశ్వ విద్యాలయాల్లో వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్ తదితర పోస్టుల భర్తీలలో మాదిగలకు జనాభా ప్రతిపాదికన తగిన న్యాయం చేయాలని బంధు సొసైటీ అధ్యక్షులు పి.వీరస్వామి రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పి.వీరస్వామి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు తీరని అన్యాయం చేసిందని, చివరికి మంత్రి వర్గంలో కూడా ప్రాతినిధ్యం కల్పించకుండా అన్యాయం చేసిందని, మాదిగల పట్ల గత కేసీఆర్ ప్రభుత్వం తీవ్రమైన వ్యతిరేకతను చూపించిందని ఆరోపించారు. ముఖ్యంగా ఉస్మానియా విశ్వ విద్యాలయానికి వైస్-చాన్సలర్స్, రిజిస్ట్రార్లుగా మాదిగలను నియమించాలని కోరారు. డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌ను కూడా నియమించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆకర్షించడానికి మాదిగ జనాభా ప్రకారం వారికి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ప్రొఫెసర్ డా.వి.నతానియల్, గ్యార శ్రీనివాస్, వి.నరసింహ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరగాలి

● హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ-ముషీరాబాద్



న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు వెంటనే న్యాయం జరగాలని తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు ఆకాంక్షించారు. కందుకూరు మండలం ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎండి మక్బూల్ జానీనీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమ స్యల పరిష్కారంలో పోలీసు సిబ్బంది నిరంతరం అలుపెరగకుండా కృషి చేస్తున్నా రన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగినప్పుడే న్యాయవ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు.

దివ్యాంగులకు నారాయణ సేవలు అభినందనీయం

● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉదయ్‌పూర్‌లోని నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ కింగ్ కోఠిలోని ఈడెన్ గార్డెన్‌లో ఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిపర్ కొలత శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల విభాగంలో నారాయణ్ సేవా సంస్థాన్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రమాదాలు లేదా అనారోగ్యం కారణంగా వికలాంగులుగా మారిన ఈ శిబిరంలోని వికలాంగులను కలవడం తీవ్రంగా కదిలించిందన్నారు. ఈ వికలాంగులకు సహాయం చేయడం, వారిని స్వావలంబనగా మార్చడం ఒక అద్భుతమైన సేవ అన్నారు. ఈ శిబిరం సంస్థాన్ డైరెక్టర్, ట్రస్టీ, దేవేంద్ర చౌబిసా, ప్రభాకర్ తెలంగాణ డిప్యూటీ సీఎం భార్య నందిని మల్లులకు మేవారి సంప్రదాయంలో తలపాగా, దుపట్టా శాలువాతో స్వాగతం పలికారు. మాజీ రాష్ట్రపతి ఉత్తమ్ దమరాణి స్వాగతోపన్యాసం చేశారు. హైదరాబాద్‌శాఖ కోఆర్డినేటర్ అల్కా చౌదరి ఇప్పటి వరకు బ్రాంచ్ సేవలపై వివరాలు అందించారు. నారాయణ్ సేవ యొక్క 39 సంవత్సరాల సేవ, భవిష్యత్తు దార్శనికత గురించిన సమాచారాన్ని సంస్థాన్, ఆవు సేవా వాలంటీర్ యొక్క పోషకుడు జస్మత్ భాయ్ పటేల్, హైదరాబాద్ శాఖ సలహాదారు, సామాజిక కార్యకర్త రిద్ధేష్ జాగీర్దార్, ఆశ్రమ ఇన్‌చార్జి మహేంద్ర సింగ్ శిబిరంలో 100 మందికి పైగా స్థానిక సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఈ వికలాంగుల సేవా శిబిరాన్ని నిర్వహించినందుకు సంస్థాన్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కైలాష్ 'మానవ్' జాతీయ అవార్డు గ్రహీత అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థాన్ పీఆర్ ఓ భగవాన్ ప్రసాద్. శిబిరంలో దాదాపు 1500 మంది వికలాంగుల నమోదు కార్యక్రమం జరిగింది. వీరిలో 150 మంది రోగులను ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా, 850 మందిని కృత్రిమ అవయవాల కోసం కాలి పర్ల కోసం కొలుస్తారు. ఎంపిక చేయబడిన వ్యక్తు లందరూ దాదాపు రెండు నెలల్లో అధిక-నాణ్యత మాడ్యులర్ కృత్రిమ అవయవాలను అందుకుంటారు. క్యాంపు కో-ఆర్డినేటర్ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ట్రస్ట్ ఉచితంగా భోజనాన్ని అందించిందని, ప్రజలు 350 కిలోమీటర్లకు పైగా చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు సాంకేతిక బృందంతో సహా 35 మంది సభ్యులు సేవలంది ంచారని సంస్థాన్ ట్రస్టీ, డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా కృతజ్ఞతలు తెలుపుతూ పేర్కొన్నారు. శిబిరం ఇన్‌చార్జి హరిప్రసాద్ లడ్డా, రిలేషన్ షిప్ ఇన్‌ఛార్జ్ రాకేష్ శర్మ కన్వీనర్ ఐశ్వరీ త్రివేది కీలక పాత్రలు పోషించారు. రాజమాత ఫౌండేషన్, శశి గాంధీ, గుజరాత్ భగానీ ఏపీసీపి కాలేజీ స్టూడెంట్స్ గ్రూప్ స్వచ్ఛంద గా పనిచేశారు.

పేద, శ్రామిక ప్రజల ఆరాధ్యుడు మఖ్దూం మొహియుద్దీన్

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్



నవతెలంగాణ-ముషీరాబాద్

హద్దులు దాటి కీర్తిని సంపాదించినా గొప్ప కవి, నాయకుడు, పేద, శ్రామిక ప్రజల ఆరాధ్యుడు మఖ్దూం మొహియుద్దీన్ అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కవి, కమ్యూనిస్ట్ నేత మఖ్దూం మొహియుద్దీన్ 116వ జయంతి సందర్భంగా హైదరాబాద్, ట్యాంక్ బండ్, మఖ్దూం మొహియుద్దీన్ విగ్రహానికి వి.ఎస్. బోస్‌తోపాటు సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వి.ఎస్. బోస్ మాట్లాడుతూ రైతాంగం చేపట్టిన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతరేకంగా జరిగిన పోరాటంలో తుపాకీ చేత పట్టి ఉద్యమించిన గొప్ప కమ్యూనిస్ట్ యోధుడన్నారు. ఎస్. ఛాయాదేవి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఒక గొంతుక, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్యం యొక్క విజేత మఖ్దూం మొహియుద్దీన్ అని కొని యాడారు. విప్లవ కవి, కమ్యూనిస్టు అగ్రనాయకుడు మఖ్దూం మొహియుద్దీన్ ఆశయ సాధనకై నేటి యువత కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, పడాల నళిని, నేతలు ఆరుట్ల రాజ్ కుమార్, చెట్టుకింది శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వేదాచలం గొప్ప విద్యావేత్త..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి, విద్యార్థులకు గొప్ప మార్గదర్శకాలను చూపించి, వారి ఉజ్వల భవిష్యతుకు పునాదులు వేసిన గొప్ప విద్యావేత్త డాక్టర్ ఎన్‌టి వేదాచలం అని ప్రగతి మహా విద్యాలయ కళాశాల పూర్వ విద్యార్థులు ప్రకాష్ కుమార్ గుప్తా, బంగారు సుధీర్ కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ విజయనిర్మల, జర్నలిస్ట్ జి.రమేష్ అన్నారు. ఆదివారం హనుమాన్ టేక్డీలోని ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ప్రొఫెసర్ ఎన్‌టి వేదాచలం సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రొఫెసర్ వేదాచలం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాష్ కుమార్ గుప్తా, బంగారు సుధీర్ కుమార్, గడ్డం శ్రీనివాసయాదవ్, జి రమేష్లు మాట్లాడుతూ ప్రగతి మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ వేదాచలం విద్యార్థులతో మమేకమై వారు ఎంచుకున్న గమ్యాన్ని సాధించేందుకు ఎంతగానో ప్రోత్సహించే వారని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల పూర్వ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'నాంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి'

● డీబీపీ జాతీయ ఉపాధ్యక్షులు సి.యాదగిరిపై ఆర్పీఎఫ్ పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

● దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వద్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ ఉపాధ్యక్షులు, బాధితుడు సి.యాదగిరిపై దాడి చేసిన నాంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వద్లమూరి కృష్ణ స్వరూప్ రైల్వే డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులను, నాంపల్లి రైల్వేస్టేషన్ మాస్టర్‌లను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు సి.యాదగిరితో కలిసి ఆయన మాట్లాడుతూ బాధితుడు ఎఫ్‌సీఐ రిటైర్డ్ ఆఫీసర్, సీనియర్ సీటీజన్, తమ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సీ.యాదగిరి శనివారం సాయంత్రం సమయంలో తన స్కూటర్‌ను నాంపల్లి రైల్వే స్టేషన్ పార్కింగ్ స్థలంలో పార్క్ చేస్తుండగా అక్కడి ఆర్పీఎఫ్ కాని స్టేబుల్ వచ్చి దౌర్జన్యంగా కాలర్ పట్టుకుని సి. యాదగిరిపై దాడి చేసి, తీవ్ర పదజాలంతో బూతులు తిడుతూ ఆయనను అగౌర పరచడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడికి బాధ్యులైన ఆర్పీఎఫ్ కాని స్టేబుల్ పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాడి చేసిన ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌పై రైల్వేశాఖ ఉన్నతాధికారులు, ఆర్పీఎఫ్ పోలీస్ ఉన్నతా ధికారులు, నాంపల్లి స్టేషన్ మాస్టర్ వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లి రైల్వే స్టేషన్, సికింద్రాబాద్ రైల్వే ఉన్నతాధికారుల కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించారు. పౌర సమాజం సీనియర్ సిటిజన్ల పట్ల ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా ఉండాలని సూచించారు. రైల్వేస్టేషన్ల వద్ద అక్రమంగా అధిక మొత్తంలో పార్కింగ్ రుసుములు వసూలు చేస్తూ సామాన్య ప్రయా ణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆం పించారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశాం^ు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క దేవేందర్‌రావు, సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల వలయాలుగా ప్రభుత్వ పాఠశాలలు'

● ఏఐడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోద్రమోని భానుప్రసాద్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సమస్యల వలయాలుగా మిగిలిపోయాయని అఖిల భారత డెమోక్రసీ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐడీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బోద్రమోని భానుప్రసాద్ ఆరోపించారు. ఆదివారం నారాయణగూడలోని ఏఐడీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్‌లు, ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా తయారయ్యాయని, కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆరోపించారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం, మన గ్రామం మనబడి పేరుతో ప్రారంభించిన పాఠశాలల అదనపు గదుల నిర్మాణ పనులను మధ్యలో ఆపివేయడం వల్ల విద్యార్థుల క్లాసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, కావున వెంటనే ఆగిపోయిన నిర్మాణాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరారు. సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.పి.ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం ఆధ్వర్యంలో ఏఐడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి 12 మంది విద్యార్థులతో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎర్ర రాజేష్, రాష్ట్ర అధ్యక్షుడిగా బోద్రమోని భానుప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎం. శిల్ప, సహాయ కార్యదర్శిగా వరుణ్, ఉపాధ్యక్షులుగా దివ్య, సాయి, కోశాధికారిగా కావ్య, సలహాదారులుగా ఈశ్వర్, కమిటీ సభ్యులుగా శ్రీకాంత్, ప్రదీప్ లతో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ పార్టీ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.ఝాన్సీ, ఎం.గోవింద నాయక్, ఎం.పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌కు వ్యాక్సిన్ రూపొందించి మహ్మారిని తరిమికొట్టాలి



నవతెలంగాణ-అంబర్‌పేట:

క్యాన్సర్‌కు వ్యాక్సిన్ రూపొందించి మహ్మారిని తరిమికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎక్స్‌పో గెలాక్సియా ఆధ్వర్యంలో ది గుడ్ యాక్ట్ 2024 పేరుతో హైటెక్స్‌లో కాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు, వివిధ ఎంఎన్‌సీ కంపెనీల ఐటీ ఉద్యోగులు, టెలీకామ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫెలిసిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ డాక్టర్ చిన్నం రెడ్డి, డాక్టర్ ఉషా మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తించడమే కీలమని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను నిర్మూలించడమే కాకుండా వ్యాధి బారిన పడిన వారికి ఆత్మస్థైర్యం కల్పించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్‌పై యుద్ధం ప్రకటించి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌పో గెలాక్సియా ప్రతినిధులు రేఖా ముఖర్జీ, బెంగాలీస్ ప్రతినిధి పార్థా ప్రతిమ్ మల్లిక్, రామన్, వరల్డ్ తెలుగు ఐటీ సెల్ కౌన్సి ల్ ప్రతినిధులు మాదాల సత్యనారాయణ, డిప్లొ మాటి క్ కల్బ్ డాక్టర్ ఉషా, వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడరు కల్పించాలి



● తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడరు కల్పించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఆరోగ్య మిత్రుల రాష్ట్ర స్థాయి సమావేశం బాగ్‌లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్ హాజరై మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్నామని లక్ష మందికి ఆపరేషన్ ఈ పథకంలోనే జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభినందించిందని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్నో అవార్డులు సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావడంలో మేము ఎంతో కృషి చేస్తున్నామని అటువంటి మా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య మిత్రులకు డేటా ప్రోసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని కోరారు. కనీస వేతన రూ.35వేలతో పాటు టీఏడీఏ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య మిత్రులను పిహెచ్‌సీలో నియమించాలని ఖాళీ పోస్టులు భర్తీ చేసి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో మరణిం చిన ఉద్యోగులకు 50 లక్షల ఎక్స్‌గేషియా ప్రకటించి ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు భూపాల్, కోశాధికారి కవిత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తాం

పీఆర్‌ఆర్ పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సుచరితరెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పీఆర్‌ఆర్ పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సుచరితారెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. పేదలకు అన్ని రకాల నాణ్యమైన వైద్యం అందించడం కోసం బాగ్‌లింగంపల్లిలో నెలకు రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తూ ఒక్క రూపాయి ఓపీ ఫీజుతో పేదలకు అన్ని రకాల వైద్యం అందిస్తున్నామన్నారు. దీంతో పాటు ప్రతీ నెలా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు తన తండ్రి ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సూచనల మేరకు పేదలను అన్ని విదాలుగా ఆదుకుంటూ వస్తున్నామని వివరించారు. ఆదివారం రాంనగర్ డివిజన్ హరినగర్ పైడి రాకేశ్ రెడ్డి ఫౌండేషన్, దక్షిణ భారత సేవా సమాజ్, గ్రూప్ ఆఫ్ నైన్ స్టార్ కంపెనీస్, జీజీ చరిటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులను పరిశీలించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను ఇవ్వడంతో పాటు, అన్ని రకాల రక్త పరీక్షలు చేశాడు కార్యక్రమంలో ఛారిటీ పౌండర్ గంగాధరుప్తా బీవనపల్లి రమేశ్, పెండ్యాల రవి, రావర్తి సుదర్శన్, గడ్డం నవీన్, సురేశ్, శ్రేష్టి తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక న్యాయం జరిగేటట్టుగా తీర్పు రావాలి'

● జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కులగణన అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం వేసిన కేసు తీర్పు త్వరలో రాబోతుందని, ఈ తీర్పు బీసీలకు అనుకూలంగా దేశంలో సామాజిక న్యాయం జరిగేటట్టుగా ఉండాలని ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కులగణనకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కులగణన చేసి రిజర్వేషన్లు పెంచడం సాధ్యమవుతుందని, బీహార్ లో నితీష్, తేజస్వి యాదవ్ ప్రభుత్వం నిరూపించిందని ఆయన గుర్తు చేశారు. ప్రఖ్యాత సుప్రీంకోర్టు న్యాయవాది కెఎస్. చౌహాన్ సుప్రీంకోర్టుకు వీరి తరుపున విచారణకు హాజరుకానున్నారు. సామాజిక న్యాయానికి అడ్డంకులు సృష్టించకూడదని బీసీలకు న్యాయం చేయాలని ఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ భవనంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సంఘం అధ్యక్షులు రామకృష్ణ, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఏపీ జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు సంపత్, దీపక్ తదితరులు నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

సీఐ నవీన్‌కు శుభాకాక్షలు తెలిపిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ పోలీష్ స్టేషన్ పరిధిలో సిఐగా నూతన పదవీబాధ్యతలు స్వీకరించిన పి.నవీన్ కుమార్‌ను ఆదివారం స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కలిసి శాలువాతో సన్మానించి పూల కుండీని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అనాథ, క్యాన్సర్ పేషెంట్లకు మందులు, ఆహార పదార్థాలు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ పేషెంట్లకు సఖీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందులు, దుస్తులు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లోని కేబీఆర్ పార్కు వద్ద అభాగ్యులు, అనాథలకు కూడా దస్తుల పంపిణీతోపాటు, ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ శంకర్, సభ్యులు కిరణ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్
- ఐడీపీఎల్‌లో 'నారీ ఎగ్జిబిషన్' ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళ సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుం దని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధి ఐడీపీఎల్‌లోని ఎంపిఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన"నారీ ఎగ్జిబిషన్"ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరసమైన ధరలకు వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించాలని అప్పుడే ఆ స్టాల్స్ మునగడ చెందుతాయన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించారు. నిర్వాహ కులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ కులు శృతిరెడ్డి, దుర్గారాణి, అర్చనారాణి, స్థానిక నాయ కులు బండారు వరప్రసాద్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్



- ఏఐటీయూసీ, సీఐటీయూ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని జీడిమెట్ల అమాలి కార్మికుల అడ్డా వద్ద ఏఐటీయూసీ, సీఐటీయు ఉమ్మడి యూనియన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను అనిచి వేసి ఆదాని, అంబానీ లాంటి బడా బాబులకు ప్రయోజనం చేస్తున్నారు. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు వేతనం ఇచ్చుటకు ఇష్టపడుతలేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలయినా రైతాంగ, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని మార్చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఏజెండాను ముందుకు తీసుకెళ్తుంది. నిరుద్యోగం ధర్నా పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి మరల్చడానికి చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ ధోరణలకు నిరసనగా భారత్ బంద్‌లో హమాలి పనిచేస్తున్న కార్మికులు, జీడిమెట్ల పారిశ్రామిక వాడ యందు పని చేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.స్వామి, జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ అధ్యక్షులు వి.హరినాధరావు, సీఐటీయూ నాయకులు దేవదానం, కమలాకర్, హమాలి కార్మికులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడిపై కానిస్టేబుల్ అమానుష దాడి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

హైదరాబాద్‌లోని జీడిమెట్లలో అమానుష ఘటన చోటుచేసుకుంది. సామాన్యులకు అండగా ఉండాల్సిన పోలీసే కోపంతో ఓ సాధారణ వ్యక్తిని విచక్షణారహితంగా చితకబాదాడు. ఈ ఘటన కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పీఎస్ పరిధిలో జరిగింది. జీడిమెట్ల పీఎస్‌లో కానిస్టేబు ల్‌గా విధులు నిర్వహిస్తున్న... కానిస్టేబుల్ ఓ కటింగ్ షాప్ నిర్వాహకుడిపై విచక్షణ కోల్పోయి కంటి నుంచి రక్తం వచ్చేలా దాడి చేశాడు. స్థానికులు, బాధితుడి తెలిపి న వివరాల ప్రకారం.. రోడ్డుపై జీహెచ్ఎంసీ సిబ్బంది డ్రయినేజీ పనులు చేస్తున్నారని, మట్టి పక్కన నుంచి వెళ్లండి అని కటింగ్ షాప్ నిర్వాహకుడు సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్‌కు సూచించారు. దీంతో ఆగ్రహానికి గురైన కానిస్టేబుల్, నాకు తెలియదా? నువ్వు నాకు చెప్పాలా? అంటూ... కటింగ్ షాప్ నిర్వాహకుడుపై చేయి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇద్దరు పరస్పరం వాగ్వాదానికి దిగారు. ఈ గొడవలో కానిస్టేబుల్ కటింగ్ షాప్ నిర్వాహకుడిని రక్తం వచ్చేలా కొట్టారు. తాను కానిస్టేబుల్‌నని ఏమీ చేసుకుంటావో చేసుకో అంటూ దౌర్జన్యం చేశారని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పోలీసులు కొడితే....

అరెస్టు చేసిన తర్వాత లేదా అరెస్టు చేయకముందు కానీ... ఏ సందర్భంలో గానీ, పోలీసులు ప్రజలను కొట్టే అధికారం లేదు. ఒకవేళ కొడితే పోలీస్ యాక్ట్ 1861 సెక్షన్ 29 ప్రకారం ఆ పోలీస్ అధికారికి 3 నెలల జైలు శిక్ష లేదా జరిమానాతో కూడిన శిక్ష వేయవచ్చు అని చట్టంలో ఉన్న నిబంధనలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీ నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఆకర్షణీయ పథకాలకు ఆకర్షితులై ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 23వ డివిజన్‌కు చెందిన నాయకులు మందాలపు రమేష్, గోలి శ్రీనివాసరావు, వెంకట్రావు వారి మిత్రమండలి, 22వ డివిజన్ నుంచి మురళి , వివిధ డివిజన్ నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుందని తెలిపారు. అనేకమంది ప్రజా పాలన గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

పద్మ విభూషనులకు సన్మానం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

హైటెక్ సిటీ, శిల్పకళావేదిక పద్మవిభూషణ గ్రహీతలు మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ కేంద్ర మంత్రివర్యులు వెంకయ్య నాయవుడు, మెగాస్టార్ చిరంజీవి సన్మాన కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసిన, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావించాం అన్నారు. ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అని, అవార్డు గ్రహీతలు ప్రభుత్వాన్ని అభినందించడమంటే, మన ప్రజా పాలనను అభినందించినట్లేనని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు బహుమతి ప్రభుత్వం తరపున అందిస్తామని, దీంతోపాటు ప్రతీ నెల పద్మశ్రీ అవార్డు పొందిన కవులు, కళాకారులకు రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించాం చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు మనమంతా ఏకమై ముందుకు సాగాలని హితవుపలికారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేబినెట్ మంత్రులు,రాష్ట్ర నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీఅభిమానులు,వివిధ నియోజకవర్గ బ్లాక్ ప్రెసిడెంట్స్, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థినుల ఆత్మహత్య

- ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- ప్రభుత్వం విద్యార్థినులకు చెరో రూ.20 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళల బాలపీరు డిమాండ్

నవతెలంగాణ-దుండిగల్

ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటన భువనగిరి పట్టణ పరిధిలో సాయి కృప డిగ్రీ కళాశాల ఆవ రణలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఈ ఘటన చోటు చేసు కుంది. చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలో బీచ్ హాస్టల్ ఉండి మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న కోడిభవ్య(15), గాదెవైష్ణవి (15) అనే ఇద్దరు విద్యార్థు నులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మ హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించా లని, ఇద్దరు విద్యార్థులకు చెరో రూ.20 లక్షల ఎక్స్ గ్రేషి యో ప్రకటించి ఇవ్వాలని కేవీపీ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యు లు నాగనిగళ్ళల బాలపీరు మాట్లాడుతూ విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పీఈటీ, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారన్నారు. కనీసం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేయలేదని, ఈ ఘటన వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ పై అధి కారుల దృష్టికి సైతం తీసుకెళ్లలేదని అన్నారు. కౌన్సెలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను పరామర్శిం చకపోవడం అన్యా యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుం బాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగం, చెరోరూ.20లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పీటీడబ్ల్యూఏ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫిజిక్స్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పీటీడబ్ల్యూఏ) నూతన క్యాలెండర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ అతిథి గృహంలో ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ ఎస్.శ్రీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీటీడబ్ల్యూఏ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.వరలక్ష్మి, ఎన్. జహంగీర్, సభ్యులతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్. డాక్టర్లు ఉపేందర్, శ్రీనాథ్. ఎం.ప్రసాద్, బి.రవీందర్ రెడ్డి, సురేష్ శ్రీపాద(జేఎన్టీయూ), నటరాజు(సీబీఐటీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీటీడబ్ల్యూఏ చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. అసోసియేషన్ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అతిథులందరూ హామీ ఇచ్చారని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ ఎన్.వరలక్ష్మి, ఎన్. జహంగీర్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరం



- యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, సంఘ సేవకులు, బీఆర్ఎస్ నేత జల్దా లక్ష్మీనాథ్ అన్నారు. ఐడీపీఎల్ చౌరస్తాలోని ఏ.పీ.హెచ్.బి కాలనీలో గల పరిమిత ఉమెన్, కిడ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ మహాత్మాగాంధీ సామాజిక భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది కి పైగా రోగులకు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరమిత హాస్పిటల్ ప్రతినిధి, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ డి.అవిన, డాక్టర్ శ్రావణి, స్వామీ వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు నరసింహ, కిరణ్ ఆస్పత్రి సిబ్బంది వంశీ కృష్ణ అప్పారావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



- జూనియర్ 49వ కబడ్డీ పోటీలలో ప్రతిభ

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో కాసాని కృష్ణ ముదిరాజ్ జే.ఎస్ గెహ్లాట్ కబడ్డీ అకాడెమీలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కన్వీనర్ అమీచర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కాసాని వీరేశ్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జూనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ 2023-24 బాలుర బాలికల కబడ్డీ పోటీలు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరై ఆయా రాష్ట్రాల మధ్య కబడ్డీ పోటీలను అతిథులు వీక్షించారు. విజేతలకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పారిశ్రామిక, కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కుటుంబంతో గడిపేందుకు చక్కటి వేదిక గేమ్ తీరి 'కెఫే అండ్ ప్లే జోన్'



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ తీరి' కెఫే అండ్ ప్లే జోన్‌ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రుచికరమైన భోజనంతోపాటు కుటుంబ సమేతంగా వినోదాన్ని పొందేందుకు ఒక చక్కటి వేదికగా "గేమ్ తీరి"కెఫే అండ్ ప్లే జోన్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మెన్ గంగయ్య నాయక్, స్థానిక కౌన్సిలర్ వినోద్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, నిర్వహకులు అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపుని ప్రారంభించిన డిప్యూటీ,మేయర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్‌లో వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ విత్ సపోర్ట్ ఆఫ్ విజ్ఞాన్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ విజ్ఞాన్ స్కూల్‌లో మెగా హెల్త్ క్యాంప్ బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ సేవలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో, కంటి పరీక్షలు, క్యాల్షియం టెస్ట్, దంత పరీక్షలు, పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్, విజ్ఞాన్ స్కూల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డాక్టర్ వాసిరెడ్డి , లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు రామ రావు, డాక్టర్ స్వాన్ ప్లాస్టిక్ సర్జన్, తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్న శంభీపూర్ రాజు



నవతెలంగాణ-దుండిగల్

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆదివారం కర్ణాటక రాష్ట్రం, గానుగాపూర్ లోని శ్రీ క్షేత్ర దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ దేవాలయం దర్శించు కున్న వారిలో మిద్దెల బాల్ రెడ్డి, జగన్, షామీర్పేట్ హనుమంతరావు, ఆంజనేయులు, నాగరాజు యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

ధృవీకరణ పత్రాలను అందించిన వడ్డేపల్లి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్‌లో నేను సైతం దేశం కోసం డాన్స్, సింగింగ్, కాంపిటేషన్‌లో భాగంగా కళా ఉత్సవ్ కార్యక్రమంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయనీ చిన్నారులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

గ్రూప్-4ఎగ్జామ్‌ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి

విజయ్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

గ్రూప్-4 రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని అని టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను వేరు వేరు కలిసి వినతిపత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పరీక్షలో బయోమెట్రిక్ విధానం పాటించకపో వడం, 963 ఓ ఎంఆర్ షీట్లు ఎక్కువ రావడం, షీట్ మీద ఫోటో ఐడెంటిటీ రాకపోవడం, గత టీఎస్పీఎస్సీలో జరిగిన ఎగ్జామ్స్ అన్ని పారదర్శకంగా జరగకపోవడం కారనంగా టీఎస్పీఎస్సీ బోర్డు వెంటనే రద్దుచేసి గ్రూప్ 4 పరీక్షను మళ్ళీ రీకండక్ట్ చేయాలని ఈ సందర్భంగా వినతిపత్రం కోరినట్లు తెలిపారు.

వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట

శ్రీవల్లభ వెంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అమీర్ పేటలోని డీకేరోడ్‌లో గల మున్సిపల్ గ్రౌండ్‌లో అమీర్‌పేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిం చిన అనంతరం నిర్వహకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సుబ్బారావు, నిర్వహకులు శ్రీనివాస్ గుప్త, పాల్గొన్నారు.

ఎంపీగా అవకాశం ఇవ్వండి



- ప్రొ.కోదండరామ్‌కు వినతిపత్రం అందజేసిన దయాకర్

నవతెలంగాణ-ఓయూ

ఉద్యమకారులను గుర్తించి భువనగిరి పార్లమెంట్ నుంచి పోటీకి కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ కోరారు. ఆదివారం తార్నాకలో ప్రొ.కోదండరామ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దయాకర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రావడంలో ప్రొ.కోదండరామ్ పాత్ర కీలకమని, అయన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ కేటాయిస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కోర్టులో కేసు వేసి ఆపేయడం చాలా బాధాకరమన్నారు. గద్దర్‌కు అవార్డ్ ఇవ్వడాన్ని బట్టి ఈ ప్రభుత్వం కవులను, కళాకా రులను ఏవిధంగా గుర్తిస్తుందో అర్థం చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఓయు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూలు చేసేందుకు ప్రాపర్టీ టాక్స్ డ్రైవ్



- జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మొండి బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేసేందుకు, ప్రాపర్టీ టాక్స్ డ్రైవ్ చేపట్టినట్లు జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేసేందుక స్పెషల్ టీంను ఏర్పాటు చేశామని, సకాలంలో పన్ను చెల్లించని వారిపై అపరాధ రుసును విధిస్తూ, మొండి బకాయి దారులపై చట్టపరమైన చర్య తీసుకుంటామని, వారి ఆస్తులను జప్తు చేస్తామని తెలిపారు. కొంతమంది ఇంటి పన్నులు చెల్లించకుండా గత మూడు, ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి వారు వెంటనే సకాలంలో పన్ను చెల్లించి నగర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని డిప్యూటీ కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కమల్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన కొమరయ్య



నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి క్రికెట్ టోర్నమెంట్ ఫే-4 విజేతలకు విద్యావేత్త బీజేపీ సీనియర్ నాయకుడు మల్కం కొమరయ్య ఆదివారం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మహేంద్రలోని తన కార్యాలయంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు నగదు బహుమతిని ప్రదానం చేశారు. రన్నర్స్‌కి రూ.20,000 విన్నర్స్‌కి రూ.50,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొమరయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఖేలో ఇండియా ప్రోగ్రాం ద్వారా అనేక మంది యువతని వివిధ రకాల క్రీడలో ప్రోత్సా హిస్తున్నారన్నారు కేల్ ఇండియా ద్వారా ఇప్పటివరకు 307 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌నీ అప్రూవ్ చేశా రని, దీని ద్వారా రీజనల్ ట్రైబల్ గేమ్స్‌ని కూడా ప్రోత్సహించారన్నారు. మల్కాజిగిరి లో ఉన్న యువతని క్రీడారంగంలో ప్రోత్సహించడానికి ఈ తాను క్రీడలను ప్రోత్సహించేందుకు గవర్నమెంట్‌ల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అభినవ్ సర్దార్‌కు 'ఉత్తమ నటసేవా దీప్తి బిరుదు'



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉత్తమ నట సేవా దీప్తి బిరుదు భినవ్ సర్దార్ కేతావత్‌ను వరించింది. ఈ సందర్భంగా ఆదివారం నగ రంలో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ నిర్వహించిన తెలుగు సంక్రాంతి సంగమం ఆధ్వర్యంలో ఈ బిరుదును ప్రముఖ నటుడు మురళీ మోహన్ అభినవ్ సర్దార్‌కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌కు చెం దిన నటుడు అభినవ్ సర్దార్ మాట్లాడుతూ చిన్న సినిమా, సీరియల్స్, వెబ్‌సిరీస్ అని కాకుండా వచ్చిన ప్రతీ మంచి పాత్రకు తాను న్యాయం చేసేందుకు ప్రయత్నం చేశానని, ఈ బిరుదు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్‌లో ప్రతీ ఒక్కరు గుర్తుంచుకునే విధమైన పాత్రలను పోషిస్తానన్నారు., ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్‌బి. సుధాకర్, మాజీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ గంగాధర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోనీ బోలా శంకర భక్త సమాజ్ నాగలింగేశ్వర స్వామి దేవాలయం చింతల బస్తీవాసి నియోజకవర్గ మాజీ సెక్రెటరీ రామ్మూర్తి ఆధ్వర్యంలో ఎలక్షన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మెంబర్స్ చైర్మెన్.పి.సదా నంద్, ప్రెసిడెంట్ ఈ.శ్రావణ్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ కాకిటే కార్ నాగేష్, జనరల్ సెక్రెటరీ, ఎస్విజేందర్ ముదిరాజ్ ట్రెజర్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

- నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యార్థులు శాస్త్రవేత్తలుగాఎదగాలి

- హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.కోయ వెంకటేశ్వరరావు, చొక్కాకు వెంకటరమణ, చిక్కడపల్లి సీఐ ఏ.సీతయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు కేవలం ఒకటి రెండు వృత్తి విద్యలకే పరిమితం కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చొక్కాకు వెంకట రమణ, చిక్కడపల్లి సీఐ ఏ.సీతయ్య సూచించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో చికుముకి జిల్లా స్థాయి సైన్స్ సంబరాలు చిక్కడపల్లిలోని న్యూఎరా జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సైన్స్ సంబరాలకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చొక్కాకు వెంకటరమణ, చిక్కడపల్లి సీఐ ఏ సీతయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి రాజా, మోహన, విజ్ఞాన వేదిక నగర నాయకులు లింగస్వామి మాణిక్యాలరావు విద్యా సాగర్ భీమేశ్వరసాయిరెహమాన్ చంద్రయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా శాస్త్ర వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం ఒకటి రెండు వృత్తి విద్యలకే పరిమితం కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రశ్నించే తత్వం పెంపొంది, పిల్లలు ఉన్నతంగా ఎదగాలని విద్యా ర్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు తమ అభ్యసించిన జ్ఞానాన్ని ఆచరించాలని అప్పుడే దాని విలువ పెరుగుతుందన్నారు. మూఢనమ్మకాలు లేని భారత సమాజ నిర్మాణానికి నేటి విద్యార్థులు శాస్త్రీయ వైఖరు లను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వం పెంపొం దించుకోవాలని కోరారు. చిక్కడపల్లి సీఐ ఏ.సీతయ్య మాట్లాడుతూ మన దైనందిక జీవితంలో సైన్స్ ప్రాధాన్యత ఎంతో ఉందని, సమాజంలో గూడుకట్టుకుని ఉను మూఢనమ్మకాలకి వ్యతిరేకంగా.. జేవీవీ ముమ్మర ప్రచారం చేస్తుందన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి రాజా మాట్లా డుతూ ఈ సంవత్సరం తెలంగాణ వ్యాప్తంగా.. సుమారు 5.60 లక్షల మంది హై విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబురాలలో పాల్గొన్నారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని వాటి వల్ల సమాజం చైతన్యవంతమై, ప్రజానీకానికి మేలు జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పోటీ తత్వాన్ని బాగా అలవర్చుకొని, చక్కగా చదువుకుంటూ భవిష్యత్తు సమాజంలో మంచి సైంటిస్టులుగా, చాలా



గొప్పవారుగా ఎదిగాలన్నారు. చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ, చిన్ననాటి నుండి విద్యార్థుల్లో సామాజిక స్పృహ అలవాటు చేసు కోవాలని, విజ్ఞాన శాస్త్రంపై మంచి అవగాహన పెంచుకొని జీవితంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని విద్యార్థుల ను కోరారు.ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో స్థాయిల్లో నిర్వహించిన సైన్స్ సంబురాలు 2023, పరీక్ష పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను , బహుమతులను చిక్కడపల్లి సిఐ సీతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాలల విద్యార్థులు. ఈ (2024 ఫిబ్రవరి) నెల 9,10,11వ తేదీల్లో.. జనగాం జిల్లా కేంద్రంలో జరగబోయే రాష్ట్ర స్థాయి "చెకుముకి సైన్స్ సంబురాలు-2023" ఉత్సవాలలో పాల్గొన్నాలన్నారు.


విశిష్ట జ్యూవలర్స్ బంగారు ఆభరణాల ప్రదర్శన



నవతెలంగాణ-బంజారాహిల్స్

రానున్న రోజులల్లో వివాహ శుభముహూర్తాల సీజన్ సందర్భంగా విశిష్ట జ్యూవెలర్స్ వారి బ్రైడల్ సిం ఫోనీ విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ జూబ్లీహిల్స్ వారి ఆధ్వర్యంలో నవ వధువులకు ప్రత్యేక బ్రైడల్ సింఫోనీ పేరిట బంగారు వజ్రాభరణాల శ్రేణిని జూబ్లీహిల్స్‌స్టోర్‌లో ఫిబ్రవరి 3 నుండి 10 వరకు ప్రదర్శన ప్రత్యేకంగా ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ విశిష్ట వారి బ్రైడల్ సింఫోనీ సీజన్‌లో అత్యున్నతమైన పనితనంతో తయారు చేసిన బంగారు ఆభరణాలు, జాతిరాళ్లతో పొదగబడిన నకిషి, విక్టోరియాన్ హెరిటేజ్ ఆభరణాలు,కుందన్ ఆభరణాలు,పోల్కి ఆభరణాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు.ఉత్తమమైన వజ్రాభరణాలు, అంతర్జాతీయ గుర్తింపు పత్రంతో వివాహాలకు అవసరమైన వడ్డాణాలు, హారాలు,వజ్రాల గాజులు, పెళ్లి కూతురుకు కావలసిన అన్ని ఈవెంట్ లకి తగ్గట్లు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వశిష్ట జ్యూవలరీ బంగారు ఆభరణాల తరుగుపై 40శాతం, డిస్కౌంట్, మజూరి లేదు వజ్రాల ఆభరణాలపై తరుగు 50శాతం, మజూరిలో 50శాతం, ప్రత్యేక తగ్గింపు ఉంటుందని, వజ్రాల ధర ఒకక్యారెట్ రూ.52వేల 999 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

చిరునామా అడుగుతూ పుస్తెల గొలుసు చోరీ



నవ తెలంగాణ - బాలానగర్

చిరునామా కోసమని దుకాణంలోకి వచ్చిన ఓ దొంగ మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు తెంచుకొని పరారైన సంఘటన బాలానగర్ పరిధిలో చోటు చేసుకుంది సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కెపీహెచ్‌బీ కాల నీలోని శ్రీలక్ష్మి డ్రెసెస్ దుకాణంలో శనివారం సాయంత్రం శ్రీలత (45) టైలరింగ్ చేస్తోంది. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దుకాణం ముందు ఆపారు. వెనుక కూర్చున్న వ్యక్తి దుకాణం లోకి వచ్చి శ్రీని తను బాలాజీ లే-అవుట్ చిరునామా కావాలని అడుగుతూ ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

రాజీవ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్‌ను ,ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ సంక్షేమం సంఘం సభ్యులు రాజీవ్ నగర్ కమిటీ హాలులో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా, అదే విధంగా నియోజకపరిధిలో ఆయన చేసిన సేవలను, అభివృద్ధి పనులను స్మరిం చుకొని ఎమ్మె ల్యే సన్మానం ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వినయ్‌సాగర్, మాజీ అధ్యక్షుడుశర్మ, కోశాధికారి మోహనరావు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రగడ్డ డివిజన్ ప్రధాన కార్యదర్శి జావీద్, నజీర్, కాలనీ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగూడలో తప్పిన పెను ప్రమాదం



- డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి లారీ
- డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టిన రెడీమిక్స్ లారీ

నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున రెడీమిక్స్‌లారీ డివైడర్‌కు ఢీకొని పల్టీకొట్టిన ఘటన మెట్టుగూడ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం మెట్టుగూడ మెయిన్ రోడ్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్ వద్ద నాచారం ప్లాంట్ నుండి హైటెక్ సిటీ కనస్ట్ర క్షన్ స్థలానికి లోడుతో వెళుతున్న రెడిమిక్స్‌లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అదు పుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టిం ది.ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదన్నారు. అనంతరం సంఘటనలో డ్రైవర్ లారీ ని వదిలేసి డ్రైవర్ భయంతో పరారైనట్టుగా చిలకలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీధర్ శేఖర్ తెలిపారు. ఘటన జరిగిన సందర్భంలో భారీ శబ్దం రావడంతో రైల్వే క్వార్టర్స్ పరిసర ప్రాంత మెట్టుగూడ ప్రజలు భయాం దోళనకు గురై నట్టుగా తెలిపారు. అదే విధంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాల యాలు, ప్రయివేట్ ఉద్యోగులకు, సెలవు దినం కావడంతో స్థానికులు పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. చిలకలగూడ పోలీసులు లారీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అడ్మిన్ ఎస్ఐ బాల రాజు తెలిపారు. అనంతరం పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ జాం కాకుండా కంట్రోల్ చేశారు.

గవర్నర్ ఇంద్రసేనరెడ్డికి ఓయూలో ఘన సత్కారం



- పూర్వ విద్యార్థులతోనే ఓయూ అభివృద్ధి
- గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత త్రిపుర రాష్ట్రగవర్నర్ నల్లు. ఇంద్రసేన రెడ్డిని ఆదివారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ఓయూ ఆలూమిని అసోసియేషన్, ఓయూ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో గవర్నర్ నల్లు ఇంద్రసేనరెడ్డి ప్రసంగించారు. ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారా యణ, ఓయూ ఆలూమిని అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.శ్యామ్ మోహన్ ఓయూ ఫౌండేషన్ డైరెక్టర్ డా.డి.విజయ్ కుమార్, ప్రొ.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ పూర్వ విద్యార్థిగా సామాజిక సేవల్లో ముందున్నా ఇంద్రసేనరెడ్డిని సత్కరించటం చాలా ఆనందంగా ఉంద న్నా రు. అనంతరం సన్మాన గ్రహీత ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఓయూ ఫౌండేషన్ డైరెక్టర్ డా.విజయ్ కుమార్ మెదట తన విభాగం ఆలూమిని, తరువాత ఇంజనీరింగ్ కళాశాల ఆలూమిని బలోపేతం చేసేందుకు చేసిన కృషిని ప్రశంసించారు. త్రిపుర రాష్ట్ర అభివృద్ధిని, ఉన్న అవకాశాలను వివరిం చారు. కార్యక్రమంలో ఓయూ ఫౌండేషన్ డైరెక్టర్ డా.దేవం కొండ విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, పలు కళాశాలల ఆలూమిని పూర్వ విద్యార్థులు ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. వైస్ ప్రెసిడెంట్ ప్రొ.ఆర్.రమేష్ రెడ్డి, ప్రొ.మనోహర్ రావు, ప్రొ.రాజశేఖర్, డా.దేవరకొండ. విజయ్ కుమార్, థామస్ రామల, ప్రవీణ్ డోర్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

భాజపా విముక్తి భారత్ పోరాటంలో సీపీఐ పోరాటం అభినందనీయం

- ఓయూ మాజీ జాయింట్ రిజిస్టర్ ఉప్పరి ఏల్లేష్



నవతెలంగాణ-ఓయూ

దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ చిత్తుగా ఓడించాలని ఆ దిశగా బీజేపీ విముక్తి భారత్ పోరాటంలో సీపీఐ పోరాటం అభినందనీయమని ఓయూ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్ అన్నారు. హైద రాబాదులో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు సీపీఐ జాతీ య ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజాని కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా దేశ రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ సీపీఐని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలని కోరుతూ, దేశ వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు ముం దుండి పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. అదే విధంగా ఇం డియా కూటమి ద్వారా పార్టీ అనేక స్థానాల్లో ఘన విజయం సాధించి, ప్రజా ఉద్య మాలను మరింత దృఢపరిచి ఫాసిస్టు మూకల నుంచి దేశ ప్రజానీకాన్ని కాపాడాలని అందులో భాగంగా మేమంతా అన్ని విధాలుగా పార్టీకి తమ శక్తిని అందిస్తామని ఎల్లేష్ తెలిపారు.

జి నారాయణమ్మ కాలేజీ విద్యార్థినులకు అవార్డులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జి.నారాయణమ్మ ఉమెన్స్ కళాశాలలో సీఈసీ, ట్రిబుల్‌ఈ, ఈటీఎం, విభాగాలలో పలువురు విద్యార్థు నులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాట్‌ల్యాబ్ సింలింక్ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు వర్క్‌లను, రీచార్జీలోను విరివిగా వాడుకలోనికి తీసుకొని వచ్చినందుకు, ఎంవైఏడీ వర్క్స్ బృందం తరపున ఇండియా ఎడ్యుకేషనల్ సేల్స్ టీం మేనేజర్ జహీదా వాసీం, జీనిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి లకు ఈ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ, ట్రిబుల్‌ఈ, ఈటీఎం విభాగాల హెచ్‌ఓడి లు పాల్గొన్నారు. వారి విభాగాలలో మ్యాట్ ల్యాబ్ ప్రాముఖ్యతను పిల్లలకు బోధించినందుకుగాను, మ్యాట్ ల్యాబ్‌ను ఉపయోగించి ప్రోత్సహించినందుకు గాను, ఈసీఈ, ట్రిబుల్ ఈ, ఈటీఈ విభాగాల హెచ్ ఓడిలకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు.

టీఎస్‌టీడీఈఏ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం ఖైరతాబాద్ సెంట్రల్ జోన్‌లోని ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోగా..ఎన్నికల అధికారి ఆర్టీవో ఎల్. కిష్టయ్య, రిటైర్డ్ ఏవో షేక్ ము ంతాజ్ హుస్సేన్ వ్యవహరించారు. అధ్యక్షులుగా డి.ప్రదీప్‌రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇఫ్తికారుద్దీన్, అసోసియేట్ ప్రెసి డెంట్ ఎం.ఏ ఖలీల్, ఉపాధ్యక్షులుగా జె. నరేందర్, డి.హనుమంతేశ్వర్‌రావు, డి.రామ్ కుమార్, పీవీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా ఎండీ.అన్వర్, ఎం. సుధాకర్, బి.సునీత, జి.రాంచంద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టీఎండీవీ ప్రసాద్‌రావు, పబ్లిసిటీ కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, కోశాధికారిగా వెంకటరమణ, ఈసీలుగా ఎండీ గౌస్‌పాషా, ఏ.శివకుమార్‌లను ఏకగీవంగా ఎన్ను కున్నారు. ఇదే కార్యక్రమంలో జోన్-6 కార్యవర్గాన్ని ఎన్నుకోగా.. అధ్యక్షురాలుగా ఏంజులా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీకాంత్, కోశాధి కారిగా ఆర్తీరాణి, జాయింట్ సె.టి. వెంకటేష్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అగ్జాన్ కెమికల్ లాబొరేటరీస్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పారిశ్రామిక వాడలో అగ్జాన్ కెమికల్ లాబొరేటరీస్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. రెండో అంతస్తులో ఉన్న లాబొరేటరీస్‌లో పొగలు రావడం గమనించిన కం పెనీ యాజమాన్యం ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. ఆదివారం సెలవు కావడంతో కార్మికులు ఎవరు లేకపో వడం వల్ల ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

సర్వ కళల సమాహారం హరి కథ

- జస్టిస్ రామ లింగేశ్వర రావు

నవతెలంగాణ-కల్చరల్

నాట్యం, కథనం నటన గానం వంటి అన్ని కళా ప్రక్రియల సమాహారం హరికథ అని ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. శంకర మఠం లో కిన్నెర ఆర్ట్స్ డాక్టర్ కె వి రమణ జన్మ దిన సందర్భంలో నిర్వహిస్తున్న హరికథా సప్త హం లో భాగంగా మచిలీపట్నం కు చెందిన రాంబాబు మహాకవి కాళిదాసు హరికథ రస రమ్య తతో చెప్పారు ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జస్టిస్ రామ లింగేశ్వర రావు పాల్గొని రాంబాబు ను సత్కరించి మాట్లాడారు. రమణ ప్రసాద్ కృష్ణా రావు ప్రొఫె సర్ ముదిగొండ శివప్రసాద్ తదితరులు పాల్గొనగా రఘురాం స్వాగతం పలికారు తబలా పై సుధాకర్ వయులీనం పై శశి భూషణ్ హరి కథకు సహకరించారు

విజయా క్రియేషన్స్ సాంస్కృతిక సేవా సంస్థ ప్రారంభం

నవతెలంగాణ-కల్చరల్

ధ్యుతి మ్యూజికల్ అకాడెమీ ఇషాన్ ఫౌండేషన్ స్థాపకులు పెరి నాగేశ్వర రావు పెరి విజయలక్ష్మి లు గత ఐదు సంవత్సరాలు గా సామాజిక సేవా కార్యక్రమాలుతో పాటు సంగీత పరంగా సినీ పాటల విభావరి లు పలు వేదికల పై నిర్వహించారు. వీరి సారథ్యంలోనే మరో సాంస్కృతిక సేవా సంస్థ విజయ క్రియేషన్స్ ప్రారంభ వేడుకలు శ్రీ త్యాగరాయ గాన సభ వేదిక పై జరిగాయి. ముఖ్య అతిథులు గా ప్రముఖ వీణా వాయిద్య నిపుణులు పెరి సీత పాల్గొని మాట్లాడుతూ సంగీత పరంగా ఎందరో గాయకులకు తమ వేదిక పై అవకాశాలు కల్పిస్తూ సామాజిక పరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిసున్న పెరి దంపతులు విజయ క్రియేషన్స్ ద్వారా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు మరో ముఖ్య అతిథి బ్రిలియంట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ సీ.ఈ.ఓ శ్రీరామ చంద్ర మూర్తి తమ శుభాకాంక్షలు తెలిపారు.వేదిక పై ప్రముఖ గాయకుడు త్రినాథ రావు పెరి కామేశ్వర రావు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మధుర గాన లహరి సాయంత్రం విఖ్యాత గాయకుడు నాగేశ్వర రావు నిర్వహణలో జరిగిన పాటల అలరించాయి.

హెల్మెట్ ధరించండి..ప్రాణాలు రక్షించుకోండి



- డీటీసీ ప్రవీణ్‌రావు
- హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని వాహనదారులకు రంగారెడ్డి డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ) ఎం.ప్రవీణ్ రావు సూచించారు. జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ అదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ ప్రవీణ్ రావు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గచ్చిబౌలి స్టేడియం మీదుగా సాగింది. అనంతరం డీటీసీ ప్రవీణ్ రావు మాట్లాడుతూ టూ వీలర్ ప్రమాదాల్లో చాలామంది హెల్మెట్ లేకనే చనిపోతున్నారని, కాబట్టి ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టును తప్పక పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. ద్విచక్రవాహనాలపై పరిమితికి మించి ప్రయాణం చేయవద్దని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని డీటీసీ ప్రవీణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు వి. సురేందర్ రెడ్డి, ఆర్. విజయా రావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

విపణిలోకి శామ్ సంగ్ ఎస్ 24 సిరీస్ విడుదల



- నిత్య జీవితంలో భాగమైన ఫోన్ వినియోగం : నటి శ్రీలీల

నవతెలంగాన-సిటీబ్యూరో

స్మార్ట్ ఫోన్‌ల తయారి సంస్థ శామ్ సంగ్ తమ సరికొత్త గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ను బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 12 జంక్షన్ లో గల హ్యాపి మొబైల్స్ వేదికగా టాలీవుడ్ నటి శ్రీలీల ఆదివారం హ్యాపీ మొబైల్స్ మల్టీ బ్రాండ్ సంస్థ సిఎండి క్రిష్ణ పవన్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్, ఉపాధ్యక్షులు శరణ్ శ్రీహర్ష్, శామ్ సంగ్ మార్కెటింగ్ హెడ్ ఎం.ఎక్స్ ఎమ్మార్ సౌత్ బాలాజీ, శామ్ సంగ్ కీ అకౌంట్స్ మేనేజర్ శన్ముక్ లతో కలిసి హైదరాబాద్ మార్కెట్ లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న హ్యాఫీ మల్టీ బ్రాండ్ మొబైల్ స్టోర్ ద్వారా శామ్ సంగ్ ఎస్ 24 సిరీస్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ వ్యవస్థ మానవ సంబంధాలకు చేరువలో ఉంచుతోందన్నారు. హ్యాఫీ మొబైల్స్ సంస్థ సిఎండి క్రిష్ణ పవన్ మాట్లాడుతూ వినియోగదారుల ఆధరాభిమానాలతో తెలంగాణలో తమ సేవలను విస్తరిస్తూ వస్తుందని, త్వరలో మరిన్ని స్టోర్ లను లాంచ్ చేయనున్నట్లు వివరించారు. వాలెంటైన్ ఆఫర్ గా సెలెక్టడ్ మొబైల్ ఫోన్ లపై 50 శాతం, యాక్ససెరీస్ పై 70 శాతం డిస్కౌంట్ ఆఫర్ ను ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇక యాక్ససెరీస్ లో కోంబో ఆఫర్ లో రూ.143 నుండి రూ.1430 అందిస్తున్నామని, ఎల్ ఈ డి లు రూ. 7999, ల్యాఫ్ టాప్లు ప్రారంభం ధర రూ.18,999 అందుబాటులో ఉంచామని వివరించారు. ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లప్పుడూ వినియోగదారులకు ఎప్పటికప్పుడు సరికొత్త మొబైల్ ప్రొడక్ట్స్ తో పాటు యాక్ససెరీస్ ను అందిస్తుందన్నారు. శాంసంగ్ ఎస్ 24 సిరీస్ లో అబ్బుర పరిచే అధునాతన ఫీచర్లు ఉన్నాయని, ఇప్పటికే వినియోగదారులు వీటి కోనగోలు కోసం హ్యాఫీకి తరలి వస్తున్నారని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-cum-IX ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.NO.770 OF 2023

BETWEEN:
SAKALA SURENDRA
And others .. PLAINTIFFS
A N D
THE TAHSILDAR, Quthbullapur Mandal, And others .. DEFENDANTS

To
D-2 ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of Late Sakala Dhanalakshmi. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 21.02.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M.SUPRABATH REDDY, Advocate
H.No.2-129/229, Gajularamaram,Hyderabad.

ఆదివారం ఉదయం అల్వాల్ రోడ్డులో టెంపుల్ వద్ద నూతన ఐలాండ్ హాస్పిటల్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్‌రావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కంటి దావకాన అందుబాటులో రావడం సంతోషకరం ప్రజలకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ శరత్‌ని కోరుకుంటున్నామని తెలిపారు.

నవతెలంగాణ-అల్వాల్



IN THE COURT OF THE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : LB NAGAR
O.S.No.1065 OF 2021

BETWEEN:
GANDESIRI VENU GOPAL ...Plaintiff
AND
BN VINOD RAO & others ...Defendants

TO
Defendant No.5.
N.SUBBA REDDY S/O N NADIPI REDDY AGED ABOUT MAJOR R/O No.11-11-334 (Old Nos.11-11-144/25 and 11-11-144/B) TELEPHONE COLONY SAROORNAGAR MANDAL RR DISTRICT.

The plaintiffs above named had filed the Suit OS.NO.1065 of 2021 for declaration and recovery of possession in respect of the suit schedule property. That the suit summons are not being served on the defendant No.5 in ordinary way and the Hon'ble Court ordered service of summons through paper publication in the subject matter. Hence take notice that the above case is posted on 15-03-2024 before the Hon'ble IV Additional Senior Civil Judge Ranga Reddy District at 10:30 AM and appear before the above said Hon'ble court on the above date and time . Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.

BY ORDER OF THE COURT
GURUVULA MADHUSUDAN SHASHIDHAR VASAVI ADVOCATES
H.NO.8-3-315/18 Maruthinagar Srinagar Colony Hyd-500 045
Email: guruvulas@gmail.com
Cell No.98480 95939

IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD.
O.S.No. 327 OF 2019

Between:
1) Javadi Chaya
2) Javadi Vani ...Plaintiffs
AND
Mohammed Khaleel & Others ....Defendants

To,
1) Mohammed Khaleel, S/o. Late Md. Jilani, Aged about 60 years,
2) Mohammed Adil, S/o. Late Md. Khaleel, Aged about 35 years,
3) Mohammed Amir, S/o. Late Md. Khaleel, Aged about 32 years,
4) Mohammed Osman, S/o. Late Md. Khaleel, Aged about 29 years,
All R/o. H.No. 18-2-376/14, Chandrayanagutta, Hyderabad. And also at H.No. 6-6-503/1 in Sy.No. 77, Bansilalpet Electric Crematorium, Gandhinagar, Secunderabad.

Please take notice that the Plaintiffs herein filed the above suit against you for Specific Performance of Agreement of sell in respect of all that House No. 6-6-503/1 in Sy.No. 77,Adm. 230.00 Sq.Yds, situated near Bansilalpet Electric Crematorium, Gandhi nagar, Secunderabad and the said Suit stands posted to 19.02.2024 for your appearance. If you fail to appear before the above said Court on 19-02-2024 at 10.30 A.M. the case will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT //
Sd/- P. RAMCHANDER, Advocate,
Off: Flat No.B, 1st Floor, Chiranjeevi Apartments, Block No. 1,West Marredpally, Secunderabad-26.
Mobile No. 9246537118, 9246245917

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No. 671 OF 2023

Between:
1.Padamati Mamatha,, W/o. Padmati Vasu Deva Reddy,Aged about:47 Years, Occ: House wife,
2.Padamati Nikhitha Reddy, D/o.Late. Padamati Vasu Deva Reddy,Agedabout:23 Years, Occ:Pvt.Employee,
3.Padamati Supriya Reddy,D/o.Late.Padamati Vasu Deva Reddy,Aged about:23 Years,Occ: Pvt.Employee ,
All are R/o.H.No.6-3-105/23/2, Sarva Reddy Colony, Shivarampally Village, Rajendranagar Mandal,Ranga Reddy District-500 052. .... PLAINTIFFS
A N D
1. The Tahasildar, Rajendranagar, Ranga Reddy District,At:Rajendranagar.
2. All Concerned

To
All Concerned

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Padamati Vasu Deva Reddy, Who died on 28-04-2022. That the above suit posted on 19-02-2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court at 10: 30 AM on 05-02-2024 either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

By Order of the Court
V.NISHANTH REDDY Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy District.
No.9700263873.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Dosadi Surender Reddy, S/o Dosadi Ranga Reddy, aged about 45 years, Occ: Business, R**/o 14-185. Kistapur H/o Medchal Village, Medchal Mandal, Medchal-Malkajgiri District-501401, Telangana, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Will Deed Doct.No. 16382/2023 dated 21-11-2023, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri. Dosadi Surender Reddy, S/o Dosadi Ranga Reddy,and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Plot bearing No. 164, admeasuring 170.0 Sq. Yds or equivalent to 142.12 Sq.Mtrs in Sy.No. 549/1, situated at Kistapur Hamlet of Medchal Village, under Medchal Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State, and Bounded as follows:NORTH: Neighbour's Land
SOUTH: 25'0 Wide Road
EAST :Plot No. 163
WEST : Neighbour's Land

NOMOS VISTAS
For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE AT: MEDCHAL
O.S. No. 756 OF 2023

BTWEEN:
Smt. Shaik Rihana and others ....Plaintiffs.
AND
The Thasildar Shamirpet & another ...Defendants
To,
All Concern
(Defendant No.2)

NOTICE

The Plaintiffs filed the above Suit for declaration to declare them as legal heirs and successors of deceased SHAIK MEERA MASTHAN expired on 05/10/2023 to succeed his estate i.e. Suit Property against you and Defendant No.1 before the above Hon'ble court and same is posted to 12/02/2024 for your appearance. If any person/s have any objections, make it convenient to appear on12/02/2024 at 10.30 AM before the above Hon'ble Court either in person or through Advocate. Otherwise, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
(B. RAM MOHAN) ADVOCATE
2-111, Sree Nilayam, Aliabad, Shamirpet, Medchal Malkajgiri.Dist.,
Cell:8328420199,9849204823

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr. Syed Ghouse Uddin, S/o Late Syed Gulam Mahboob** aged about 58 years, Occ: Business, R/o 17-4- 541/1, Yakutpura, Hyderabad, Telangana, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Will Deed Doct. No. 188/BKIII/2013 dated 12-12-2013, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Mr. Syed Ghouse Uddin, S/o Late Syed Gulam Mahboob, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing Municipal No. 17-4-541/2, admeasuring 142.55 Sq. Yds or its equivalent to 119.18 Sq.Mtrs, situated at Yakhutpura, Telangana State, and Bounded as follows:
NORTH : Neighbour's House
SOUTH :Neighbour's Property
EAST: Common Passage and H.No. 17-4-541/1.WEST :Neighbour's House

NOMOS VISTAS
For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
O.S.NO. 188 OF 2021

Between:
Hasmath Unnisa Begum ....Plaintiff
And
Yousuf Hussain (Died per L.R's) & 14 others ..Defendants
To,
M/s. Kedia Overseas Limited, Rep.by its Managing Director, Mahesh Kumar Kedia, S/o. Gulzarilal Kedia, O/o. Plot No.48, Sri Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyderabad

Take notice that my client/plaintiff filed the above suit for partition and separate possession against all of you/defendants in respect of the agricultural land admeasuring Ac. 1-13 gts., of Sy. No.81 and Ac.0-28 gts., of Sy.No.94, situated at Bairagiguda Village, Rajendra Nagar Mandal, Ranga Reddy District. The above suit is posted to 20-02-2024. You are informed to appear either in person or through an advocate on the said date before the Hon'ble court at 10.30 a.m., failing which the matter will be decided on merits.

// By order of the Hon'ble Court//
K.V. Rajendra Prasad, Advocate
Flat No: G2, H. No. 1-5-924, Yadav Homes, Beside Water Tank, New Maruthi Nagar, Chaitanyapuri,Hyderabad-500060,
Cell. No.9392400108
Counsel for the Plaintiff

PUBLIC NOTICE

General Notice

Our client namely, **P. Ashok Kumar S/o. P. Anjaiah,** Aged about 53 Year, Occ: Business, R/o. H.No. 6-4-402, Krishna Nagar Colony, Secunderabad, Filed a suit for Injunction, on the file of Honorable In the court of II Addi. Junior Civil Judge-cum-IX Addi. Metropolitan Magistrate at Medchal , Vide O.S No. 935 of 2022, as Syed Rafeeq Raza S/o. Syed Rukum Raza, Aged about 44 Year, Occ: Business, R/o. H.No. 33, Beside Taraporewala Nursing Home, East Maredpally, Secunderabad, is willfully, evading the service of Summons, Pursuant to which, Court ordered to avail alternate service of summons on him and by order of court, it is hereby, general notice is Published, to appraise Syed Rafeeq Raza, about suit being Posted on 5-3-2024, for his Presence, Failing which, Honorable court, shall set him, expartee,

By Order of Court
M. RATHAN SINGH ADVOCATE
#1-61, Santosh Nagar, Malkajgiri, Hyderabad 1-500 047. Telangana State

IN THE COURT OF THE II Addl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, UPPAL, AT.L.B.NAGAR.
O.S No. 188 OF 2022

Between:
V.Devender Goud S/o Sri.V.Yadaiah ...Plaintiff.
And
Smt.Peddapally Shakuntala W/o P.Parashuram & 2 others ...Defendants
To:
Smt.Peddapally Shakuntala W/o Sri P.Parshuram Aged:65 yrs, Occ: House Wife,R/o H.No. 2-1-28,Saraswathi Nagar Colony, Uppal Village & Mandal,Ranga Reddy District ....Defendant No.1

WHEREAS the Petitioner aforementioned filed a suit under Section. 26 R/w Order 7 Rule 1 of CPC for Declaration and for Recovery of Possession. You both are required to appear in the Court on D/ 1 st March, 2024 at 10-30 a.m., Forenoon in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings. In default of such appearance on the aforesaid day, the Petition will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
S. BALACHANDER, & Y. Siva Gopal Advocates,
Plot No.63,Road No. 1-C, Krishna Nagar Colony, N.F.C. Road, Moula-Ali, HDERABAD - 500 040.
Tel: 9440470639 &9866165456.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: R.R.DISTRICT AT: IBRAHIMPATAN.
O.S.No. 377 Of 2022

Between:
P.Sunitha ...Plaintiff
AND
ARCADIA FARM LAND PVT. LTD, & others ...Defendants
To,
ARCADIA FARM LAND PVT. LTD, at. D.No.2-2-1073/2, Amberpet, Hyderabad, Represented by its Managing Director:L Sri.Tulasi Ravi Sekhar S/o T.Adinarayana, aged 48 yrs, R/o D.No.2-2-1073/2, Amberpet, Hyderabad. ...Defendant No.1.

Please take notice that the above named plaintiff has filed the above said suit against you and others for a suit for declaration to declare the plaintiff as absolute owner and possessor of suit schedule of property for perpetual injunction and to declare the registered AGPA with possession bearing document No.10758/2016, dated 29-9-2016, registered sale deed bearing document No.10764 /2016, dated 29-9-2016, document No.10765/2016, dated 29-9-2016 and document No. 10467/2019, dated 03-4- 2019, are sham, null and void not binding on the petitioner/plaintiff herein in respect suit schedule property before the above Hon'ble court and the above said suit vide O.S.No.377 OF 2022 is Posted on.12.02.24 for your appearance and written statement. Therefore you are hereby requested to appear in the above said suit proceedings either in the above said suit proceedings either in person or through an advocate on. 12-02-2024 at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.
(By order of the Hon'ble court)

D.JAGAN T.SAIKUMAR, Advocates
Ibrahimpatan, R.R.Dist. H. No.7-213/8, MBR.Nagar, Ibrahimpatan(V&M),R.R.Dist
Cell 9849072118

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.2243 OF 2016
IN
O.S.NO.1157 OF 2013

BETWEEN:
PENDA POCHAIAH (Died)
Penda Shankaraiah &Others .. PETITIONERS/PLAINTIFFS
A N D
M.A.MUQEETHAnd others .. RESPONDENTS/ DEFENDANTS

To
R-3 PENDA SHANKARAMMA, W/o Late P.Venkaiah,Aged about 55 years, Occ:Agriculture,R/o Komaguda Village, Shamshabad Mandal,Ranga Reddy District.
R-4 P.MAISAMMA, W/o P.Vishnu, Aged about 40 years, Occ: Agriculture,R/o Yenkapally Village, Moinabad Mandal,R. R.District.
R/Pro.R-5 MR.SABEER ALI, S/o Late Afzal Ali, Aged about 55 years, Occ: Business, R/o H.No.19-2-143, Tadband, Near Zoopark, Hyderabad.

NOTICE

The Petitioners/Plaintiffs had filed the above I.A. under Order XXII, Rule 4, R/w Section 151 of CPC seeking to bring the legal heir of Deceased Defendant No.2 on record as Defendant No.5. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above IA and the matter is posted to 01.03.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
A.KESHAVA REDDY, Advocate
H.No.3-4-129/A, Street No.6, Barkatpura, Hyderabad.
Phone:9246534757

IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD.
I.A.No. 123 OF 2020
IN
O.S.No. 327 OF 2019

Between:
1) Javadi Chaya
2) Javadi Vani ...Petitioners/Plaintiffs
AND
Mohammed Khaleel & Others ....Respondents / Defendants

To,
1) Mohammed Khaleel, S/o. Late Md. Jilani, Aged about 60 years,
2) Mohammed Adil, S/o. Late Md. Khaleel, Aged about 35 years,
3) Mohammed Amir, S/o. Late Md. Khaleel, Aged about 32 years,
4) Mohammed Osman, S/o. Late Md. Khaleel, Aged about 29 years,
All R/o. H.No. 18-2-376/14, Chandrayanagutta, Hyderabad. And also at H.No. 6-6-503/1 in Sy.No. 77, Bansilalpet Electric Crematorium, Gandhinagar, Secunderabad.

Please take notice that the Petitioners/Plaintiffs herein filed the above suit against you for Specific Performance of Agreement of sell in respect of all that House No. 6-6-503/1 in Sy.No. 77, Adm. 230.00 Sq.Yds, situated near Bansilalpet Electric Crematorium,Gandhinagar, Secunderabad, along with the above I.A. for not to allenate the said prop-erty to any other person pending disposal of the said suit, and the said I.A. stands posted to 19.02.2024 for your appearance. If you fail to appear before the above said Court on 19-02-2024 at 10.30 A.M. the case will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT //
Sd/- P. RAMCHANDER, Advocate,
Off: Flat No.B, 1st Floor, Chiranjeevi Apartments, Block No. 1,West Marredpally, Secunderabad-26.
Mobile No. 9246537118, 9246245917

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL AT: HAYATH NAGAR, RANGA REDDY DISTRICT.
O.S.NO. 944 OF 2023

Between:
SMT MADISETTY LAKSHMI AND OTHERS ...Plaintiff Nos. 1 to 3
AND
The Tahsildar, Abdullapurmet, Ranga Reddy District and 3 others ...Defendants No.1 to 4
To
1.M/s Sri Chakra Housing Private Limited Represented by its one among Director Sri. N.Bala Krishna S/o Yugandhara Rao Aged: Major, Occupation: Business 0/0 3-6-431, Flat No. 103, Janura Plaza, Himayathnagar, Hyderabad, State of Telangana. (Defendant no.2)
2.Sri. N.Bala Krishna S/o Yugandhara Rao Aged: Major, Occupation: Business Residential Address: Plot NO.57, Sai Baba Officers Colony, Sainikpuri, Secunderabad. (Defendant no.3)

NOTICE

Please take notice that the above suit filed against you before this Hon'ble Court Vide O.S.No. 944 of 2023. The above suit is posted on 13- 02-2024 for your appearance make it convenient to appear on the said date at 10.30 A.M. either in person or through your counsel failing which the matter will be decided in your absence.

SCHEDULE OF PROPERTY All that the piece and parcel of Agricultural dry land in Survey No. 345, admeasuring Ac. 1-00 gts or 0-405 Hecters (Out of Ac. 2-38 gts) situated at BATASINGARAM VILLAGE, Hayathnagar Revenue Mandal, Presently Abdullapur Mandal, Ranga Reddy District, under Batasingaram Grampanchayath, Registration Sub-District, Pedda Amberpet and bounded by: North: Land belongs to Anthati Anjaneyulu and his Brothers, South: Land belongs to M.Pentaiah,East: Owner's Land, West: Land belongs to G.Balaiah

// By Order of the Court //
MODEM PRABHAKAR ADVOCATE
H.No. 4-9-592/6, Vinayaka Nagar Colony, Hayath Nagar, Grater Hyderabad-501 505.
Cell: 9848884442

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, R.R.DIST. AT: IBRAHIMPATNAM
O.S. No. 225 of 2022

Between:
N. Muralidhar Rao ... Plaintiff
AND
Lingam Ashok and others ....Defendants
To,
1. Mr. Kiran Kilaru, S/o. K. Prasad, aged about 40 years, Occ. - Software Employee, R/o. H.No. 1-23, Laxmipuram, Khammam.
2. Mrs. Bejugam Swetha, W/o, T. Dilip Kumar, Aged about 37 years, Occ. - Pvt. Employee, R/o. Plot No. MIG-174, H.no. 6-94/52/1, HUDA Colony, Opp. PJR Stadium, Chandanagar, Hyd - 500 050.
3. Mr. R. Raghunandan Reddy, S/o. R. Radha Krishna Reddy, Aged 40 years, Occ. - Employee, R/o. 2-59, Repally, Gadwal Rural, Mahabubnagar District - 509 125.
4. Mr. Yamasani Srinadh, S/o. Sri Ranganayakulu, Aged about 42 years, Occ. - Business, R/o. Flat No.54, Marigold, L. & T Serene County, Telecom Nagar, Gachibowli, Hyderabad.
5. M/s. MNR Infra, Rep. by its Managing Partner, ME Reddy Narender Reddy, S/o. Gopal Reddy, Aged about 49 years, Occ. Business, R/o. flat No. 502, Chowdary Residency, Green Hills Colony, Hyderabad.
6. Smt. T. Santhosha, D/o. Lingam Pedda Ramulu, W/o. Raju, Aged about 32 years, Occ. - Agriculture, R/o. Thukkuguda Village, Maheshwaram Mandal, R.R. District.
7. Smt. B. Mangamma, D/o. Lingam Pedda Ramulu, W/o. Babu, Aged about 37 years, Occ. Agriculture, R/o. Thukkuguda Village, Maheshwaram Mandal, R.R. District.
8. Mr. G. Narsimulu, S/o. Late G. Mogulaiah, Aged about 83 years, Occ. Business, R/o. H.No. 4-7-127/2/2/4, Street No. 1. Maruthi Nagar, Attapur Village, Rajendra Nagar Mandal, R. R. District.
9. Mr. Akkala Venkat Reddy, S/o. Akkala Ram Reddy, Aged about 48 years, Occ. - Business, R/o. Plot No. 30 Part, Phase 3, SKD Nagar,BN Reddy,Vanasthalipura m, Hayatnagar, R.R. District-70.
10. Mr. A. Venkat Reddy, S/o. A. Mohan Reddy. Aged about 54 years, Occ. - Business, R/o. H.No. 37/1, Sri Ram Nagar Colony, Near Ushodhaya College,BN Reddy Nagar, Hayathnagar, R.R. District-70.

Sir,
Please take notice that my client. Sri N. Muralidhar Rao, has filed a suit, O.S. No. 225 of 2022, on the file of Principal Senior Civil Judge, R.R. District, at Ibrahimpatnam for Declaration and Consequential Injunction against you and others and the above suit now stands posted to 16-02- 2024 for your appearance.Kindly present yourself before the above said court on 16-02-2024 at 10:30 A.M., either personally or through your advocate, failing which the matter will be heard and disposed off as per law.

BY THE ORDER OF THE COURT //
Sd/-
S. PRASHANTH KUMAR, T. ANITHA Advocates
Room No.24 to 26, 1st Floor, Shri Rama Towers, Tilak Road, Abids, Hyderabad-500001.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: R.R.DISTRICT AT: IBRAHIMPATAN.
I.A. No. 354 OF 2022
IN
O.S.No. 377 Of 2022

Between:
P.Sunitha ...Petitoiner/Plaintiff
AND
ARCADIA FARM LAND PVT. LTD, & others ...Respondent No.1/ Defendant No.1
To,
ARCADIA FARM LAND PVT. LTD, at. D.No.2-2-1073/2, Amberpet, Hyderabad, Represented by its Managing Director:L Sri.Tulasi Ravi Sekhar S/o T.Adinarayana, aged 48 yrs, R/o D.No.2-2-1073/2, Amberpet, Hyderabad. ...Respondent No1/Defendant No.1

Please take notice that the above named Petitioner/plaintiff has filed the above said suit against you and others for a suit for declaration to declare the Petitioner/plaintiff as absolute owner and possessor of suit schedule of property for perpetual injunction and to declare the registered AGPA with possession bearing document No. 10758/2016, dated 29-9-2016, registered sale deed bearing document No.10764/2016, dated 29-9-2016, document No.10765/2016, dated 29-9-2016 and document No.10467/2019, dated 03-4-2019, are sham, null and void not binding on the petitioner/plaintiff herein in respect suit schedule property vide OS.No.377 of 2022 and also filed Petition U/O.39 Rule 1 and 2 r/w sec.151 of CPC for not to interfere into the suit schedule of property vide I.A. No. 354, of 2022 in OS.No.377 of 2022 before the above Hon'ble court and the above said I.A.No.354 of 2022 in O.S.No.377 OF 2022 is Posted on 12-02-2024 for your appearance and counter. Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in the above said suit proceedings either in person or through an advocate on. 12-02-2024 at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.
(By order of the Hon'ble court)

D.JAGAN T.SAIKUMAR, Advocates
Ibrahimpatan, R.R.Dist. H. No.7-213/8, MBR.Nagar, Ibrahimpatan(V&M),R.R.Dist
Cell 9849072118

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: R.R.DISTRICT AT: IBRAHIMPATAN.
I.A. No. 366 OF 2022
IN
O.S.No. 377 Of 2022

Between:
P.Sunitha ...Petitoiner/Plaintiff
AND
ARCADIA FARM LAND PVT. LTD, & others ...Respondents/Defendants
To,
ARCADIA FARM LAND PVT. LTD, at. D.No.2-2-1073/2, Amberpet, Hyderabad, Represented by its Managing Director:L Sri.Tulasi Ravi Sekhar S/o T.Adinarayana, aged 48 yrs, R/o D.No.2-2-1073/2, Amberpet, Hyderabad. ...Respondent No1/Defendant No.1.

Please take notice that the above named Petitioner/plaintiff has filed the above said suit against you and others for a suit for declaration to declare the Petitioner/plaintiff as absolute owner and possessor of suit schedule of property for perpetual injunction and to declare the registered AGPA with possession bearing document No. 10758/2016, dated 29-9-2016, registered sale deed bearing document No.10764/2016, dated 29-9-2016, document No.10765/2016, dated 29-9-2016 and document No.10467/2019, dated 03-4-2019, are sham, null and void not binding on the petitioner/plaintiff herein in respect suit schedule property vide OS.No.377 of 2022 and also filed Petition U/O.39 Rule 1 and 2 r/w sec.151 of CPC for not to interfere into the suit schedule of property vide I.A. No. 366, of 2022 in OS.No.377 of 2022 before the above Hon'ble court and the above said I.A.No.366 of 2022 in O.S.No.377 OF 2022 is Posted on 12-02-2024 for your appearance and counter. Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in the above said suit proceedings either in person or through an advocate on. 12-02-2024 at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.
(By order of the Hon'ble court)

D.JAGAN T.SAIKUMAR, Advocates
Ibrahimpatan, R.R.Dist. H. No.7-213/8, MBR.Nagar, Ibrahimpatan(V&M),R.R.Dist
Cell 9849072118

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

ప్రొఫెసర్ జయశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి సభ్యులు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గుణాస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ గుణాస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యం లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హెచ్ఎంటీ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించా రు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రారంభించా రు. ఈ శిబిరంలో సుమారు 250 మంది వైద్యసేవలను వినియోగించుకున్నారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుణ భగవంత్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో ఆ సంస్థకు చెందిన మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నంద కిషోర్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్లు వీరుమారి, వికాస్ భార్గవి, కావ్య తదితరులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, హెచ్ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో
ముఖ్దూం మొహిద్దీన్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు ముఖ్దూం మొహిద్దీన్ జయంతి నిర్వహించారు. ఆదివారం కమలానగర్‌లోని ఎన్వీ భాస్కరరావు భవన్ ఆయన నాటక కళాకారుడు బొమ్మగాని సోమయ్య, సింగరేణి కాలరీస్ విశ్రాంత ఆఫీసర్ రాజమల్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. ముఖ్దూం మొహిద్దీన్ హైదరాబాదులో జన్మించి సిటీ కాలేజీలో విద్యాభ్యాసం చేశారన్నారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం సర్కారు దౌర్జన్యాలకు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో కామ్రేడ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని పేర్కొన్నారు. ఆ తర్వాత కాలంలో ఆంధ్ర మహాసభ లాంటి సంస్థలతో మమేకమై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఆయన ఉర్దూలో అనేక రచనలు చేసి ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. అనేక అభ్యుదయ రచనలతో ఆనాటి పోరాటానికి ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు. నిజాం సర్కార్‌లో బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మతోన్మాదాలకు వ్యతిరేకంగా నిలబడి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం సభ్యులందరూ నివాళులర్పించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో రుక్కయ్య, సతీష్, గౌసియా, కేకే ప్రసాద్ బాబు, లక్ష్మయ్య, శ్రీనివాస్, చారి, ఎంవీఎస్ సాయిరాం, సుందర్, కాంతారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట



- ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు

నవతెలంగాణ-కాప్రా

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంటీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సోమశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, భద్రారెడ్డి, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థినులకు భద్రత లేదు


- భువనగిరిలో విద్యార్థినీల ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి
- తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- వార్డెన్, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేయాలి
- భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ పద్మ



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు భద్రత లేదని, పిల్లల తల్లిదండ్రులకు భరోసా కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ..శనివారం రాత్రి భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో కోడి భవ్య, వైష్ణవి అనే పదో తరగతి విద్యార్థినీలు ఆత్మ హత్య చేసుకోవడంతో హాస్టళ్ల దుస్థితి బయటపడిందన్నారు. ఈ ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి, తక్షణమే మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు రాసిన సూసైడ్ నోట్‌పై బాధిత కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే హాస్టల్ వార్డెన్ శైలజారెడ్డితో పాటు సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మిగతా పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా హాస్టల్ చుట్టూ తగిన భద్రతను కల్పించాలని సూచించారు. విద్యార్థినీల మధ్య ఏర్పడిన ఘర్షణల కారణంగానే సూసైడ్ చేసుకున్నారని వార్డెన్, ఇతర సిబ్బంది చెప్పే మాటలు నమ్మశక్యంగా లేవని, ఇవి హత్యలా? ఆత్మహత్యలా? అనే విషయం తేలాలంటే విచారణ చేపట్టాలన్నారు. అందుకు కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి అఘాయిత్యాలకు గురికాకుండ వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెర్క సునీత, పీడీఎస్‌యూ (ప్రభంజనం) స్టాలిన్, ఇష్టా షేక్ షావలి, మహమ్మద్ రషీద్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు, 2024 సంవత్సరంతో 30 ఏండ్లు అయినందున ఆదివారం అదే స్కూల్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని 30 ఏండ్లనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెంకట్రామ్ రెడ్డి, బాపురెడ్డి, హన్మంత్‌రావు, మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి, ఉమాదేవి, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక దృష్టి

- రవాణాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్
- జిల్లావ్యాప్తంగా 220 వాహనాలపై కేసులు నమోదు
- ట్యాక్స్‌లు, ఫెనాల్టీ రూపంలో 15.07లక్షలు వసూలు

> ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై రవాణాశాఖ ప్రత్యేక దృష్టిసారించింది. ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ.. త్రైమాసిక పన్నులు కట్టకుండా తిరుగుతున్న వాహనాలపై గట్టి చర్యలు తీసుకుంటు న్నారు. ఇప్పటికే పలు వాహనాలపై కేసులు నమోదు చేసి.. జరిమానా వసూలు చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో అధికారులు మరింత స్పీడ్ పెంచారు. దీంతో కొంతమంది స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. మీసేవ, ఆర్టీఏ ఆఫీసులకు పరుగులు పెడుతున్నారు. అంతేగాక తమ వాహనాలపై ఉన్న పెండింగ్ ట్యాక్స్‌లను క్లియర్ చేస్తున్నట్టు ఆర్టీఏ అధికార వర్గాలు చెబుతున్నాయి.


(ఫైల్)

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ పరిధిలో సుమారు 5లక్షల వరకు రవాణా వాహనాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 2 లక్షల వరకు లారీలు ఉండగా.. సరుకు రవాణా రంగంలో కీలకమైన లారీల్లో చాలా వరకు ఎప్పటికప్పుడు పన్ను చెల్లించి రవాణాశాఖ నుంచి క్లియరెన్స్ పొందుతున్నాయి. అలాగే మరో పది వేలకుపైగా స్కూల్ బస్సులు, ప్రయివేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు, తదితర వాహనాలు సైతం సకాలంలో పన్ను చెల్లిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. అయితే చాలావరకు తేలికపాటి రవాణా వాహనాల కేటగిరీ కిందకు వచ్చే టాటాఏసీలు, డీసీఎంలు, మినీ బస్సులు, మ్యాక్సీక్యాబ్‌లు వంటి వాహనాలే ఎక్కువగా సకాలంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో గ్రేటర్ పరిధిలోని జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటివరకు వందలాది ట్రాన్స్‌పోర్టు వాహనాలపై కేసులు నమోదు చేసి.. జరిమానాలు వసూలు చేశారు. హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ జేటీసీ సి.రమేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఖైరతాబాద్, మలక్‌పేట్, సికింద్రాబాద్, మెహిదీపట్నం, బండ్లగూడలోని కార్యాలయ పరిధిలో ఇప్పటివరకు 220 వాహనాల సీజ్ చేయగా.. వాటి నుంచి కౌపౌండింగ్ ఫీజు కింద రూ.4.69లక్షల వసూలు చేయగా.. ట్యాక్స్ రూపంలో 10.38 లక్షలు రాబట్టారు.

పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించండి

రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని, ట్యాక్స్ చెల్లించకుండా రోడ్డు మీద తిప్పడం నిబంధనలకు విరుద్ధం. నిబంధనలకు విరుద్ధంగా ట్యాక్స్ చెల్లించని వాహనాలను సీజ్ చేయనున్నారు. కాబట్టి వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన పెండింగ్ ట్యాక్స్‌లు దగ్గరల్లోని మీసేవ, ఈ-సేవ కేంద్రాలకు వెళ్లి చెల్లించి.. ప్రభుత్వానికి సహకరించాలని రవాణాశాఖ ఉన్నతాధికారులు కోరారు.

జోన్ల వారిగా కేసుల వివరాలు ఇలా..

జోన్	కేసులు	టాక్స్ అమౌంట్	సీఎఫ్ అమౌంట్
సెంట్రల్	76	401115	184020
నార్త్	52	171600	114620
ఈస్ట్	40	154180	79770
సౌత్	36	145880	51430
వెస్ట్	16	165525	39480
మొత్తం	220	1038300	469320

మార్చి 10న 'కిడ్నీ'రన్



- పోస్టర్ ఆవిష్కరించిన వైద్యులు
- అందరికీ కిడ్నీ ఆరోగ్యమే లక్ష్యం
- ఆ దిశగా అవగాహన పెంచేందుకు రన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా మార్చి 10వ తేదీన ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో కిడ్నీరన్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆస్పత్రి ప్రాంగణంలో ఆవిష్కరించారు. అన్ని వయస్సుల వారూ తమ కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, అందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఈ కిడ్నీరన్ నిర్వహిస్తున్నట్టు ఏఐఎన్‌యూ ఆస్పత్రి హైటెక్ సిటీ శాఖ అధిపతి, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ దీపక్ రాగూరి తెలిపారు. ఈ రన్ కిడ్నీ ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి, ఆరోగ్యవంతంగా ఉండాలనే సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమం. కిడ్నీల ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించడానికి, ప్రజలను ప్రేరేపించడానికి అంకితమైన కార్యక్రమం ఇది. ఈ రన్‌కు అంబాసిడర్లుగా.. అభినవ్ పాఠక్, జొహన్నా, శ్రవణ్ ద్విభాష్యం, పూనమ్ మెట్టా, సుభాష్ రెడ్డి, సంతోష్ మల్లారెడ్డి, సంతోషి తమ్ముకర్, మల్లికార్జున్, దేవయాని, పింకీ, రాజ్ సీహెచ్ పాల్గొంటారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ రాగూరి మాట్లాడుతూ "ప్రపంచ కిడ్నీ డేను పురస్కరించుకుని ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీలో కిడ్నీ హెల్త్‌కు పతాకదారులుగా ఉన్న మేం "ఏఐఎన్‌యూ కిడ్నీ రన్" పేరుతో కిడ్నీ ఆరోగ్య అవగాహనను పెంపొందించడానికి వార్షిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే నాలుగో ఎడిషన్‌లో మూడు వేల మందికి పైగా రన్నర్లు పాల్గొంటారని అంచనా వేస్తున్నాం. ఈ ఏడాది ప్రపంచ కిడ్నీ డే థీమ్.. అందరికీ అందుబాటులో కిడ్నీ ఆరోగ్య సంరక్షణ" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ క్రాంతికుమార్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ వరుణ్ మామిడి పాల్గొన్నారు.


బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ జన్మదినం సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ,కాప్రా


కేటీఆర్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న సింగిడి సోమశేఖర్‌రెడ్డి

కార్మిక మహిళా సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-శామీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం కార్మిక మహిళా సమాఖ్య 2024 నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ కే. మస్తాన్‌బీ, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎస్ కె. మీరాలను అభినందించారు. పేదల కోసం, సమాజ హితం కోసం పోరాడుతున్న వారి సేవలు ఎప్పటికీ శాశ్వతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక మహిళా సమాఖ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు బి.ముస్తాబాయి, టీజేఎస్. మీరా, జిల్లా అధ్యక్షులు. భద్రగామ ఆంజనేయులు, టీజేఎస్ జిల్లా నాయకులు అవినాష్‌రావు ఎస్ కే. బాదర్, టీజేఎస్ మహిళా విభాగం కన్వీనర్ ఎం.గీతాంజలి పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కొనసాగించాలి



- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మాణిక్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మాణిక్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం దోమలగూడలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. అంతకుముందు సంఘం పతాకాన్ని మాజీ ప్రధాన కార్యదర్శి పి. ఇంద్రజిత్ ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యఅతిథి మాణిక్ రెడ్డి మాట్లాడుతూ టెట్ విషయంలో సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ సంఘం బలంగా ఉంటేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని, అందుకోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ మార్చిలో జరుగబోయే రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని, జిల్లాలో బలమైన సంఘంగా టీఎస్‌యూటీఎఫ్‌ను నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రాజారావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ గత సంవత్సర కాలంగా చేపట్టిన కార్యకలాపాల నివేదికను జిల్లా కోశాధికారి వినయ్ కుమార్, ఆర్థిక, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ నివేది కను, ఉపాధ్యక్షులు రేణు మహిళా కమిటీ నివేదికను, జిల్లా ఆఫీస్ బేరర్లు పలు తీర్మానాలను ప్రవేశ పెట్టారు. వివిధ మండలాల బాధ్యులు నివేదికలపై చర్చిం చి ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహారెడ్డి, మైనార్టీ రెసిడెన్షియల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా ఆఫీస్ బేరర్లు కవిత, విశాలి, విద్య, బాషా, రమేష్ బాబు, మధుసూదన్ రావు, రఘునాథ్ బాబు, వెంకటేశ్వర్లు, జగన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే, కార్పొరేటర్ కృషితో నీటి సమస్యకు పరిష్కారం'



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ భగయత్ వెంకట సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని సాయికృష్ణ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్‌కు విన్నవించారు. కాలనీల్లో నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న ప్రజలు వాటర్ పైప్ లైన్ లేక ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లారు. వారు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం వాటర్ పైప్లైన్ ఎక్స్టెన్షన్ కోసం జలమండలి అధికారులు పైప్‌లైన్ వర్క్ చేశారు. దీంతో సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి, 9వ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోవింద్, విజేందర్ రెడ్డి, అశోక్, శ్రీను, ఐలేష్ యాదవ్, చంద్రం, చారి, కృష్ణ, నవీన్, విజయ, రజిత పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీసులో యూనియన్ అధ్యక్షురాలు ఎ.హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాలను ఇంటింటికీ వెళ్లి క్యాంపెయిన్ చేయాలన్నారు. కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, 3 ఐఎస్‌ఓయులు, బీఆర్టీయూ, టీఎన్టీయూసీ, ఏఐటీయూసీ, ఉద్యోగ సంఘాల ఆలిండియా ఫెడరేషన్లు, స్కీమ్ వర్కర్ల ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెం) పిలుపునిచ్చాయని, ఈ సమ్మెలో తమ సంఘం కూడా పాల్గొంటుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయినా ఆశా వర్కర్ల సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దు చేయాలని, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ పదేండ్ల కాలంలో అనేకసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని ఆశాలు కోరినా.. కేంద్రం పట్టించుకోలేదన్నారు. పైగా ఎన్‌హెచ్ఎం స్కీంలకు బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్లు 18 ఏండ్ల నుంచి పేద ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. గతంతో పోలిస్తే పని గంటలు, పని భారం పెరిగింది.. కానీ తమకు ఫిక్సిడ్ వేతనం మాత్రం నేటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించలేదన్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేంత వరకు ఆశాలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పనులు చేస్తున్నారన్నారు. డెలివరీల నేపథ్యంలో 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద పడిగాపులు గాస్తున్నారని, ఇంత పని చేస్తున్నా పారితోషికాలు చెల్లించేటప్పుడు షరతులు విధించడం వల్ల అతి తక్కువ డబ్బులు అందుతున్నాయని తెలిపారు. ఓ పైపు పనిభారం పెరిగితే.. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు. ఈ పరిస్థితిలో కనీస వేతనం రూ.26వేలు ఉంటేనే ఒక కుటుంబం బతికే పరిస్థితి ఉంది, కానీ కేంద్ర ప్రభుత్వం ఆశాలకు కేవలం రూ.3వేలు మాత్రమే చెల్లిస్తున్నట్టు తెలిపారు. 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం మాత్రమే భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం చెల్లించాలని, పీఎఫ్, సీఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని నిర్ణయం చేసిందని, పదేండ్లు దాటినా కేంద్రం నేటికీ వీటిని అమలు చేయడం లేదన్నారు. పైగా ఎన్‌హెచ్ఎం స్కీంలకు 60శాతం బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ విధానాల వల్ల ఆశాలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం స్కీం, ఆశాల పట్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాలను నిరసిస్తూ ఎన్‌హెచ్ఎం స్కీం బడ్జెట్‌ను పెంచాలని, ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జరిగే దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కీసర ఆశా యూనియన్ నాయకురాలు రాధ, జయప్రద, యూనియన్ నాయకురాలు కోమలత, ఇతర ప్రాంత ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ 13 హైదరాబాద్
మానవి
సోమవారం
5 ఫిబ్రవరి 2024
www.navatelangana.com



యువ మహిళా నాయకులు

నేటితరం అమ్మాయిలు ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తున్నారు. సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కోరుకుంటున్నారు. దాని కోసం ఎంతో శ్రమిస్తున్నారు. అచంచలమైన ఆత్మ విశ్వాసంతో అడుగులు ముందుకు వేస్తున్నారు. తమ భవిష్యత్తును రూపొందించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాంటి నలుగురు స్ఫూర్తిదాయక యువ మహిళా నాయకుల గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం...

బోటిక్ నిర్వాకురాలిగా...



బర్వానీలోని బిజాసన్ గ్రామానికి చెందిన **కౌశల్య దావర్** 26 ఏండ్ల వ్యవస్థాపక శక్తి. ఆమె తన సంఘంలో ఓ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచింది. తన పరిమిత విద్యావకాశాలను ఉపయోగించుకొని బోటిక్ షాప్ నడుపుతోంది. ట్రాన్స్‌ఫార్మ్ రూరల్ ఇండియా (TRI) వారి మద్దతు కూడా పొందింది. TRIకి చెందిన యూత్ ఫెలో రీనాతో కలిసి పని చేసి తన సామర్థ్యాన్ని దేశం గుర్తించేలా చేయగలిగింది. ఫలితంగా యాక్సిలరేటెడ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (AEDP)లో తన పేరు నమోదు చేసుకోగలిగింది. TRI మార్గదర్శకత్వంతో కౌశల్య తన వ్యాపారాన్ని విజయవంతంగా నడుపుతోంది. సాంకేతికతను ఉపయోగించుకుని డిజిటల్ చెల్లింపు పద్ధతులను ప్రారంభించింది. కెనరా బ్యాంక్ నుండి ముద్రా స్కీమ్ రుణం తీసుకుని తన వ్యాపారాన్ని ఎంతో అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు తన లాంటి అమ్మాయిలకు ఉపాధి కల్పిస్తుంది. తన వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసి మరికొంత మంది అమ్మాయిలకు ఉద్యోగాలు అందిస్తూ తన పిల్లలకు మంచి విద్యను అందించాలని ఆమె భావిస్తుంది.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా



బీహార్‌లోని నవాడా జిల్లాలోని రాజౌలీ సబ్‌డివిజన్‌లోని అమవాన్‌లో జన్మించిన **అన్ను కుమారి** తన 20 ఏండ్ల వయసులో పెండ్లిని ధిక్కరించింది. తర్వాత తన నివాసానికి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీహార్ పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో చేరి తన జీవితానికి ఓ మంచి మార్గాన్ని ఏర్పరచుకుంది. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం శ్రమించింది. జాతీయ స్థాయిలో పని చేసే ఎన్‌జీఓ అయిన పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన కిషోరి సమూహ్ కార్యక్రమంలో ఆమె చురుగ్గా పాల్గొనడంతో అన్ను ప్రయాణం ప్రారంభమైంది. ఈ సంస్థ బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ, పోషకాహారం, ఆరోగ్యంపై శిక్షణ ఇవ్వడంలో కీలకంగా పని చేస్తోంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గట్టిగా పని చేస్తున్న అన్నూ, స్థానిక అధికారులకు తక్షణమే సమాచారం అందిస్తూ తన గ్రామంలో అలాంటివి జరగకుండా పూర్తిగా నివారించగలిగింది. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాలో బ్లాక్ కోఆర్డినేటర్ అయిన షీలా దేవి మార్గదర్శకత్వంలో అన్నూ తన వివాహం కంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చింది. ఈ నిర్ణయం ఆమెను పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కెరీర్ ప్రారంభించేలా చేసింది. అంతేకాదు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనే యువతులకు అండగా నిలబడుతోంది. యువ వేదిక అయిన కిషోరి సమూహ్‌లో ముఖ్యమైన సభ్యురాలిగా కూడా నిలిచింది.


మహిళల ఉచిత ప్రయాణం కోసం...



ఒడిశాకు చెందిన 22 ఏండ్ల **ప్రాచీ మిశ్రా**.. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సాధికారత కల్పించేందుకు విశేష కృషి చేస్తున్న #FreeBusForWomen ఆన్‌లైన్ ప్రచారంలో ముందంజలో ఉంది. అచంచలమైన దృఢ సంకల్పంతో మహిళలకు అవసరమైన చైతన్యం, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఉపాధి అవకాశాలకు అందించడంలో ఆమె చురుగ్గా పని చేస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వాలు ఎంత ప్రయత్నించినా ఆర్థిక పరిమితులు, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో చాలా మంది బాలికలు, మహిళలు ఇప్పటికీ అడ్డంకులను ఎదుర్కొంటూనే ఉన్నారని ఆమె అంటుంది. ఆ అడ్డంకుల ఫలితంగా వారి జీవితాల్లో ఎలాంటి మార్పూ లేక పేదరికంలోనే మగ్గిపోతున్నారు. కాబట్టి ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు కాంప్లిమెంటరీ పాస్‌లు అందించాలని, అదనపు జిల్లాలకు ఈ సేవలను విస్తరించాలని ప్రాచీ తన ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా ఒడిశా ముఖ్యమంత్రికి, వాణిజ్య, రవాణా శాఖ మంత్రిని కోరింది. ప్రస్తుతం ఈ సదుపాయం కేవలం నాలుగు నగరాలకే పరిమితమైంది. ఫ్రీ బస్ అనేది అందరికీ అందుబాటులో ఉంటే మహిళల అభివృద్ధికి ఉపయోగంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.

పర్యావరణ పరిరక్షణ కోసం...

దుబాయ్‌లో జరిగిన 28వ ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు సదస్సు (COP28)లో ప్రసంగించడానికి గూగుల్‌చే ఆహ్వానించబడిన ఏకైక భారతీయురాలు ఆమె. మహారాష్ట్రలోని థానేకి చెందిన నటి, యూట్యూబర్. అలాగే సోషల్ మీడియాను ఉపయోగించుకుంటూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది **ప్రజక్తా కోలీ.** UNDP ఇండియా యూత్ క్లైమేట్ ఛాంపియన్ హోదాలో సేవలందిస్తూ, ప్యానల్ డిస్కషన్‌లలో చురుగ్గా పాల్గొంటుంది. వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్, జీవవైవిధ్య నష్టం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం తన లక్ష్యంగా పెట్టుకుంది. పేద, అట్టడుగు వర్గాలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో నిత్యం అవగాహన కల్పిస్తుంది. ఈ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో ప్రభుత్వాలు, సంఘాలు, వ్యక్తులు తీసుకోవల్సిన బాధ్యతను వారికి అర్థమయ్యేలా వివరించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. దీని కోసం ఐక్యంగా కలిసి పని చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.



పరగడుపున బొప్పాయి తింటే...

బొప్పాయి పండులో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్ వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఆరోగ్యాన్ని మెరుగు పరచేందుకు దోహదం చేస్తాయి. అయితే రోజూ ఖాళీ కడుపుతో ఒక గిన్నె బొప్పాయిని తీసుకోవడం వల్ల సరైన ఆరోగ్యాన్ని పొందవచ్చు. అంతే కాకుండా బొప్పాయి శరీరాన్ని సహజంగా డిటాక్సిఫై చేయడానికి సహాయపడుతుంది. బొప్పాయి పండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఉదయం పూట బొప్పాయి పండును తినడం వల్ల ఆకలి బాధలను దూరం చేసుకోవచ్చు. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను ఇస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం నుండి ఉపశమనంతో పాటు జీర్ణక్రియకు సహాయ పడుతుంది. అదెలాగో తెలుసుకుందాం...



- శరీరంలో జీర్ణక్రియ మందగించినపుడు బొప్పాయిని తీసుకోవాలి. ఇందులోని పాపైన్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరచేందుకు దోహద పడుతుంది.
- రక్తంలో చక్కెర స్థాయిని మెరుగు పరుస్తుంది. బొప్పాయిని భోజనం తర్వాత రెండు గంటలు వేచి ఉండి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే స్పైక్‌లను నివారించేందుకు సహాయపడుతుంది, మెరుగైన గ్లైసెమిక్ నియంత్రణ అందిస్తుంది.
- భోజనం చేసిన తర్వాత త్వరగా ఆకలిగా అనిపిస్తే, బొప్పాయి తీసుకోవడం వల్ల కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది, త్వరగా ఆకలి వేయదు.
- బరువు నియంత్రణలో ఉంచుకోవాలనుకుంటే ఇది అద్భుతమైన పండు.
- బొప్పాయి పండు తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పండు తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచుతుంది.

ఇవి ఎక్కువగా తీసుకుంటే జుట్టురాలుతుంది.. జాగ్రత్త!

ఆరోగ్యంగా, దృఢంగా జుట్టు పెరగాలని, ఉండాలని అందరూ కోరుకుంటారు. ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుందనేది నిజమే కాని మనం ఇష్టంగా తినే కొన్ని ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా ఆ ప్రభావం జుట్టు మీద పడి రాలిపోయే ప్రమాదం ఉంది. అవేంటంటే...

- జంక్ ఫుడ్స్‌లో తరచుగా సంతృప్త, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి కారణమవుతాయి. గుండె జబ్బులను కలిగిస్తాయి. వీటితో పాటు జుట్టు రాలడానికి కూడా కారణమవుతాయి.
- ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకున్నా, జుట్టుపై ప్రభావం పడుతుంది. ఆయిల్ ఫుడ్స్ స్కాల్ప్‌ను జిడ్డుగా మారుస్తాయి. తద్వారా రంధ్రాలు మూసుకుపోతాయి ఫోలికల్స్‌ను చిన్నవిగా చేస్తాయి.



- గుడ్డు తినడం శరీరానికి, జుట్టుకు మంచిదే. పచ్చి గుడ్డు లోని తెల్లసొన జుట్టుకు అప్లై చేసుకుంటే జుట్టు మృధువుగా, దృఢంగా పెరుగుతుంది కూడా. కానీ గుడ్డులోని తెల్లసొన పచ్చిగా తిన కూడదు. ఈ తెల్లసొనలో కెరాటిన్ ఉత్పత్తికి సహాయపడే బయోటిన్ అనే విటమిన్ లోపం ఉంటుంది. ఇది జుట్టుకు హాని చేస్తుంది.
- డైట్ సోడా డైట్ సోడాల్లో అస్పర్టమే అనే కృత్రిమ స్వీటెనర్ ఉంటుంది, ఇది ఫోలికల్స్‌ను దెబ్బతీస్తుందని పరిశోధకులు కనుగొన్నారు.
- చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరమని అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఇది ఆరోగ్యానికే కాదు, జుట్టుకు కూడా సమస్యగానే మారుతుందట. అదెలాగంటే ఉబకాయానికి, మధుమేహానికి ఇన్సులిన్ తగ్గడం. ఈ ఇన్సులిన్‌ను నిరోధించే వాటిలో ప్రధాన కారకం చక్కెర, స్టార్చ్, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లలో అధికంగా ఉండే ఆహారం. ఆహారాలు అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలు ఇన్సులిన్ స్పైక్‌కు కారణమ వుతాయి. శుద్ధి చేసిన పిండి, రొట్టె, చక్కెర వంటి ఆహారాలు అన్నీ అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలు. ఈ ఆహారాలు హార్మోన్ల అసమతుల్యతకు కారణ మవుతాయి. ఇన్సులిన్, ఆండ్రోజెన్‌లలో స్పైక్‌ను కలిగిస్తాయి. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయి.
- అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడి జుట్టు రాలిపోతుంది.

16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

(మొదటిపేజి తరువాయి)

కోల్పోతున్నారని చెప్పారు. అదే సమయంలో నిజవేతనాలు కూడా పడిపోతున్నాయని వాపోయారు. మతం, కులం పేరుతో ప్రజల్ని చీల్చి తన విధానాలను బీజేపీ అమలు చేసుకుంటూ పోతున్నదని విమర్శించారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న జరిగే సమ్మెను, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ..కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించివేస్తున్నదని విమర్శించారు. ఫెడరలిజం స్థానంలో నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నదని చెప్పారు. బీజేపీ యేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా వేధిస్తున్నదని విమర్శించారు. గవర్నర్ల వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకోవడాన్ని తప్పుబట్టారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..ఫెడరలిజాన్ని రక్షించుకుందాం నినాదంతో కేరళ సీఎం పినరయి విజయన్ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈ నెల 8న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రాష్ట్రంలోనూ సంఘీభావంగా ప్రదర్శనలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తుంటే కేరళ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని ఉదహరించారు. త్రివేండ్రం ఎయిర్‌పోర్టును ఆదానీ గ్రూపునకు అప్పగించడాన్ని నిరసిస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసులు వేసిందని తెలిపారు. కేరళలోని ప్రజా మోడల్ పాలనను అమలు చేస్తుంటే..ప్రధాని మోడీ సొంతరాష్ట్రమైన గుజరాత్‌లో కార్పొరేట్ మోడల్ పాలనను అమలు చేస్తున్నారని విమర్శించారు. ఇది కేరళపైనే కాదు..అన్ని రాష్ట్రాల హక్కులపై జరుగుతున్న దాడిగా పరిగణించాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, సామాజిక వేత్తలు 16న జరిగే గ్రామీణ బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోడీ సర్కారు మోసం చేస్తున్నదని విమర్శించారు. కనీస మద్దతు ధర చట్టాన్ని ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. రుణమాఫీ, ఎరువుల సబ్సిడీ విషయంలో పూర్తిగా రైతులకు అన్యాయం చేసిందని విమర్శించాయి. ప్రజలకు, రైతులకు నష్టం చేసే విద్యుత్ సవరణ బిల్లును చర్చ పెట్టకుండా ఆమోదించుకోవడాన్ని తప్పుబట్టారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్, కార్యదర్శి జె.వెంకటేశ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రైతు సంఘం సహాయకార్యదర్శి ఎం.శోభన్, తదితరులు పాల్గొన్నారు.

రైస్ పాలసీపై కేంద్రం పునరాలోచించాలి

(మొదటిపేజి తరువాయి)

బియ్యాన్ని ఇస్తే బాగుంటుందని సూచించారు. నిషేధం ఎత్తేసే అన్ని రకాల పంటలను పండించే రైతులకు మేలు కలుగుతుందన్నారు. హైదరాబాద్ లో జూన్ 4 నుంచి 6 వరకు జరిగే సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా 400 మంది నుంచి 600 మంది వరకు శాస్త్రవేత్తలు, మార్కెట్ నిపుణులు తదితరులు హాజరుకానున్నట్టు వెల్లడించారు. ఈ సమ్మిట్ రైతాంగానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మార్కెట్ అవకాశాలపై అవగాహన పెంచుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

35 శాతం ఓట్లు..10 సీట్లు మా లక్ష్యం

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 35 శాతం ఓట్లు, పది సీట్లే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌కు ముందు ఆనవాయితీగా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగం నూతన ఒరవడి అన్నారు. బీఆర్‌ఎస్-కాంగ్రెస్ రెండూ తోడు దొంగ పార్టీలేనని విమర్శించారు. కాళేశ్వరంతో పాటు ఓఆర్‌ఆర్, ధరణి, బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతికి మూలస్తంభాలు అని చెప్పిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు.

పేదలకు భూములు పంచేంతవరకు పోరాటం ఆగదు..

నవతెలంగాణ - కరీంనగర్

జగిత్యాల జిల్లాలో వందలాది ఎకరాల్లో సుమారుగా 15 వేల మంది పేదలను సమీకరించి, భూ పోరాటం చేసిన తొమ్మిది మంది నాయకులు కరీంనగర్ జిల్లా జైలులో 20రోజులుండి ఆదివారం బెయిల్‌పై విడుదలయ్యారు. 20రోజులుగా జైల్లో ఉండి, పేదల కోసం పోరాటం చేసి విడుదలైన రమేష్, సులోచన, హేమలత, పోచయ్య, శంకర్, నాగరాజు, తదితరులకు సీపీఐ(ఎం) రాష్ట్ర, కరీంనగర్ జిల్లా నాయకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం చేసిన నాయకులు, పేదలపై అక్రమంగా కేసులు పెట్టి 20 రోజులుగా జైల్లో నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు, బెదిరింపులు ఉద్యమాలను ఆపలేవని.. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కేంతవరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తామని స్పష్టంచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులను వదిలేసి, పేదలకు ఇంటి జాగాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న వారిని ప్రభుత్వం నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికులకు, పేదలకు సీఐటీయూ అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహకారం అందించాలని కోరారు. కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధులు కక్షపూరితంగా ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలనే కుట్రతో పేదలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ రూపొందించి పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేంత వరకు పోరాడుతామని అన్నారు. పేదలు, భూపోరాట నాయకుల తరపున కేసు వాదించి, బెయిల్ ఇప్పించిన వకీల్ బీమా సాహెబ్‌కి ప్రజాసంఘాల తరపున అభినందనలు తెలియజేసి, పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి, వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, ఎడ్ల రమేష్, నరేష్ పటేల్, నాయకులు పుల్లెల మల్లయ్య, జి.తిరుపతి, తిప్పారపు సురేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలు విస్తృతమవ్వాలి

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వాలు ప్రపంచ కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా పాలన చేస్తున్నాయని వివరించారు. మంచిపుస్తకం, రెడ్ బుక్ డే సంయుక్త ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సభను ఆన్‌లైన్ వేదికగా నాగార్జున యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మంచి పుస్తకం సమన్వయకర్త, న్యాయవాది కొండూరు వీరయ్య వక్తలను పరిచయం చేశారు. ప్రపంచంలో మార్పు రావాలని కారల్‌మార్క్స్ కోరుకుంటే లెనిన్ ఆచరణలో రష్యా విప్లవం ద్వారా చూపించారని కొనియాడారు. విప్లవ పోరాటాన్ని సరైన మార్గంలో తీసుకుపోవడంలో లెనిన్ విజయవంతమయ్యారన్నారు. లెనిన్ తన జీవిత కాలంలో విస్తృత అధ్యయనం ద్వారా రచనలు చేశారనీ, అవన్నీ విప్లవోద్యమ నిర్దేశిత అవసరాలు తీర్చడానికే తప్ప పాండిత్య ప్రదర్శన కోసం చేయలేదని చెప్పారు. ఉద్యమాన్ని, పార్టీ నిర్మాణాన్ని వేరు చేసి చూడకూడదన్నారు. ఉద్యమలక్ష్యానికి అనుగుణంగా నిర్మాణం ఉంటుందనీ, నిర్మాణ సామర్థ్యానికి లోబడి ఉద్యమ పురోగతి ఉంటుందని వివరించారు. ఆయన రచనలను పరిశీలిస్తే రష్యా విప్లవ గమనంలోని ఒక్కో ఘట్టం ముగింపు, ప్రారంభం కనిపిస్తాయని గుర్తుచేశారు. లెనిన్ రచనలను అధ్యయనం చేసేటప్పుడు వాటి ఆవశ్యకత, చారిత్రక పరిస్థితులు, ఉద్యమ అవసరాలు, తదితరాలను గమనంలో పెట్టుకుని చదవాలని సూచించారు. మార్క్సిస్టు రచయిత, విశ్లేషకులు పాల్ లీ బ్లాంక్ మాట్లాడుతూ..లెనిన్ విప్లవోద్యమం పట్ల ఎంత అకుంఠిత దీక్షను కలిగి ఉన్నాడో విప్లవ శ్రేణుల పట్ల కూడా అంతే ఆదరాభిమానాలను కలిగి ఉన్నాడని కొనియాడారు. విప్లవోద్యమ పురోగమనంలో సహచరులతో లెనిన్‌కు నెలకొన్న భిన్నాభిప్రాయాలు రాజకీయపరమైనవే తప్ప వ్యక్తిగతం కాదని ఆయన జీవితాన్ని అధ్యయనం చేస్తే తెలుస్తుందన్నారు. విప్లవోద్యమాన్ని నిర్మించే క్రమంలో ఏ సానుకూల అంశం, పద్ధతి, ముందుకొచ్చినా దాన్ని స్వీకరించేంత విశాల మనస్సు కలిగిన విప్లవ నేత లెనిన్ అని కొనియాడారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మితవాదులు ఫాసిస్టు ధోరణులున్న శక్తులు పేట్రేగుతున్న తరుణంలో లెనినిస్టు ఆచరణ విప్లవోద్యమాలకు, ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాలకు కరదీపికగా ఉంటుందని నొక్కి చెప్పారు. లెఫ్ట్‌వర్డ్ సంపాదకులు విజయప్రసాద్ మాట్లాడుతూ..సమకాలీన ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి మార్క్సిస్టు అధ్యయనం ఎంత అవసరమో దాన్ని మార్చడానికి లెనినిజం అంతే అవసరమన్నారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ కమ్యూనిస్టు పార్టీలు విప్లవమే అంతిమ లక్ష్యంగా..సమకాలీన ఆర్థిక, సామాజిక, అంతరాలను, వివక్షను ప్రతిఘటించేందుకు సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పనిచేయడమే లెనిన్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఖమ్మం కాంగ్రెస్ టిక్కెట్‌కు పోటాపోటీ

(మొదటిపేజి తరువాయి)

మంత్రుల్లో ఇద్దరి కుటుంబీకుల్లో ఎవరికి టిక్కెట్ అనేదానిపై ఆసక్తి నెలకొంది. డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని ఖమ్మం టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మందీమార్బలంతో కార్ల ర్యాలీగా హైదరాబాద్ తరలివెళ్లి ఆమె శనివారం దరఖాస్తు సమర్పించారు. మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి తరపున ఎలాంటి హడావుడి లేకుండా ఆయన మద్దతుదారులు దరఖాస్తు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ కూడా దరఖాస్తు చేయాలని భావించినా చివరి నిమిషంలో వారు విరమించుకున్నట్టు తెలుస్తున్నది. వీరితో పాటు రాయల నాగేశ్వరరావు, రేణుకాచౌదరి, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వి. హనుమంతరావు పేర్లు వినిపిస్తున్నాయి. కాగా, ఒక దశలో ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలనే డిమాండ్‌లు వినిపించాయి. సోనియాగాంధీ పోటీ చేయని పక్షంలోనే తాము బరిలో ఉంటామని పలువురు ప్రకటించారు.

డబ్బు.. పొత్తుల ఆధారంగానే టిక్కెట్‌కు చాన్స్

ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌కు ఎంత అనుకూల పరిస్థితులు ఉన్నా డబ్బు, పార్టీల పొత్తులు కూడా కీలకంగా మారనున్నాయి. ఎందుకంటే ఈ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా, ప్రస్తుత ఎంపీ నామ నాగేశ్వరరావు పోటీలో ఉంటారని ఇప్పటికే ఆ పార్టీ ప్రకటించింది. ఈ దృష్ట్యా ఆయనకు దీటుగా డబ్బులు వెచ్చించగల నాయకుడికే టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో నామ 1.60 లక్షల పైచిలుకు ఓట్లతో గెలిచారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో టీడీపీ, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఓట్లు కూడా ఉన్నాయి. కాబట్టి లోక్‌సభ ఎన్నికల్లో వీటిలో ఏ పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేది కూడా కీలకం. ఈ పార్టీలే కాక ఇండియా కూటమిలో ఉన్న దృష్ట్యా సీపీఐ(ఎం) పొత్తు కూడా ప్రధానంగా మారే అవకాశం ఉంది. వీటన్నింటినీ బేరీజు వేసుకునే అభ్యర్థుల ఎంపిక ఉండే చాన్స్ ఉంది. కాబట్టి అభ్యర్థులెందరు ఉన్నా అధిష్టానం మాత్రం భారీ విజయమే లక్ష్యంగా ఖమ్మం అభ్యర్థిని ప్రకటిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. ఇవన్నీ ఒకెత్తయితే పోటీకి పలువురు ముఖ్యనేతలు, వారి కుటుంబ సభ్యులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా కాంగ్రెస్‌లో విభేదాలు తలెత్తకుండా జాగ్రత్త పడాల్సిన ఆవశ్యకతను తోసిపుచ్చలేమని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయి.

బీజేపీ మరోసారి గెలిస్తే దేశానికే విపత్తు

(మొదటిపేజి తరువాయి)

కూటమి కామన్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందిస్తామనీ, పార్టీ తరపున మ్యానిఫెస్టో రూపకల్పనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని చెప్పారు. అయోధ్యలో రామాలయ అంశాన్ని బీజేపీ దూకుడుగా ప్రచారం చేస్తున్నదనీ, బాబ్రీ మసీదు కూల్చివేతలో నేరస్థునిగా ఉన్న అద్వానీకి భారతరత్న ఇచ్చారన్నారని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న సమ్మెకు తమపార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలనీ, విశ్వవిద్యాలయాల్లో డి రిజర్వేషన్స్ ఇవ్వాలని జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానం చేశామన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమి నేతలకు ఒక గుణపాఠం కావాలని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సక్రమంగా సీట్ల సర్దుబాటు జరగలేదని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ప్రజలు నితీష్‌కుమార్‌కు గుణపాఠం చెప్తారని అన్నారు.

మ్యానిఫెస్టో కమిటీ ఏర్పాటు

వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీపీఐ జాతీయ సమితి 'ఎన్నికల మ్యానిఫెస్టో' కమిటీని ఏర్పాటు చేసింది. ఆపార్టీ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ కౌర్, డాక్టర్ బి.కె.కంగో, నాగేంద్రనాథ్ ఓజా, జాతీయ కార్యవర్గ సభ్యులు అనీరాజా, రాజ్యసభ సభ్యులు పి.సందోష్ కుమార్‌లను కమిటీ సభ్యులుగా నియమించారు.

కాంగ్రెస్‌వి 420 హామీలు

(మొదటిపేజి తరువాయి)

కేసీఆర్ పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఆయన లాగా తాము కూడా మాట్లాడగలమని, తిట్టగలమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమ మంచికే వచ్చాయి అనుకుంటున్నట్టు చెప్పారు. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుందని కాంగ్రెస్‌ను ఉద్దేశించి అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా చూపించినా సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఓటమిని జీర్ణించుకోలేక తమ కార్పొరేటర్లకు ఫోన్లు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును ఉద్దేశించి అన్నారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసానిచ్చారు. మల్కాజిగిరి లోక్‌సభ టికెట్‌ను అధిష్టానం ఎవ్వరికి కేటాయించినా అందరూ కలిసి కట్టుగా పని చేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంటీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చామకూర భద్రారెడ్డి, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డిజిజన్ అధ్యక్షులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం నిలబడతాం

రాంచీ : గిరిజనుల హక్కుల కోసం నిలబడతామని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా జార్ఖండ్‌లో ఆయన పర్యటించారు. ధనబాద్ జిల్లాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. 'జల్-జంగిల్-జమిన్'పై గిరిజనుల హక్కుల కోసం తమ పార్టీ నిలబడుతుందని రాహుల్ హామీ ఇచ్చారు. శనివారం రాత్రి తుండి ప్రాంతంలో ఆగిన ఆయన యాత్ర.. తిరిగి ధనబాద్‌లోని గోవింద్‌పూర్ నుంచి ప్రారంభమైంది. ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వ రంగాన్ని కట్టబెట్టకుండా రక్షించటం, దేశంలోని నిరుద్యోగ యువత, గిరిజనులకు న్యాయం కల్పించటమే ఈ యాత్ర ముఖ్యోద్దేశం అని రాహుల్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు నోట్ల రద్దు, జీఎస్టీతో దేశంలో నిరుద్యోగాన్ని పెంచిందని రామ్‌గఢ్‌లో ఆయన ఆరోపించారు. కాగా, జార్ఖండ్‌లో రాజకీయాలు వేడెక్కిన నేపథ్యంలో రాహుల్ యాత్ర రాష్ట్రంలోకి ప్రవేశించటం గమనార్హం.

ఎదురులేని హైదరాబాద్

మిజోరంపై ఇన్నింగ్స్ 73 పరుగుల విజయం



హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ అజేయంగా నిలిచింది. గ్రూప్ దశలో వరుసగా ఐదో మ్యాచ్‌లో విజయం సాధించింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (5/74) ఐదు వికెట్ల మాయజాలంతో మిజోరం రెండో ఇన్నింగ్స్‌లో 43.1 ఓవర్లలో 193 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో సైతం ఆ జట్టు 199 పరుగులకే చేతులెత్తేసింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 465/9 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. దీంతో తొలి ఇన్నింగ్స్ లోటు సైతం అధిగమించలేని మిజోరం ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. హైదరాబాద్ ఆటగాడు రోహిత్ రాయుడు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఫిబ్రవరి 9 నుంచి జరిగే సెమీఫైనల్లో నాగాలాండ్‌తో హైదరాబాద్ తలపడనుండగా.. మేఘాలయ, మిజోరం మరో సెమీస్‌లో ఢీకొట్టనున్నాయి.

కర్ణాటక మెరుపు విజయం

రైల్వేస్‌తో రంజీ మ్యాచ్



సూరత్ : 226 పరుగుల ఊరించే ఛేదనలో కర్ణాటక ఉద్విగ్న విజయం సాధించింది. 99 పరుగులకే ఆరు వికెట్లు పడగొట్టిన రైల్వేస్ మ్యాచ్‌పై పట్టు బిగించగా.. కర్ణాటక బ్యాటర్ మనీశ్ పాండే (67 నాటౌట్, 121 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అద్భుత ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. టెయిలెండర్ విజయ్‌కుమార్ వైశాక్ (38) తోడుగా విలువైన భాగస్వామ్యం నమోదు చేసిన మనీశ్ పాండే.. రంజీ ట్రోఫీ చరిత్రలో కర్ణాటకకు ఛేదనలో అత్యుత్తమ విజయాన్ని అందించాడు. 82.4 ఓవర్లలో 9 వికెట్లకు 229 పరుగులు చేసిన కర్ణాటక.. రైల్వేస్‌పై గెలుపొందింది. కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 174 పరుగులే చేయగా.. రైల్వేస్ వరుసగా 155, 244 పరుగులు చేసింది.

ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు



హైదరాబాద్ : గచ్చిబౌలిలోని హేమంత్ జిమ్నాస్టిక్ అకాడమీలో రెండు రోజుల పాటు సాగిన జంట నగరాల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ పోటీలు ఆదివారం ముగిశాయి. తొలి రోజు బాలికల విభాగంలో పోటీలు నిర్వహించగా, ఆదివారం బాలుర విభాగంలో పోటీలు జరిగాయి. అండర్-6 నుంచి అండర్-8 వరకు ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో జరిగిన పోటీల్లో వివిధ గ్రూప్‌ల నుంచి యస్మిత్ గౌరవ్, శ్రీరాజ్ రెడ్డి, శ్రేయన్, రిషిత్ రెడ్డి, రిషాన్ రెడ్డి, కానూరి సుర్యాన్షు, కేశరి నందన్, నితిన్ సాయి సూర్య, శౌర్య జంద్యాల పసిడి పతకాలు సాధించారు. జాతీయ రిఫరీ ప్రియాంక, కోచ్ హేమంత్‌లు విజేతలకు బహుమతులు అందించారు.

సాజిదకు కాంస్య పతకం



హైదరాబాద్ : 24వ కృష్ణా నది స్విమ్మింగ్ పోటీల్లో తెలంగాణ స్విమ్మర్ షేక్ సాజిద కాంస్య పతకం సాధించింది. దుర్గా ఘాట్ నుంచి ఫూట్ సిటీ వరకు 1.25 కిమీ ఈత పోటీల్లో మహిళల విభాగంలో సాజిద మూడో స్థానంలో నిలిచింది. మెన్స్ 60 ప్లస్ విభాగంలో రంజిత రావు, అండర్-19లో యశస్వి సునె, అండర్-19 గర్ల్స్ ఈవెంట్‌లో జీవిక శ్రీవేణి మెడల్స్ దక్కించుకున్నారు. సత్తా చాటిన స్విమ్మర్స్‌ను జియాన్‌స్పోర్ట్స్ అకాడమీ కోచ్ జాన్ సిద్ధిఖి అభినందించారు.

విశాఖ టెస్టు సమరం రసవత్తరంగా మారింది. భారత్ ఇద్దరు బ్యాటర్లు శతక మోత మోగించినా, ఓ పేసర్ ఆరు వికెట్లతో విజృంభించినా ఇంగ్లాండ్ ఇంకా మ్యాచ్ రేసులోనే నిలిచింది. 399 పరుగుల రికార్డు లక్ష్య ఛేదనలో రెండోసారి బ్యాట్ పట్టిన స్టోక్స్‌సేన.. ప్రస్తుతం 67/1తో ఆడుతోంది. రెండో టెస్టులో విజయానికి ఆతిథ్య భారత్‌కు 9 వికెట్లు అవసరం కాగా, ఇంగ్లాండ్‌కు 332 పరుగులు అవసరం. బజ్‌బాల్, స్పిన్‌బాల్ నేపథ్యంలో విశాఖ టెస్టులో నేడే ఫలితం తేలనుంది!.

యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (104) ఎట్టకేలకు ఫామ్ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో సహచరులు నిరాశపరిచిన వేళ సెంచరీ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. అక్షర్ పటేల్ (45) సైతం రాణించటంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 255 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లు గొప్ప బంతులేమీ వేయకపోయినా క్రమశిక్షణ లోపించిన బ్యాటింగ్‌తో టీమ్ ఇండియా వికెట్లు చేజార్చుకుంది.

ముగించేదెవరు?

విజయానికి భారత్‌కు 9 వికెట్లు, ఇంగ్లాండ్‌కు 332 పరుగులు

- రసవత్తరంగా విశాఖ టెస్టు మ్యాచ్
- శుభ్‌మన్ గిల్ శతక జోరు
- భారత్ రెండో ఇన్నింగ్స్ 255/10
- ఛేదనలో ఇంగ్లాండ్ 67/1

విశాఖ టెస్టు మూడో రోజు



అశ్విన్ బౌలింగ్‌లో బెన్ డకెట్ క్యాచ్ అందుకుంటున్న భరత్

నవతెలంగాణ-విశాఖపట్నం

శుభ్‌మన్ గిల్ (104, 147 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగాడు. ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసిన శుభ్‌మన్ గిల్ దూకుడుగా పరుగులు పిండుకున్నాడు. 11 ఫోర్లు, 2 సిక్సర్లతో శతక విన్యాసం చేశాడు. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (45, 84 బంతుల్లో 6 ఫోర్లు) సైతం ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. దీంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 78.3 ఓవర్లలో 255 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ టామ్ హర్ట్‌లీ (4/77) నాలుగు వికెట్ల మాయజాలం ప్రదర్శించాడు. తొలి ఇన్నింగ్స్ 143 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్.. ఇంగ్లాండ్‌కు 399 పరుగుల రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇక ఛేదనలో ఇంగ్లాండ్ 67/1తో ఆడుతోంది. ఓపెనర్లు జాక్ క్రాలీ (29 బ్యాటింగ్, 50 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ (28, 27 బంతుల్లో 6 ఫోర్లు) అదిరే ఆరంభాన్ని అందించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జాక్ క్రాలీతో పాటు నైట్‌వాచ్‌మన్ రెహాన్ అహ్మద్ (9 బ్యాటింగ్) అజేయంగా నిలిచాడు. రెండో టెస్టులో విజయానికి టీమ్ ఇండియా 9 వికెట్ల దూరంలో నిలువగా, ఇంగ్లాండ్‌కు మరో 332 పరుగులు అవసరం.

శతక శుభ్‌మన్

ఇటీవల వరుస మ్యాచుల్లో నిరాశపరుస్తున్న యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (104) ఎట్టకేలకు గాడిలో పడ్డాడు. విశాఖ పిచ్‌పై ఇంగ్లాండ్ బౌలర్లపై ఆకట్టుకునే సెంచరీ సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (209) ద్విశతకంతో టీమ్ ఇండియా భారీ స్కోరు సాధించగా.. రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ను శుభ్‌మన్ గిల్ ఆదుకున్నాడు. ఇక ఓవర్‌నైట్ స్కోరు 28/0తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ (13) ఒక్క పరుగూ జోడించకుండానే అండర్సన్ ఓవర్లో వికెట్ కోల్పోయాడు. యశస్వి జైస్వాల్ (17) సైతం అండర్సన్ ఓవర్లోనే నిష్క్రమించాడు. ఒక్క పరుగు వ్యవధిలో ఓపెనర్లను చేజార్చుకున్న భారత్ 30/2తో ఒత్తిడిలో పడింది. ఈ సమయంలో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ (29) ఇన్నింగ్స్‌కు నిలబెట్టారు. ఈ జోడి మూడో వికెట్‌కు 112 బంతుల్లో 80 పరుగులు జోడించింది. 8 ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిసిన శుభ్‌మన్ గిల్ 60 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. అయ్యర్, గిల్ జోరుతో 25.3 ఓవర్లలో భారత్ 100 పరుగుల మార్క్ చేరుకుంది. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన శ్రేయస్ అయ్యర్ మరోసారి నిరాశపరిచాడు. హర్ట్‌లీ మాయలో పడి వికెట్ కోల్పోయాడు. అరంగ్రేట ఆటగాడు రజత్ పటీదార్ (9)ను రెహాన్ అహ్మద్ వెనక్కి పంపించాడు. 122/4తో టీమ్ ఇండియా కష్టాల్లో కూరుకుంది. ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ (45) ఈసారి గిల్‌కు అండగా నిలిచాడు. ఆరు ఫోర్లతో మెరిసిన అక్షర్ పటేల్.. గిల్ తోడుగా ఐదో వికెట్‌కు 151 బంతుల్లో 89 పరుగుల విలువైన భాగస్వామం నిర్మించాడు. 11 ఫోర్లు, రెండు సిక్సర్లతో 132 బంతుల్లో కెరీర్ మూడో సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్ సైతం.. బషీర్ ఓవర్లో నిష్క్రమించాడు. అర్ధ సెంచరీ ముంగిట అక్షర్ పటేల్ నిష్క్రమించటంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. టెయిలెండర్లలో రవిచంద్రన్ అశ్విన్ (29, 61 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మినహా ఎవరూ నిలువలేదు. శ్రీకర్ భరత్ (6), కుల్దీప్ యాదవ్ (0), జశ్‌ప్రీత్ బుమ్రా (0) తేలిపోయారు. దీంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ టామ్ హర్ట్‌లీ నాలుగు వికెట్లు పడగొట్టగా.. రెహాన్ అహ్మద్ (3/88), జేమ్స్ అండర్సన్ (2/29) రాణించారు.



శుభ్‌మన్ గిల్ (104)

ఛేదనలో దూకుడు

399 పరుగుల రికార్డు లక్ష్యాన్ని ఇంగ్లాండ్ బజ్‌బాల్ దూకుడుతో మొదలెట్టింది. మూడో రోజు ఆట చివరి సెషన్లో 14 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 4.78 రన్‌రేట్‌తో ఏకంగా 67 పరుగులు చేసింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (29 నాటౌట్), బెన్ డకెట్ (28) దంచికొట్టారు. డకెట్ ఆరు బౌండరీలతో విరుచుకుపడగా, క్రాలీ సైతం మూడు ఫోర్లు ఓ సిక్సర్‌తో చెలరేగాడు. దీంతో 10.5 ఓవర్లలోనే ఆ జట్టు తొలి వికెట్‌కు 50 పరుగులు జోడించింది. ఆఖర్లో అశ్విన్ మాయకు బెన్ డకెట్ పెవిలియన్‌కు చేరినా.. నైట్ వాచ్‌మన్ రెహాన్ అహ్మద్ (9 నాటౌట్) తోడుగా క్రాలీ సాధించాల్సిన లక్ష్యాన్ని కాసింత కుదించాడు. 14 ఓవర్ల ధనాధన్‌తో ఇంగ్లాండ్ 67 పరుగులు పిండుకుని, మరో లక్ష్యానికి 332 పరుగుల దూరంలో నిలిచింది.



బజ్‌బాల్‌కు పరీక్ష

టెస్టుల్లో ఇంగ్లాండ్ విజయ మంత్రం బజ్‌బాల్. ఈ వ్యూహంతో బెన్ స్టోక్స్, బ్రెండన్ మెక్‌కలమ్ ఇప్పటికే అసమాన విజయాలు సొంతం చేసుకున్నారు. అందులో హైదరాబాద్ టెస్టు విజయం ఒకటి. రెడ్‌బాల్ ఫార్మాట్‌లో నాల్గో ఇన్నింగ్స్‌లో పరుగుల వేట అంత సులువు కాదు. ఎటువంటి పిచ్ అయినా అప్పటికే బౌలర్లకు అనుకూలంగా మారి ఉంటుంది. అందుకే టెస్టుల్లో లక్ష్య ఛేదన కత్తి మీద సాము. కానీ బజ్‌బాల్‌తో ఇంగ్లాండ్ ఈ సవాల్‌ను అధిగమించింది!. స్టోక్స్, మెక్‌కలమ్ ద్వయం పది మ్యాచుల్లో లక్ష్యాలను ఛేదించగా అందులో ఎనిమిది సార్లు విజయవంతం అయ్యారు. ఇది సాధారణ రికార్డు ఏమాత్రం కాదు. 250 పైచిలుకు టార్గెట్‌లను ఐదు సార్లు ఛేదించిన ఇంగ్లాండ్.. 350 పైచిలుకు టార్గెట్‌ను ఓ సారి అందుకుంది. ఛేదనలో ఇంగ్లాండ్‌కు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మాత్రమే ముకుతాడు వేయగలిగాయి. భారత్‌పైనా 2022 బర్మింగ్‌హామ్ టెస్టులో 378 లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇప్పుడూ భారత్‌పైనే 399 లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ ఓ అడుగు ముందుకేసింది. 14 ఓవర్లలో ఏకంగా 4.78 రన్‌రేట్‌తో పరుగులు పిండుకుంది. బెన్ స్టోక్స్, ఒలీ పోప్ మంచి ఫామ్‌లో ఉన్నారు. జో రూట్, జానీ బెయిర్‌స్టో సైతం జోరందుకుంటే విశాఖలో ఇంగ్లాండ్ బజ్‌బాల్ పాచిక పారుతుందని ఆ జట్టు నమ్మకం!. కానీ స్వదేశంలో స్పిన్‌బాల్ అస్త్రంతో ఎదురుదాడి చేస్తున్న టీమ్ ఇండియా హైదరాబాద్ టెస్టు ఓటమికి లెక్క సరి చేయటంతో పాటు బజ్‌బాల్‌కు చెక్ పెట్టేందుకు సిద్ధమవుతోంది. బజ్‌బాల్ ఇంగ్లాండ్ ఆచితూచి ఆడదు, స్పిన్‌బాల్ ఇండియా డిఫెన్సివ్ బౌలింగ్ చేయదు. దీంతో నేడు బజ్‌బాల్ వర్సెస్ స్పిన్‌బాల్‌గా సాగనుంది. విశాఖ టెస్టులో ఇంగ్లాండ్ తొలిసారి బజ్‌బాల్‌కు కఠిన పరీక్ష ఎదుర్కొంటుంది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : 396/10

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 253/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) రూట్ (బి) జైస్వాల్ 17, రోహిత్ శర్మ (బి) అండర్సన్ 13, శుభ్‌మన్ గిల్ (సి) ఫోక్స్ (బి) బషీర్ 104, శ్రేయస్ అయ్యర్ (సి) స్టోక్స్ (బి) హర్ట్‌లీ 29, రజత్ పటీదార్ (సి) ఫోక్స్ (బి) రెహాన్ అహ్మద్ 9, అక్షర్ పటేల్ (ఎల్బీ) హర్ట్‌లీ 45, శ్రీకర్ భరత్ (సి) స్టోక్స్ (బి) రెహాన్ అహ్మద్ 6, కుల్దీప్ యాదవ్ (సి) డకెట్ (బి) హర్ట్‌లీ 0, జశ్‌ప్రీత్ బుమ్రా (సి) బెయిర్‌స్టో (బి) హర్ట్‌లీ 0, ముకేశ్ కుమార్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 3, **మొత్తం : (78.3 ఓవర్లలో ఆలౌట్) 255.**

వికెట్ల పతనం : 1-29, 2-30, 3-111, 4-122, 5-211, 6-220, 7-228, 8-229, 9-255, 10-255.

బౌలింగ్ : జేమ్స్ అండర్సన్ 10-1-29-2, షోయబ్ బషీర్ 15-0-58-1, రెహాన్ అహ్మద్ 24.3-5-88-3, జో రూట్ 2-1-1-0, టామ్ హర్ట్‌లీ 27-3-77-4.

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ : జాక్ క్రాలీ నాటౌట్ 29, బెన్ డకెట్ (సి) భరత్ (బి) అశ్విన్ 28, రెహాన్ అహ్మద్ నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 1, **మొత్తం : (14 ఓవర్లలో వికెట్ నష్టానికి) 67.**

వికెట్ల పతనం : 1-50.

బౌలింగ్ : జశ్‌ప్రీత్ బుమ్రా 5-1-9-0, ముకేశ్ కుమార్ 2-0-19-0, కుల్దీప్ యాదవ్ 4-0-21-0, రవిచంద్రన్ అశ్విన్ 2-0-8-1, అక్షర్ పటేల్ 1-0-10-0.

నవచిత్రం

ప్రేమికులు చూడాల్సిన సినిమా



మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'ట్రూ లవర్'. ఈ సినిమాను మిలి యన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకువస్తున్నారు. ఆదివారం ఈ సినిమా ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు.

'ఈ సినిమా కూడా 'బేబి' మూవీలా బిగ్ హిట్ కావాలని కోరుకుంటున్నా. మణికందన్ 'జై భీమ్'లో కీ రోల్ చేశారు. ఆయన పర్‌ఫార్మెన్స్ బాగుంటుంది. ఈ సినిమాను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా' అని ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి చెప్పారు. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ, 'మా సినిమా తమిళంలో 'లవర్'గా ఇక్కడ 'ట్రూ లవర్'గా మీ ముందుకు వస్తోంది. ఈ సినిమా చేస్తూ చేస్తూ మేమూ మూవీతో ప్రేమలో పడ్డాం. తెలుగు ప్రేక్షకులకు మంచి టేస్ట్ ఉంది. మంచి సినిమాలను తప్పకుండా ఆదరిస్తారు' అని తెలిపారు.

'మేము నిర్మించిన 'బేబి' సినిమా చూసినప్పుడు ఎలాంటి ఫీల్ కలిగిందో ..ఈ సినిమాలోని కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు అలాంటి ఎగ్జైట్‌మెంట్ వచ్చింది. ఈ సినిమా ఫస్ట్ కాపీ చూసి మా ఫ్రెండ్ బన్నీ వాస్ ఈ సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తానని చెప్పారు. ఆయనకు అంత బాగా నచ్చింది. రెండు రోజుల ముందుగానే అందరి కోసం ఈ సినిమా ప్రీమియర్ షోస్ వేస్తున్నాం. ప్రేమలో ఉన్నవాళ్లు, ప్రేమించాలనుకునేవాళ్లు అందరూ ఈ సినిమాను ఇష్టపడతారు' అని ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ అన్నారు. హీరో మణికందన్ మాట్లాడుతూ, 'నేను చేసిన 'గుడ్ నైట్, జైభీమ్' సినిమాలు చూసిన తెలుగు ప్రేక్షకులు తమ ప్రేమను చూపిస్తూ వస్తున్నారు. ఈ సినిమా యూత్‌కు మాత్రమే కాదు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడా నచ్చేలా ఉంటుంది' అని చెప్పారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, 'తన ప్రేయసిని మరొకరు ఎవరైనా ట్రాప్ చేస్తారేమో ప్రతి లవర్ భయపడతాడు. ఈ విషయంలో అమ్మాయిల తప్పేం లేదు. వాళ్లకు స్నేహాలు ఉండొచ్చు. స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చు. ఈ సినిమాలో ఎవరిదో ఒకరిది తప్పని చూపించలేదు. ఒక జంట మధ్య ఏర్పడిన పరిస్థితుల వల్ల ఒక ప్రేమికుడు తన ప్రేమను కాపాడుకునేందుకు ఏం చేశాడు అనేది ఈ సినిమా' అని అన్నారు.



నీల్ నితిన్ ముఖేష్, సివి కుమార్, సందీప్ కిషన్

పవర్‌ఫుల్ కంటెంట్‌తో

మాయవన్ సీక్వెల్

సందీప్ కిషన్, డైరెక్టర్ సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ 'ప్రాజెక్ట్‌జెడ్/మాయవన్' తర్వాత సెకండ్ పార్ట్ కోసం రెండవసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ సీక్వెల్‌ను ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. రాంబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు నీల్ నితిన్ ముఖేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో తన ఫస్ట్ పవర్ ప్యాక్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్నారు. సందీప్ కిషన్, నీల్ ఇద్దరూ ఈ సినిమాలో యాక్షన్-ప్యాక్డ్ పాత్రలలో కనిపించదానికి కొత్తగా మేక్‌ఓవర్ అయ్యారు.

ఇందులో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. పలు ఓటీటీ సిరీస్‌లలో నటించిన ఆకాంక్ష ఈ సినిమాతో వెండితెర ఎంట్రీ ఇస్తోంది. టాప్-క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో హై బడ్జెట్‌తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండబోతుంది. ఈ మాయవన్ సీక్వెల్ సైతం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని కచ్చితంగా మెప్పిస్తుందనే ధీమాని మేకర్స్ వ్యక్తం చేశారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సివి కుమార్, నిర్మాత: రామబ్రహ్మం

అయ్యో పాపం సారూ..

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి 'పాగల్' ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'అయ్యో పాపం సారూ..' అనే ఓ బ్యూటీఫుల్ లిరికల్ వీడియోను శనివారం విడుదల చేసింది చిత్రయూనిట్. సురేష్ బనిశెట్టి సాహిత్యం సమకూర్చిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. హీరో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై చిత్రీకరించిన ఈ పాట వినసొంపైన బాణీలతో, క్యాచీ పదాలతో అందర్ని ఆకట్టుకునే విధంగా ఉంది.

ఈ నేపథ్యంలో నిర్మాత మాట్లాడుతూ,'ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏకధాటిగా చిత్రీకరణ జరుగుతోంది. హీరో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఏపిసోడ్స్ కూడా చిత్రీకరిస్తున్నాం. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్‌గా కూడా ఈ సినిమా ఉన్నతస్థాయిలో ఉంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది' అని అన్నారు.

'సుధీర్ నటించిన గత చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా చాలా భిన్నంగా ఉంటుంది. కంటెంట్ పరంగా కూడా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. 'అయ్యో పాపం సారూ..' పాటకు సురేష్ బనిశెట్టి సమకూర్చిన సాహిత్యం అద్భుతంగా ఉంది. ప్రతి ఒక్కరూ హమ్ చేసేలా ఈ పాట ఉంటుంది. అలాగే విజువల్‌గానూ ఈ పాట చాలా బాగుంటుంది' అని దర్శకుడు నరేష్ కుప్పిలి అన్నారు.

ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఎడిటర్: కె.విజయవర్ధన్, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, రచయిత: ఫణికృష్ణ సిరికి, కో ప్రొడ్యూసర్: రవీంద్ర రెడ్డి.ఎస్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ.



సుధీర్, దివ్యభారతి

సభ్యుల సంక్షేమమే మా లక్ష్యం..



'మనం పుడితే తల్లి సంతోష పడాలి, పెరిగితే తండ్రి ఆనందపడాలి, బతికితే సమాజం సంబరపడాలి' అని టి ఎఫ్ డి ఎ ఎన్నికల ప్యానెల్ సమావేశంలో దర్శకుడు వి.సముద్ర అన్నారు.

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ 2024 ఎన్నికల సందర్భంగా వి. సముద్ర ప్యానెల్ తమ మేనిఫెస్టోతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తమ పానెల్ ఎన్నికైతే టి ఎఫ్ డి ఏ ద్వారా భవిష్యత్తుకు ఏం చేయాలి అనే ప్రణాళికతో ముందుకు వచ్చారు.

ఈ సమావేశంలో దర్శకుడు వి. సముద్ర, మద్దినేని రమేష్, మధుసూదన్ రెడ్డి మరియు కస్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు వి. సముద్ర మాట్లాడుతూ, 'నేను దర్శకుడిగా 18 సినిమాలు చేశాను. అందులో 12 హిట్ అయ్యాయి. దాదాపు 170 మంది అసోసియేట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు నా దగ్గర నుంచి ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్నాను. పదవీ కాంక్షతో కాకుండా అందరికీ సేవ చేయాలి, మంచి చేయాలి అనే ఆలోచనతో పోటీ చేస్తున్నాను. ఈ టిఎఫ్‌డిఏ ఎన్నికల్లో నన్ను ఓటేసి గెలిపిస్తే ప్రెసిడెంట్‌గా నేను చేపట్టిన బాధ్యతల్ని, మా మేనిఫెస్టోలో ఉన్న హామీలను కచ్చితంగా నిర్వహిస్తానని మాటిస్తున్నాను' అని అన్నారు. 'ఈసారి నేను జనరల్ సెక్రటరీగా వి.సముద్ర ప్యానెల్ తరుపున పోటీ చేస్తున్నాను. గతంలో నేను దర్శకుల సంఘంలో ఈసీ మెంబర్‌గా, ఆర్గనైజేషన్ ట్రెజరర్‌గా, జనరల్ సెక్రటరీగా మెట్టు మెట్టుగా ఎదిగాను' అని మద్దినేని రమేష్ చెప్పారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, 'నేను ట్రెజరర్‌గా పోటీ చేస్తున్నాను. గతంలో టి ఎఫ్ డి ఏ నుంచి ఉన్న సభ్యులు చాలా గౌరవప్రదంగా చూసుకున్నారు. దాన్ని ఎక్కడ తగ్గించకుండా కించపరచకుండా మా ప్యానెల్ ముందుకు తీసుకెళతుందని, ఫండ్ రైజింగ్ ద్వారా అందరికీ మంచి జరిగేలా చూస్తాం' అని తెలిపారు. కస్తూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, 'నేను సముద్ర గారి ప్యానెల్‌లో జాయింట్ సెక్రెటరీగా కంటెస్ట్ చేస్తున్నాను.



అభినవ్ గోమఠం, వైశాలి రాజ్

మస్త్ షేడ్స్ ఉన్నాయట..!

తన కామెడి సీన్స్ తో ప్రేక్షకుల్ని ఎంతగానో అలరిస్తున్నాడు అభినవ్ గోమఠం. కామెడీ పరంగా ఒక యునిక్ బేస్‌ని 'ఈ నగరానికి ఏమైంది' సినిమా ద్వారా క్రియేట్ చేసుకున్నాడు. ఆ తరువాత 'మీకు మాత్రమే చెప్తాను' సినిమాలో కూడా తనదైన మార్క్‌తో అలరించాడు.

ఓటీటీలో రిలీజ్ అయిన 'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌లో కూడా తన సత్తాను చాటుకున్నాడు.. ప్రస్తుతం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' అనే రొమాంటిక్ కామెడీ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు హీరోగా రానున్నాడు. ఈ చిత్రంలోని మొదటి పాట ఆదివారం రిలీజ్ అయింది..

'హలో అమ్మాయి...' అనే ఈ పాటలో మెలోడీతో పాటు సాహిత్యం కూడా అద్భుతంగా ఉంది. ఈ పాటకు కిట్టు విస్సా ప్రగడ లిరిక్స్ రాశారు.. టి సంజీవ్ అద్భుతమైన మ్యూజిక్‌ని అందించారు. సిద్ శ్రీరామ్ గానంతో ఈ పాటకే అందం వచ్చిందని చెప్పొచ్చు.

ఈ చిత్రం మొత్తం హీరో తన ప్రేయసి చుట్టు తిరుగుతూ తన ప్రేమ తాలూకా భావాన్ని వ్యక్తపరుస్తూ ఉంటాడు. హీరోయిన్ పాత్రలో వైశాలి రాజ్ నటించారు. ఈ పాటలో అభినవ్ గోమటం, వైశాలి రాజ్ ఇద్దరూ ఫీల్ గుడ్ రొమాన్స్‌ని పండించారు. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పైన వచ్చిన ఈ చిత్రాన్ని తిరుపతిరావు డైరెక్షన్ చేయగా, భవాని కాసుల, ఆరీం రెడ్డి, ప్రశాంతి వి ప్రొడ్యూస్ చేశారు.. 'పులిమేర 2' చిత్రం ద్వారా వంశీ నందిపాటికి ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్‌గా మంచి పేరు వచ్చింది, ఈ చిత్రాన్ని కూడా ఆయన ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 23న రిలీజ్ చేయబోతున్నారు.

అలీ రాజా, మోయిన్, నిజాల్ గల్ రవి, ఆనంద్ చక్రపాణి, తరుణ్ భాస్కర్, రవీందర్ రెడ్డి, లావణ్య రెడ్డి, జ్యోతి రెడ్డి, సూర్య రాకెట్ రాఘవ, శ్వేత అవస్తి, సాయి కృష్ణ, ఫణి చంద్రశేఖర్ నటిస్తున్న ఈ చిత్రానికి రచయిత - అన్వర్ సాదిక్, డైలాగ్స్ - రాధా మోహన్ గుంటి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ - సిద్ధార్థ్ స్వయంభు, ప్రొడక్షన్ డిజైనర్ - సర్వనన్ వాసంత్, మ్యూజిక్ డైరెక్టర్ - సంజీవ్ టీ, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ - శామ్యూల్ అభి, ఎడిటర్ - రవితేజ గిరిజాల.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పాలేరులో సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

- గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన రైతులు



నవతెలంగాణ-కూసుమంచి

పాలేరు పాత కాలువకు అధికారులు సాగునీటిని నిలుపుదల చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ సమీపంలో ఆదివారం రైతులు ఖమ్మం- సూర్యాపేట ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళనకు దిగారు. రైతులే స్వయంగా పాలేరు రిజర్వాయర్ గేట్లను ఎత్తి కాలువకు నీటినీ విడుదల చేశారు. పాలేరు ఆయకట్టు పాత కాలువ పరిధిలో రబీలో సాగు చేసిన చెరకు, వరి పంటలు ఎండిపోతుండటంతో ఇటీవల రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మూడు తడులు సాగునీటిని విడుదల చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కానీ జలాశయం డెడ్ స్టోరేజ్ 10.60 అడుగులకు చేరుకోవడంతో ఉన్నతాధికారులు నీటిని విడుదల చేయలేదు. శుక్రవారం మధ్యాహ్నం సాగర్ జలాలు పాలేరుకు చేరుకోవడంతో ఎండుతున్న పంటలను కాపాడటానికి రైతులు పాత కాలువ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దాంతో రైతులు, అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. తాగునీటి ఎద్దడి కోసం మాత్రమే రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశామని అధికారులు రైతులకు చెప్పుకొచ్చారు. నీటి విడుదల చేసి తమను ఆదుకోవాలని రైతులు ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా సాగునీటిని నెల రోజులపాటు అందించాలని రైతుల పక్షాన మాజీ సీడీసీ చైర్మెన్ జూకురి గోపాలరావు అధికారులను కోరారు.

బీజేపీ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు

థానే : పోలీస్ స్టేషన్‌లోనే శివసేన నాయకుడిపై కాల్పులకు దిగిన మహారాష్ట్రలోని బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్‌పై ఎస్‌సి, ఎస్‌టి (వేధింపులు నిరోధక) చట్టం కింద కేసు నమోదయింది. ద్వార్లి గ్రామానికి చెందిన ఒక గ్రామస్థుడు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే మరో ఏడుగురిపై థానే జిల్లాలోని ఒక పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదయింది. ఆదివారం ఈ విషయాన్ని పోలీసు అధికారులు వెల్లడించారు. ఒక భూమి యజమానరాలు అయిన మహిళపై కులపరమైన వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణ జరుగుతోందని పోలీసులు చెప్పారు. జిల్లాలోని హిల్ లైన్ పోలీస్ స్టేసన్‌లోని సీనియర్ ఇస్పెక్టర్ క్యాబిన్‌లోనే శుక్రవారం రాత్రి శివసేన నాయకుడు మహేష్ గైక్వాడ్‌పై కళ్యాణ్ తూర్పు నియోజకవర ఎమ్మెల్యే ఆరు బుల్లెట్లతో కాల్పులకు తెగించాడు. దీంతో మహేష్ గైక్వాడ్, అతని సహచరుడు రాహుల్ పాటిల్ గాయపడ్డారు. వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై హత్యయత్నం, ఇతర అభియోగాలతో ఎమ్మెల్యేపై కేసు నమోదయింది.

అర్ధరాత్రి పూట ఇజ్రాయిల్ దాడులు

- 92 మంది మృతి

జెరుసలేం : గాజాపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అర్ధరాత్రి సమయంలో కూడా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తాజా శుక్రవారం అర్ధరాత్రి ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 92 మంది పాలస్తీనీయులు మరణించారు. వీరిలో చిన్నారులు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇజ్రాయిల్ దాడుల కారణంగా నిరాశ్రయులైన పాలస్తీనీయులు తలదాచుకుంటున్న శిబిరంపైనే ఈ దాడుల జరగడం విచారకరం. పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి.

బీహార్ నుంచి కాగజ్‌ఘాట్‌కు..

- తెలంగాణలో కాంగ్రెస్ ప్రత్యేక క్యాంపు
- 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ కాగజ్‌ఘాట్ సిరి రిసార్ట్‌కు తరలింపు
- 12న బలపరీక్ష ఎదుర్కోనున్న నితీష్ ప్రభుత్వం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీహార్ రాష్ట్ర రాజకీయ సంక్షోభానికి తెలంగాణ వేదిక అయింది. ఆ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలంగాణలో ఏర్పాటు చేసిన క్యాంపునకు తరలివచ్చారు. 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ఒక ఎమ్మెల్సీ మదన్మోహన్ ఈ క్యాంపునకు తరలి వచ్చిన వారిలో ఉన్నారు. ఈ నెల 12వ తేదీన నితీష్ కుమార్ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోనుంది. అప్పటి వరకు బీహార్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలోని కాగజ్‌గట్ సిరి రిసార్ట్‌లో విడిది కానున్నారు. వారిని భారీ పోలీసు బందోబస్తు మధ్య క్యాంపునకు తరలివచ్చారు. ఈ క్యాంపు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కనుసనల్లో కొనసాగుతుంది. జేడీయూ అధినేత నితీష్‌కుమార్ ఇండియా కూటమిలో నుంచి ఇటీవల ఎన్డీఏ కూటమిలోకి చేరిన విషయం తెలిసిందే. దాంతో బీహార్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిగా ఏర్పడింది. ఇటీవల జేడీయూ, బీజేపీ కూటమి ముఖ్యమంత్రిగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ తరుణంలో నితీష్‌కుమార్ ప్రభుత్వానికి కాంగ్రెస్ తన మద్దతును ఉపసంహరించుకుంది. కాగా ఈ నెల 12వ తేదీన నితీష్‌కుమార్ బల పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంది. కాంగ్రెస్‌కి మొత్తం 19మంది ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో 16 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ కాగజ్‌గట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపునకు చేరుకున్నారు. వీరు సుమారు 7 రోజుల పాటు సిరి రిసార్ట్‌లో ఉండనున్నారు.

అడుగంటిన భూగర్భజలాలు

సాగర్ కింద ఎండుతున్న పంట పొలాలు

- నీటి విడుదల కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆందోళనలు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి నివేదన
- డెక్ స్టోరేజీలో ఉన్నా 2004లో నీటి విడుదల



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ వర్షాకాలంలో ఆశించిన మేరకు వర్షాలు కురువకపోవడంతో ఎగువ రాష్ట్రాల్లోనూ తీవ్ర వర్షాభావం కారణంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు రాలేదు. దాంతో డెడ్ స్టోరేజ్‌కి చేరి.. భూగర్భ జలాలూ పెరగలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, వరద కాల్వలు నీళ్ల లేక వెలవెలబోతున్నాయి. ఫలితంగా ప్రస్తుతం సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే, రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు కూడా తీవ్రంగా ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది.

ఒక చిన్న ఆశతో నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వల ఆధారంగా, బోర్లు, బావుల కింద రైతులు పంటలు సాగు చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ డెడ్ స్టోరేజ్‌లో ఉందని ఎవరూ వరి పంట సాగు చేయొద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అధికారులు సూచించారు. అయితే ఎక్కువ మంది రైతులు బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేశారు. దీంతో ప్రస్తుతం సాగునీరు విడుదల కాక.. బోర్లు, బావులు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్నాయి. భూములు నెర్రలు చాచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీటి నిల్వలను బట్టి మొదటి జోన్ వరకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి తమ పంట పొలాలను కాపాడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పుడు ఎడమకాల్వకు నీటిని విడుదల చేయకపోతే భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయి పంటలు పూర్తిగా ఎండిపోయి ఉమ్మడి జిల్లా ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

విస్తీర్ణంలో 30శాతం వరి సాగు

ఉమ్మడి జిల్లాలో సుమారు 5.81 లక్షల ఎకరాల పంట సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. కానీ 4.01 లక్షల ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలు ఈ యసంగిలో సాగయ్యాయి. ఇందులో ప్రధానంగా వరిపంట 3.80లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఆయకట్టు ప్రాంతంలో 3,94,285 ఎకరాల ఆయకట్టు ఉండగా, 3,08.850 ఎకరాలు సాగునీటిపై ఆధారపడి ఉంది. 41 ఎత్తిపోతల పథకాల కింద 90,922 ఎకరాల్లో ఆయకట్టు ఉంది. ఇక్కడ ఎక్కువ వరి సాగునే చేస్తారు. ఆయకట్టులో 30% వరకు అంటే 1.20 లక్షల ఎకరాల్లో బోర్లు బావుల కింద వరి సాగు చేశారు. ప్రస్తుతం బోర్లు బావులు ఎండిపోయాయి. దాని ఫలితంగా పంట పొలాలకు నీరు అందక బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అధికారులు సూచించినప్పటికీ ఇక్కడి భూములు అనుకూలంగా లేకపోవడంతో వరినే సాగు చేశారు. పంట పొట్ట దశకు రానుంది. ఆ సమయంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. సకాలంలో నీరు అందితేనే పంట చేతికి వస్తుంది. లేకపోతే పైరు ఎండిపోయే ప్రమాదముంది. కాగా 2004లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికీ.. అప్పుడు పంటలను కాపాడటంతోపాటు భూగర్భజలాలను పెంచేందుకు మొదటి జోన్ వరకు నీటిని విడుదల చేసి చెరువులను, కుంటలను నింపారు. దాని ఫలితంగా పంటలు చేతికందడంతోపాటు భూగర్భజలాలు పెరిగి తాగునీటికి కష్టం రాలేదు. ఇప్పుడు కూడా ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని రైతులు కోరుతున్నారు.

నీటి విడుదల కోసం రైతుల ఆందోళనలు

ఎడమ కాల్వ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికీ అనేక దఫాలుగా రైతులు ఆందోళన చేశారు. సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులను కలిసి నీటిని విడుదల చేయాలని కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నీటి విడుదల ఆవశ్యకతను వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఆశించిన మేరకు నీటి నిలువ లేనందున.. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి డ్యాం ద్వారా నీటిని తెప్పించి సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని దాని ఫలితంగా భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కూడా సీఎంను కలిసి నీరు విడుదల చేయాలని కోరారు.

బోర్లు పోయడం లేదు..

కట్ట సైదిరెడ్డి - మంగాపురం, వేములపల్లి మండలం

చెరువుల ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. యాసంగిలో మొదట్లో బోర్లు ఆశాజనకంగా పోయడంతో నాకున్న రెండెకరాల్లో వరి సాగు చేశా. భూగర్భ జలాలు అడుగంటడంతో రెండు బోర్లు ఎండిపోయాయి. ఎకరాకు రూ.20వేల పెట్టుబడి పెట్టాం. పంట మొత్తం పొట్ట దశలో ఉంది. పైరు ఎండిపోయింది. ప్రభుత్వం దృష్టి సారించి చెరువులు నింపినట్లైతే భూగర్భ జలమట్టం పెరుగుతుంది.

ఏడెకరాల వరి పంట ఎండిపోయింది

బాలకోటి- జైత్య తండా, మిర్యాలగూడ మండలం

బోర్లు ఎండిపోవడంతో ఏడెకరాల పైరు నిలువునా ఎండిపోయింది. నాలుగు బోర్లు వేసినప్పటికీ ఫెయిల్ అయ్యాయి. ఎకరాకు రూ.20 వేల పెట్టుబడి పెట్టాను. సుమారు రెండు లక్షల వరకు నష్టపోయాను. ఇప్పటికైనా చెరువులు నింపి భూగర్భ జలమట్టాలు పెరిగేలా చూసినట్లయితే కొద్దిగా పంట చేతికి వస్తుంది.

ఉమ్మడి జిల్లాలో సాగైన పంటల వివరాలు..

వరి	3.19.094
వేరుశనగ	17115
పెసర	1684
జొన్న	1069
మినుము	472
బొబ్బెర	304
ఆముదం	174
మొక్కజొన్న	101
ఉలువలు	49
మొత్తం	4,01,281 ఎకరాల్లో సాగు చేశారు

ఎస్సీ బాలికల వసతి గృహం, జిల్లా ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత

- మృతికి హాస్టల్ వార్డెన్, ఆటో డ్రైవర్ కారణమని ఆందోళనలు
- సూసైడ్ లెటర్‌పై అనుమానాలున్నాయి : బంధువులు
- మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : ప్రజాసంఘాలు, విద్యార్థి నాయకుల నిరసన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఇద్దరు నిరుపేద విద్యార్థునుల ఆత్మహత్య యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలనం కలిగించింది. శనివారం రాత్రి జరిగిన కోడి భవ్య (15), గాదే వైష్ణవి(15) ఆత్మహత్యకు నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా కనబడుతుంది. బాలికల హాస్టల్ వద్ద హాస్టల్ వార్డెన్ ఉండకపోవడం, అధికారుల వైఫల్యంతో బాలికలకు రక్షణ కల్పించకపోవడంపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. హాస్టల్లో ఉన్న వంట మనిషిపై, రోజూ పాఠశాలకు తీసుకుపోయే ఆటో డ్రైవర్ ఆంజనేయులుపై, వార్డెన్‌పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల మధ్య కొనసాగిన వివాదం.. కౌన్సెలింగ్ పేరిట పీఈటీ, వార్డెన్లు సరైన విధంగా స్పందించలేదని ఆరోపణలున్నాయి. పీఈటీ సమాచారం మేరకు.. వార్డెన్ విద్యార్థులను తన ఇంటికి తీసుకుపోయి వారి ప్రవర్తనలో మార్పులపై కౌన్సెలింగ్ చేసినట్టు వార్డెన్ శైలజ పేర్కొనడం గమనార్హం. కాగా, వసతిగృహంలో విద్యార్థినుల మధ్య జరిగిన గొడవ కారణంగానే ఇద్దరు బాలికలు ఆత్మహత్య చేసుకొని ఉంటారని డీఈవో తెలిపారు. మృతిచెందిన బాలికలు తమను దూషించి.. చేయి చేసుకున్నారంటూ నలుగురు విద్యార్థినులు పాఠశాలలోని ఉపాధ్యాయురాలికి చెప్పడంతో ఆ ఇద్దరికీ శనివారం ఉదయం కౌన్సెలింగ్ ఇచ్చారు. తమపై ఫిర్యాదు చేయడాన్ని అవమానంగా భావించి ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్టు తెలుస్తోంది.

వారి మాటలు తట్టుకోలేకపోయామంటూ సూసైడ్ నోట్..

సంఘటనా స్థలంలో పోలీసులు సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ లేఖ ప్రకారం.. తాము తప్పుచేయకపోయినా అందరూ మమ్మల్ని అంటుంటే ఆ మాటలు తట్టుకోలేకపోతున్నామని పేర్కొన్నారు.

తమను శైలజ మేడమ్ తప్ప ఎవరూ నమ్మలేదని, మా బాధ ఎవరికీ చెప్పుకోలేక వెళ్లిపోతున్నామని లేఖలో రాశారు. కాగా, ఈ సూసైడ్ నోట్‌పై మృతుల తల్లిదండ్రులు, ఐద్వా నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్ మేడమ్ గురించి లేఖలో ఉంది తప్పితే, వారి తల్లిదండ్రుల గురించి లేదని, విద్యార్థులు రాసారని చెప్తున్న లెటర్‌ను నిపుణులతో పరిశీలించి నిజాలు బయటికి తీయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అనురాధ, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సూసైడ్ లెటర్‌పై అనుమానాలు ఉన్నాయని, ఉరేసుకుంటే పోలీసులకు ఎందుకు చెప్పలేదని మృతుల కుటుంబ సభ్యులు, వైష్ణవి మేనత్త సంధ్య హాస్టల్ అధికారులను ప్రశ్నించారు.

హాస్టల్, ఏరియా ఆస్పత్రి ఎదుట ప్రజాసంఘాల ఆందోళన

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న ఇద్దరు విద్యార్థినుల కుటుంబాలకు మద్దతుగా హాస్టల్, ఏరియా ఆస్పత్రి ప్రధాన గేట్ల ఎదుట ఐద్వా, ఎస్ఎఫ్ఐ, వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో ఆందోళన చేపట్టారు. వందలాదిమంది రాస్తారోకోలో పాల్గొన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ శనివారం రాత్రి సంఘటన తెలిసిన వెంటనే అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తెల్లవారుజామున వారు హాస్టల్‌లో జరిగిన



సంఘటనపై విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాస్టల్‌లో సీసీ కెమెరాలు లేవని, కనీస పర్యవేక్షణ లేదని ఆరోపించారు. మృతికి కారణాలను పూర్తిస్థాయిలో విచారణ జరిపి బయట పెట్టి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం కల్పించాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు, వైష్ణవి మేనత్త సంధ్య మాట్లాడుతూ.. బాలికలను హాస్టల్ నుంచి స్కూల్‌కి తీసుకెళ్లే ఆటో డ్రైవర్ ఆంజనేయులు ప్రవర్తన సరిగాలేదని పలుసార్లు హాస్టల్ వార్డెన్ దృష్టికి తీసుకెళ్లామని, అయినా వార్డెన్ చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కుంభం ఆర్థిక సహాయం

భువనగిరి ఎస్సీ వసతి గృహంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఘటనపై కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కోరిన విధంగా వరంగల్ జిల్లాలో లేక భువనగిరిలో స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందిస్తామని తెలిపారు.

పేరడీ ప్రదర్శనపై ఏబీవీపీ అభ్యంతరం

- నటీనటులతో ఘర్షణ
- ప్రొఫెసర్, విద్యార్థుల అరెస్ట్

పూనే : సావిత్రీబాయ్ ఫూలే పూనే యూనివర్సిటీ (ఎస్‌పీపీయూ)లో ఇటీవల చోటుచేసుకున్న ఓ ఘటనకు సంబంధించి ఒక ప్రొఫెసర్‌ను, ఐదుగురు విద్యార్థులను అరెస్ట్ చేశారు. 'జబ్ ఉయ్ మెట్' పేరుతో ప్రయోగాత్మక నాటకాన్ని ప్రదర్శించిన సమయంలో ఓ మతానికి చెందిన వారి మనోభావాలను గాయపరిచారన్న ఆరోపణపై వీరందరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. బీజేపీ అనుబంధ విద్యార్థి సంఘమైన ఏబీవీపీ కార్యకర్తలతో ఘర్షణకు దిగి అల్లర్లకు పాల్పడ్డారని కూడా ఆరోపణ మోపారు. అయితే నిందితులకు పూనే కోర్టు శనివారం సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. లలిత్ కళా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ నాటకంలో రామ్‌లీలాలో వివిధ పాత్రల్ని హాస్యభరితంగా చిత్రీకరించారు. నటీనటుల నటన కూడా అలాగే సాగింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఏబీవీపీ కార్యకర్తలు నటీనటులతో ఘర్షణకు దిగారు. నాటకంలో అభ్యంతరకరమైన సంభాషణలు, సన్నివేశాలు ఉన్నాయని వారు ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో నాటకాన్ని అర్థాంతరంగా నిలిపివేశారు. ప్రొఫెసర్, విద్యార్థులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకుడి అరెస్టును కళాశాలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు తీవ్రంగా నిరసించారు. పరిస్థితిపై స్పందించిన యూనివర్సిటీ అధికారులు రిటైర్డ్ జిల్లా జడ్జి నేతృత్వంలో నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశారు. నివేదిక ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని వర్సిటీ తెలిపింది. ఉద్రిక్తతను నివారించేందుకు పూనే పోలీసులు యూనివర్సిటీ క్యాంపస్‌లో భద్రతను పెంచారు. ప్రత్యేక బృందాలను నియమించారు. ఇది చాలా సున్నితమైన అంశమని, ఇరు పక్షాలను శాంతపరచేందుకు తమ బృందాలు ప్రయత్నిస్తున్నాయని పూనే పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ చెప్పారు. పేరడీ నాటకాన్ని ప్రదర్శించిన విషయంలో తాము విద్యార్థులను సమర్థించలేదని, అయితే దానికి అభ్యంతరం తెలిపిన వారు చర్చల ద్వారా సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించవచ్చునని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సురేష్ గోసావి తెలిపారు.

ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఐసీజే రూలింగ్!

- నెల్లూరు నరసింహారావు

పాలస్తీనా ప్రజలపైన ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా దక్షిణ ఆఫ్రికా వేసిన కేసుపై ఐక్యరాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ న్యాయస్థానం ఒక చారిత్రాత్మక రూలింగ్ ఇచ్చింది. ఈ కేసుపైన దక్షిణ ఆఫ్రికా 80పేజీల సవివరమైన సమాచారాన్ని అందజేయటమే కాకుండా గట్టిగా వాదించింది. వ్యక్తుల మధ్య కాకుండా దేశాల మధ్య మాత్రమే కేసులను అంగీకరించే అంతర్జాతీయ న్యాయస్థానం గాజాలో ఇజ్రాయిల్ మానవ హననానికి పాల్పడుతున్నట్టు, పాలస్తీనా ప్రజల హక్కులను పాశవికంగా కాలరాస్తున్నట్టు గమనించింది. ఇటువంటి నిర్ధారణకు రావటానికి సాధారణంగా సంవత్సరాలు పడుతుంది. మానవ హననానికి ఇజ్రాయిల్ పాల్పడే సాధ్యతవున్న స్థితిలో దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఈ ప్రాథమిక దశలో రెండు నిర్ణయాలను తీసుకోవాలని కోరింది. మొదటిది.. కేసును కొట్టివేయకుండా కొనసాగించాలి. రెండవది.. ఇజ్రాయిల్‌ను మానవ హననానికి పాల్పడకుండా ఉండాలని ఆదేశించి పాలస్తీనా ప్రజల హక్కులను కాపాడాలి.

దక్షిణ ఆఫ్రికా అడిగిన రెండు విషయాలపై అంతర్జాతీయ న్యాయస్థానం (15 మంది న్యాయమూర్తులు అనుకూలంగా, ఇద్దరు వ్యతిరేకంగా) ఆమోదించింది. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్న న్యాయమూర్తుల్లో అమెరికాకు చెందిన కోర్టు అధ్యక్షుడు కూడా ఉన్నారు. అలాగే నిస్సిగ్గుగా ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని తీసుకున్న జర్మనీకి చెందిన న్యాయమూర్తి కూడా ఉన్నారు. 'ఆత్మ రక్షణ' పేరుతో ఇదంతా జరుగుతోందనే ఇజ్రాయిలీ వాదనను అంతర్జాతీయ న్యాయస్థానం పట్టించుకోలేదు. ఎందుకంటే అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం దురాక్రమణదారీ దేశానికి 'ఆత్మరక్షణ' హక్కు ఉండదు. ఇది దక్షిణ ఆఫ్రికాకు, పాలస్తీనా ప్రజలకు లభించిన స్పష్టమైన విజయం. ఇజ్రాయిల్‌కు ఎదురైన ఘోర పరాజయం. పశ్చిమ దేశాలకు అనుకూల హ్యూమన్ రైట్స్ వాచ్ అధినేత కూడా ఈ విషయాన్ని గుర్తించారు.



ఈ రూలింగ్‌ను అమలుచేసే అధికారం అంతర్జాతీయ న్యాయస్థానానికి లేదనేది నిజం. అటువంటి అధికారం భద్రతా మండలి నుంచి రావాలి. అయితే భద్రతా మండలిలో అమెరికా తన వీటో అధికారంతో మానవ హననంతోసహా ఏమిచేసినా ఇజ్రాయిల్‌ను రక్షిస్తోంది. ఇజ్రాయిల్ తన దురహకారం, దుర్నీతి కారణంగా ఇప్పటికే అంతర్జాతీయ సమాజంలో వేరుపడింది. అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన రూలింగ్‌ను జుగుప్సాపూర్వకంగా ఉందని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యాహు అన్నాడు. ఇలా ఇజ్రాయిల్ నిందలకు గురైన ఐక్యరాజ్య సమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థలతోపాటు అంతర్జాతీయ న్యాయస్థానం కూడా చేరింది. అంతర్జాతీయ న్యాయస్థానానికి తన తీర్పులను అమలు చేసే యంత్రాంగం లేకపోయినప్పటికీ ఇజ్రాయిల్ ప్రేలాపనల వెనుక ఏదో భయం ఉంది.

వివిధ సాంకేతిక కారణాలచేత అంతర్జాతీయ న్యాయస్థానం కాల్పుల విరమణకు ఆదేశించకపోయినప్పటికీ ఇజ్రాయిల్‌ను భయపెట్టే ఇతర కారకాలున్నాయి. అమెరికా ఇజ్రాయిల్‌ను రక్షిస్తూనే ఉన్నప్పటికీ ప్రపంచం చాలా విశాలమైంది. ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా, దౌత్య మీడియా సహకారం వంటి విషయాల్లో ఎటువంటి షరతులు లేకుండా మద్దతునిచ్చే పశ్చిమ దేశాలను ఐక్యరాజ్య సమితి జెనొసైడ్ కన్వెన్షన్, రోమ్ స్టాట్యూట్‌లు భయపెడుతున్నాయి. ఈ న్యాయ సూత్రాల ప్రకారం మానవ హననానికి పాల్పడటమే కాదు, దాని ఆపలేకపోయినా, దానితో పరోక్ష సంబంధంవున్నా శిక్షార్హమే. ప్రస్తుతం అంతర్జాతీయ న్యాయస్థానం మానవ హననం జరిగిందనే విషయాన్ని గమనించింది గనుక ఈ కేసుపైన విచారణను కొనసాగించే అవకాశం ఉండటమే కాకుండా తక్షణ చర్యలకు ఉపక్రమించే అవకాశం కూడా ఉంటుంది. జో బైడెన్, ఆంటోనీ బ్లింకెన్, ఉర్సులా వాన్ డర్ లేయెన్, ఒలాఫ్ స్కోల్జ్, రిషి సునక్, కెయిర్ స్టార్మర్, ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, అన్నాలినా బాయెర్‌బాక్ తదితరులంతా ఆందోళన చెందవలసిన సమయం ఇది. ఎందుకంటే అంతర్జాతీయ న్యాయస్థానం వ్యక్తులను శిక్షించకపోయినప్పటికీ ఆపనిని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసీసీ) చేస్తుంది.

అంతేకాకుండా కేసులను జాతీయ చట్టాల పరిధిలోకి తీసుకునివచ్చే వీలు కలుగుతుంది. ఇదంతా జరగటానికి సంవత్సరాలు పట్టొచ్చు. అయితే తమకు ఇటువంటి పరిస్థితి ఒకటి వస్తుందని పశ్చిమ దేశాల రాజకీయ నాయకులు ఊహించి ఉండరు. ఇప్పటిదాకా ఈ చట్టాలను పేద ఆఫ్రికా దేశాల రాజకీయ నాయకులకు, బలహీన దేశాలకు చెందిన తమ ప్రత్యర్థులకు మాత్రమే అన్వయించేవారు. క్లుప్తంగా చెప్పాలంటే ఇజ్రాయిల్‌కు మద్దతునివ్వటం చాలా రిస్క్‌తో కూడకున్న పని అని ఇప్పుడు అందరికీ తెలుస్తోంది. దీనితో ఇజ్రాయిల్‌కు తన మిత్రదేశాల మద్దతును కూడగట్టటం కష్టతరమౌతోంది. కెనడా, బ్రిటిష్ ప్రధానులు అంతర్జాతీయ న్యాయస్థానం రూలింగ్‌ను వ్యతిరేకించి తమ దురహంకారాన్ని బయటపెట్టుకున్నారు. ఇది న్యాయం అందరికీ సమానమేననే సూత్రాన్ని ఉల్లంఘించటమే. పశ్చిమ దేశాలు తమ దురహంకారాన్ని బహిర్గతం చేస్తున్న కొద్దీ అవి మిగిలిన ప్రపంచంతో దూరమవుతున్నాయి.

మరోవైపు చైనా, రష్యాలు పాలస్తీనా ప్రజలపైన ఇజ్రాయిల్ చేస్తున్న అకత్యాలను ఖండిస్తూ వర్ధమాన దేశాల మెప్పును పొందుతున్నాయి. ఇది అంతర్జాతీయ వేదికలపైన ఇజ్రాయిల్ ను మరింతగా బలహీనపరుస్తుంది. దక్షిణ ఆఫ్రికా కేసును హేళన చేసిన 'ద ఎకనామిస్టు' వంటి మీడియా సంస్థలు తమ క్రెడిబిలిటీని కోల్పోయి ఇజ్రాయిల్‌కు అనుకూలంగా ప్రపంచ ప్రజల అభిప్రాయాలను మలిచే శక్తిని తమకుతాము బలహీనపరుచుకుంటున్నాయి. ఇదంతా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న హమస్, హౌతీ, హెజ్బొల్లా మిలిటెంట్లను, వారికి సహకరించే ఇరాన్‌ను బలోపేతం చేస్తోంది. అంతర్జాతీయ న్యాయస్థానం రూలింగ్‌కు సమాంతరంగా గాజాలో ఇజ్రాయిల్ సైనిక లక్ష్యాలు విఫలమవుతున్నాయి. ఇజ్రాయిల్ ఎంతగా మానవ హననానికి పాల్పడుతున్నా హమాస్ నిర్మూలించటం సాధ్యపడటం లేదు. అలాగే దీనితోపాటుగా అంతర్జాతీయ సమాజంలో ఇజ్రాయిల్ ఒంటరి అవటం దాని ప్రత్యర్థుల పోరాటానికి ప్రేరణగా ఉంది. క్లుప్తంగా చెప్పాలంటే ఇదంతా ఇజ్రాయిల్‌ను తీవ్రంగా బలహీనపరుస్తుంది.

జాతి వివక్ష, సైనిక వాదం, 'బలమున్నవాడిదే రాజ్యం' వంటి లక్షణాలుగల ఇజ్రాయిలీ రాజకీయ నమూనా ఇక ఏమాత్రం పనిచేయటం లేదు. దీనితో ఇజ్రాయిల్ దుస్థితి మరింతగా దిగజారటం అనివార్యం అవుతుంది.